ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam


18-12-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 320 పేజీలు: 10+4 వెల: 6.50

రేపు కాంగ్రెస్ ఎంపిలతో రాహుల్ గాంధీ భేటీ

బిజెపిలో సంస్థాగత ఎన్నికల ప్రక్రియ జోరు

5లో

# లోక్‌సభకు 'జమిలి'బిల్లు



## ప్రవేశపెట్టిన న్యాయమంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్

### డివిజన్ ఓటుతో బిల్లు తొలిసారి: స్పీకర్ ఓంబిర్లా

### విస్తృత పరిశీలన కోసం జెపిసికి నివేదన

### తీవ్ర నిరసన వ్యక్తం చేసిన విపక్షాలు

**న్యూఢిల్లీ డిసెంబరు 17:** ఒకే దేశం ఒకే ఎన్నిక ప్రతిపాదనలు సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నాయని ఈ ఎన్నికల సంస్కరణలు రాజ్యాంగానికి ఎలాంటినష్టం కలిగించవని, అలాగే రాజ్యాంగపరంగా కూడా ఎలాంటి తప్పిదాలు ఉండవని న్యాయశాఖమంత్రి అర్జున్‌రామ్ మేఘవాల్ అన్నారు. లోక్‌సభలో ఒకే దేశం ఒకే ఎన్నిక బిల్లును ప్రవేశపెట్టిన అనంతరం ఆయన సభలో మాట్లాడారు. చట్టాలు కేవలం ఎన్నికల సంస్కరణలకోసమే తీసుకువస్తున్నామని, ఈ బిల్లు ఎన్నికల ప్రక్రియను సులభతరం చేసేందుకేనని అన్నారు. ఈ బిల్లుద్వారా రాజ్యాంగానికి ఎలాంటి నష్టం జరగబోదన్నారు. అలాగే రాజ్యాంగ మౌలిక క్రమానికి కూడా ఎలాంటి నష్టం వాటిల్లదని న్యాయశాఖమంత్రి అన్నారు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కమిటీఒకే దేశం, ఒకే ఎన్నికకు సంబంధించి నిర్వహణలో ఉన్న మార్గాలను సలహాలు, సిఫారసులుచేయాలనిసూచించామని అనేకమంది ప్రముఖులు, విభిన్న రంగాల మేధావులను సంప్రదించిన తర్వాత నివేదిక ఇచ్చిందన్నారు. అలాగే రాష్ట్రాల అధికారాలు కూడా ఎక్కడా తగ్గవని, వాటి అధికారాలను కూడా లాక్కోవడం జరగదని అన్నారు. >>2

# నాగబాబుకు పర్యాటకం, సినిమాటోగ్రఫీ శాఖలు!

**విజయవాడ, డిసెంబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన నేత నాగబాబుకు సీఎం చంద్రబాబు ఏపీ కేబినెట్‌లో సీఎం చంద్రబాబు బెర్తు ఖరారు చేసినట్లు స్పష్టమైన కథనం వెలువడింది. ఈ నేపథ్యంలో ఆయనకు మంత్రివర్గంలో ఏ శాఖను కట్టబెడతారనే ఉహాగానాలు వెలువడుతున్నాయి. సినిమాటోగ్రఫీ, పర్యాటక శాఖకు నాగబాబుకు కేటాయించనున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఈ శాఖలు జనసేన మంత్రి కందుల దుర్గేష్ వద్ద ఉన్నాయి. దుర్గేష్‌కు గనుల శాఖ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఇదే సందర్భంలో నాగబాబుకు మంత్రివర్గంలో స్దానం కల్పిస్తున్నారనే క్రమంలో జనసేన పార్టీలో కొంత అసంతృప్తి తలెత్తిందంటున్నారు.

టీడీపీలోను సీనియర్ నేతలు ఈ విషయం పట్ల కొంత విముఖతను వ్యక్తం చేసారంటున్నారు. జెఎస్పీలో అసంతృప్తి రాకుండా వారితో పార్టీ రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జీ, మంత్రి నాదెండ్ల, ఎంఎల్‌సీ పిడుగు హరిప్రసాద్‌లు వారితో టచ్‌లో ఉన్నారంటున్నారు.

# డాక్టర్లు గ్రామాలకు వెళ్లాలి




మంగళవారం మంగళగిరిలోని ఎయిమ్స్ స్నాతకోత్సవంలో విద్యార్థులకు పట్టాలు అందజేస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము. చిత్రంలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఉన్నారు

వైద్యవిద్యపూర్తి చేసిన యువత గిరిజన ప్రాంతాల్లో సేవలందించాలి

ఎయిమ్స్ తొలిస్నాతకోత్సవంలో రాష్ట్రపతి ముర్ము

నలుగురు విద్యార్థులకు బంగారు పతకాలు, 49 మందికి డిగ్రీ పట్టాలు అందజేసిన రాష్ట్రపతి

**విజయవాడ,డిసెంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** మన భారత మహిళలు, యువతులు అన్ని రంగాలలో ఉన్నతి సాధించాలని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆకాంక్షించారు. మంగళగిరి ఎయిమ్స్ తొలి స్నాతకోత్స వంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నలుగురు విద్యార్థులకు బంగారు పతకాలు రాష్ట్రపతి ప్రధానం చేశారు. రాష్ట్రపతి చేతుల మీదుగా 49మంది ఎంబీబీఎస్ విద్యార్థులు డిగ్రీ పట్టాలు అందుకున్నారు. అనంతరం రాష్ట్రపతి ముర్ము మాట్లాడుతూ. పానకాల స్వామికి నా ప్రార్ధన..లక్ష్మీనరసింహా స్వామి ఆశీస్సులు అందరికీ ఉండాలి. యువ వైద్యులుగా మీరందరూ అత్యుత్తమ సేవలందించాలి. ఇప్పుడు డాక్టర్లు అయిన వారిలో 2/3 వంతు మహిళా డాక్టర్లు. ఎయిమ్స్ మొదటి బ్యాచ్‌గా మీరందరూ గుర్తుంటారు అని తెలిపారు. దేశ ప్రజలందరూ ఆరోగ్యవంతులుగా ఉండాలని, పూర్తి ఆరోగ్యంపై అందరూ దృష్టి పెట్టాలని రాష్ట్రపతి సూచించారు. ప్రతీతరోజూ ఆరోగ్యకరమైన వాతావరణం ఉండేలా చూసుకోవాలన్నారు. యోగాసనాలు, ప్రాణాయామామాలు చేయడం ఆరోగ్యంగా ఉండటానికి అవసరమన్నారు. సమయం, పరిస్థి >>2



## నాణ్యమైన వైద్యం రూ.10కే

### ఎయిమ్స్‌కు మరో 10 ఎకరాలిస్తాం: సిఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** మెడికల్ సైన్స్‌లో టెక్నాలజీని వినియోగించడం ద్వారా వైద్యరంగంలో అద్భుతాలు సాధించవచ్చని, టెక్నాలజీ ద్వారా రోగుల చెంతకే వైద్య సేవలు అందించడం సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. మెడికల్ సైన్స్ ఇప్పుడు మెడ్ >>2

## ఇక అన్ని పంచాయతీలకు బ్రాడ్‌బ్యాండ్ సర్వీసులు

6లో

## పైప్డ్ గ్యాస్ రాజధానిగా అమరావతి

6లో

# ఐపిఎస్ అధికారి సంజయ్‌పై ఎసిబి కేసు

**విజయవాడ డిసెంబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ తో ఆ ప్రభుత్వ హయంలో సీనియర్ ఐపీఎస్ అధికారి ఎన్.సంజయ్‌పై ఏసీబీ అన్ని వైపుల నుంచి గట్టిగా ఉచ్చును బిగిస్తోంది. ఆయనపై ఏసీబీ పూర్తి ఆధారాలను సేకరించింది. గత ప్రభుత్వ హయాంలో అగ్నిమాపక శాఖ డీజీ, సీఐడీ విభాగాధిపతిగా పనిచేసిన సంజయ్ నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారంటూ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇచ్చిన నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ఆయనపై ఏసీబీ విచారణకు ఆదేశించింది. దీనిపై అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17ఏ కింద అనుమతి కోరుతూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఏసీబీ అధికారులు లేఖరాశారు. అనుమతి లభించిన వెంటనే ప్రాథమిక విచారణ పూర్తి చేసి కేసు నమోదు చేయనున్నారు. అగ్నిమాపక శాఖలో నిరభ్యంతర పత్రాలు ఆన్‌లైన్‌లో జారీచేసేందుకు అగ్ని-ఎన్వోసీ వెబ్‌సైట్, మొబైల్ యాప్ అభివృద్ధి నిర్వహణ, 150 ట్యాబ్‌ల సరఫరా కాంట్రాక్టును సౌత్రికా టెక్నాలజీస్ అండ్ ఇన్‌ఫ్రా సంస్థకు సంజయ్ అప్పగించారు. ఎలాంటి పనులూ జరగకపోయినా ఆ సంస్థకు రూ.59.93 లక్షల బిల్లులు చెల్లించేశారు. సీఐడీ తరపున ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ నిరోధక చట్టంపై దళితులు, గిరిజనులకు అవగాహన సదస్సుల నిర్వహణ కాంట్రాక్టును క్రిత్వ్యాప్ టెక్నాలజీస్‌కు ఇచ్చి రూ.1.19 కోట్లు చెల్లించారు. సదస్సులు మొత్తం సీఐడీ అధికారులే నిర్వహించారు. క్రిత్వ్యాప్ సంస్థ అసలు సదస్సులే నిర్వహించకపోయినా బిల్లుల పేరట దోచేశారు. ఈ మేరకు ప్రభుత్వ ఖజానాకు దాదాపు రూ.2 కోట్ల మేర నష్టం కలిగించారు అని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ప్రభుత్వానికి రెండు వేర్వురు నివేదికలు సమర్పించింది. వాటి ఆధారంగా ఇప్పటికే సంజయ్‌ను సస్పెండ్ చేసిన ప్రభుత్వం మరింత లోతైన విచారణ జరపనుంది. సౌత్రికా టెక్నాలజీస్ అండ్ ఇన్‌ఫ్రా క్రిత్వ్యాప్ టెక్నాలజీస్ సంస్థల ఖాతాల్లో జమైన సొమ్ము ఎవరు విత్‌డ్రా చేశారు? అంతిమంగా ఎవరి వద్దకు చేరిందనేదానిపై ఏసీబీ విచారణ చేయనుంది. క్రిత్వ్యాప్ సౌత్రికా రెండూ ఒకే చిరునామాలో ఉన్నాయని క్రిత్వ్యాప్ టెక్నాలజీస్ డొల్ల కంపెనీ అని విజిలెన్స్ తేల్చింది. ఆ డొల్ల కంపెనీ ఏర్పాటు వెనక ఎవరున్నారు? ఎందుకు ఏర్పాటు చేశారు? నిధులు ఎలా పక్కదారి పట్టించారనేదానిపై ఏసీబీ వివరాలు సేకరించనుంది.

# పారిశ్రామిక రంగంలా పర్యాటకం

## రూ.25000 కోట్ల పెట్టుబడుల సముపార్జనే లక్ష్యం, కొత్త పర్యాటక విధానం ఆవిష్కరించిన మంత్రి దుర్గేష్


**విజయవాడ,డిసెంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీకి పర్యాటకరంగాన్ని పారిశ్రామిక రంగంగా తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. సీఐఐ, ఎన్డీఏకూటమి ప్రభుత్వంలో పరిశ్రమ హోదాతో పర్యాటక రంగానికి మహర్ధశ వచ్చిందని, సమగ్ర పర్యాటక విధానంతో రాబోయే ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ ను పర్యాటకుల గమ్యస్థానంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఏపీ ఛాంబర్స్ మద్దతుతో విజయవాడలో కోలాహలంగా పర్యాటక పెట్టుబడిదారుల సదస్సు పర్యాటక రంగంలో పెట్టుబడి పెట్టేందుకు భారీ సంఖ్యలో ముందుకు పెట్టుబడిదారులు ముందుకు వచ్చారు. ఇన్వెస్టర్లకు ప్రభుత్వ సహకారం మెండుగా ఉంటుందని మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారుమంగళవారం విజయవాడ ఎంజీ రోడ్డులోని హోటల్ వివంతలో సీఐఐ, ఏపీ ఛాంబర్స్ మద్దతుతో స్నేహపూర్వక వాతావరణంలో జరిగిన పర్యాటక పెట్టుబడిదారుల సదస్సులో మంత్రి కందుల దుర్గేష్ నూతన పర్యాటక పాలసీ 2024-29 ఆవిష్కరించారు. జ్యోతి ప్రజ్వలన చేసారు. నూతన పర్యాటక పాలసీ 2024-29 ఆవిష్కరించిన అనంతరం మంత్రి దుర్గేష్. మాట్లాడుతూ పాలసీని గురించి వివరించారు.. పెట్టుబడిదారులు నిర్భయంగా పెట్టుబడి పెట్టాలని ధైర్యం చెప్పిన మంత్రికొత్త పర్యాటక పాలసీపై ప్రజెంటేషన్ ద్వారా విధివిధానాలు, రాయితీలను వివరించిన టూరిజం సెక్రటరీ వినయ్ చంద్, ఎండీ ఆమ్రపాలి కారాష్ట్రంలో 3 ఎకో టూరిజం, 10 టెంపుల్, 2 బుద్దిస్ట్, 5 బీచ్, 4 రివర్, 2 క్రూయిజ్ సర్క్యూట్ లు, 7 యాంకర్ హబ్ లు, 25 థీమాటిక్ అప్రోచ్ లు ఏర్పాటు చేయనున్నామన్న మంత్రి కందుల దుర్గేష్ఆర్థిక వృద్ధి, సరైన నిర్వహణ, పర్యాటకుల భద్రత, బాధ్యతాయుత పర్యాటకం, సుస్థిరాభివృద్ధి, యువతకు ఉపాధి కల్పన తదితర అంశాలకు పాలసీలో పెద్ద పీట వేశామన్న మంత్రి దుర్గేష్ గడచిన ఐదేళ్లలో కుంటుపడిన పర్యాటక రంగానికి కొత్త శోభ తెస్తామన్న మంత్రి దుర్గేష్ అన్నారు. పర్యాటక రంగంలో పెట్టుబడి పెట్టేందుకు దాదాపు 200కు పైగా పెట్టుబడిదారులు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా టూరిజం సెక్రటరీ వి.వినయ్ చంద్, ఎండీ ఆమ్రపాలి కాట కొత్త పర్యాటక పాలసీ విధివిధానాలు, పర్యాటక అభివృద్ధికి రాష్ట్రంలో ఉన్న అవకాశాలు, ఇచ్చే రాయితీలు, ప్రోత్సాహకాలను కూలంకషంగా వివరించారు. అనంతరం మంత్రి కందుల దుర్గేష్, ఏపీటీడీసీ ఛైర్మన్ నూకసాని బాలాజీ, టూరిజం సెక్రటరీ వి.వినయ్ చంద్, ఎండీ ఆమ్రపాలి కాట, ఈడీ పద్మావతిలు ఒక్కొక్క ఇన్వెస్టర్ తో ప్రత్యేకంగా మాట్లాడి వారి ప్రతిపాదనలు స్వీకరించారు. రాష్ట్రంలో ఏయే ప్రదేశాల్లో పెట్టుబడులు పెట్టాలని ఆసక్తి ఉందో అడిగి తెలుసుకొని సాధ్యాసాధ్యాలను వివరించారు. స్పష్టమైన, సహేతుకమైన ప్రతిపాదనలతో రమ్మని పెట్టుబడిదారులకు సూచించారు. ఏ విధమైన సమాచారం కావాలన్నా తనతో సహా ఛైర్మన్, ఉన్నతాధికారులు అందరూ అందుబాటులో ఉంటారని మంత్రి తెలిపారు. సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ల దిశానిర్దేశంలో పర్యాటక రంగంలో రూ.25,000కోట్ల పెట్టుబడులను ఆకర్షించాలన్న ధ్యేయంతో ముందుకు సాగుతున్నామన్నారు. పర్యాటక పెట్టుబడిదారుల సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్‌తో పాటు ఏపీటీడీసీ ఛైర్మన్ డా.నూకసాని బాలాజీ, టూరిజం సెక్రటరీ వి. వినయ్ చంద్, ఐఏఎస్, టూరిజం శాఖ మేనేజింగ్ డైరెక్టర్, ఏపీ టూరిజం అథారిటీ సీఈవో ఆమ్రపాలి కాట, ఐఏఎస్, సీఐఐ ఛైర్మన్ డా. డి. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మంగళవారం పర్యాటక పాలసీని ఆవిష్కరించిన మంత్రి కందుల దుర్గేష్ తదితరులు

# ఆక్వా రైతులకు విద్యుత్ రాయితీ

## మంత్రి అచ్చెన్నాయుడు



**విజయవాడ.డిసెంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఎన్డీయే ప్రభుత్వం ఆక్వా జోన్లతో సంబంధం లేకుండా ఆక్వా రైతులందరికీ విద్యుత్ రాయితీ అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మత్స్య శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. మంగళవారం అమరావతి సచివాలయంలో మత్స్యశాఖ, పశుసంవర్ధక శాఖల ఉన్నతాధికారులతో మంత్రి అచ్చెన్నాయుడు సమీక్షా సమావేశం నిర్వహించారు. చేప పిల్లల పంపిణీకి తక్షణమే చర్యలు చేపట్టాలని, జనవరి నెలాఖరు లోపు రాష్ట్ర వ్యాప్తంగా ఆయా జిల్లాల్లోని ప్రజా ప్రతినిధులు చేప పిల్లల పంపిణీ పూర్తి చేసేందుకు చర్యలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని జాయింట్ కలెక్టర్ల ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. మత్స్యకారులకు ఇంధన రాయితీలో ఇబ్బందులు తలెత్తడంతో తక్షణమే రూ.6.67 కోట్ల నిధులు మంజూరు చేశారు. ఇకనుంచి ప్రతి ఏటా మత్స్యకారుల బోట్లకు ఇంధన రాయితీకి అవసరమైన నిధులు ముందుగానే మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. మత్స్యకారులకు మరింత మేలు చేకూర్చే విధంగా ఇంధనం ధర లీటరుకు సుమారు రూ.10/ ఆదా చేసేందుకు మెరైన్ ఇంధనం అందుబాటులోకి తెస్తున్నామని, ప్రభుత్వ పరిధిలో ఉన్న 54 ఫిష్ సీడ్ పాండ్స్ అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు.

శ్రీకాకుళం, పశ్చిమ గోదావరి జిల్లాల్లో నిలిచిపోయిన మత్స్య సహకార సంఘాల ఎన్నికలు వెంటనే నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. తీర ప్రాంతాల్లో మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు కేరళా తరహాలో కేరళ ప్రభుత్వ సహకారంతో కృత్రిమ రీఫ్ లను ఏర్పాటు చేసి తీర ప్రాంతాల్లో మత్స్య సంపద వృద్ధి చేసేందుకు కృషి చేస్తామని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తీర ప్రాంతంలో హార్బర్లు, జెట్టిలు, ల్యాండింగ్ సెంటర్ల ఏర్పాటుకు కసరత్తు చేసి ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.

**పశుసంవర్ధక శాఖ సమీక్షా :** పశు సంవర్ధక శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా పశువుల ఆసు పత్రుల భవన నిర్మాణాలు, మరమ్మతులకు ప్రతిపాదనలుసిద్ధంచేయాలని మంత్రి అచ్చె న్నాయుడు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో ఎంబ్రియో ట్రాన్స్ఫర్ టెక్నాలజీ అభివృద్ధి చేసి మేలైన జాతులు, వ్యాధి నిరోధక శక్తి కలిగిన జాతులను వృద్ధి చేసే విధంగా చర్యలు చేపట్టాలని మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. జనవరి నెలలో రాష్ట్రంలో ఉన్న పశువులు, గొర్రెలు, మేకలకు అన్నింటికీ టీకాలు, డీ వార్మిం గ్ మందులు అందించాలన్నారు.

పశు పోషకులు, కోళ్ల పెంపకం దారులకు రెండు లక్షల వరకు హామీ లేని రుణం అందించి 3 వడ్డీ రాయితీ కల్పిస్తున్నామని పశు పోషకులు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు. సమీక్షా సమావేశంలో పశుసంవర్ధక, మత్స్యశాఖల ముఖ్య కార్యదర్శి ఎమ్.ఎమ్.నాయక్, పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ దామోదర్ నాయుడు, మత్స్య శాఖ కమీషనర్ డోలా శంకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు ఛైర్మన్‌గా అబ్దుల్ అజీజ్ ఏకగ్రీవం

**విజయవాడ,డిసెంబరు 17,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్ర రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్‌గా షేక్. అబ్దుల్ అజీజ్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవుడి ఆస్తులను కాపాడే బాధ్యత ఇస్తున్నాను జాగ్రత్తగా కాపాడు అని చంద్రబాబు తనకు చెప్పారన్నారు. గతంలో బోర్డ్ స్తంభించడం వల్ల అనేక రోజుల నుంచి నిర్ణయాలు తీసుకోలేకపోయారు. కూటమి ప్రభుత్వంలో నూతన బోర్డుతో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకోబోతున్నాయన్నారు. విజయవాడ లోని వక్ఫ్ బోర్డ్ కార్యాలయంలో ఛైర్మన్ ఎన్నిక కోసం బోర్డ్ మీటింగ్ నిర్వహించారు. కార్యక్రమానికి బోర్డ్ సభ్యులలో ఒకరైన ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీం అన్సారియ నిర్వహణ అధ్యక్షత వహించి, ఎన్నికల ప్రక్రియను నిర్వహించగా సభ్యులలో ఒకరైన నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌ను ఏకగ్రీవంగా ఛైర్మన్‌గా ఎన్నుకున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. **అబ్దుల్ అజీజ్ కామెంట్స్:** వక్ఫ్ బోర్డును పునర్నిర్మించిన చంద్రబాబుపై ఆరోపణలు చేశారు. దేవుడు ఆస్తులు కాపాడే బోర్డుకు చంద్రబాబు జీవం పోశారు. వక్ఫ్ ఆస్తులను కాపాడటమే కాదు ఆదాయం సృష్టించి సమాజానికి ఉపయోగపడేలా చేయాలి.

# ఆ నౌకలో బియ్యం రవాణాకు అనుమతి ఉందా?

## ప్రశ్నించిన హైకోర్టు

**విజయవాడ,డిసెంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** కాకినాడ పోర్టులోని స్టెల్లా ఎల్ పనామా నౌక వ్యవహారం హైకోర్టు విచారణకు స్వీకరించింది. బియ్యంను కాకినాడ పోర్టులోని స్టెల్లా నౌకలో లోడ్ చేసేందుకు అనుమతి ఇచ్చేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని పలువురు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు పూర్తి వివరాలు సమర్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. బియ్యం రవాణా చేసేందుకు అనుమతులు ఉన్నాయా ? అని హైకోర్టు ప్రశ్నించింది. షిప్‌లో బియ్యం లోడ్ చేయకుండా అడ్డుకునేందుకు ప్రభుత్వానికి ఉన్న అధికారాలు ఏంటని హైకోర్టు అడిగింది. తమ బియ్యాన్ని నౌకలో లోడ్ చేయకుండా అడ్డుకుంటున్నారని చిత్ర, యాగ్రీ ఎక్స్‌పోర్ట్, పద్మశ్రీ రైస్‌మిల్, సూర్యశ్రీ రైస్‌మిల్ యజమానులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. పూర్తి వివరాలు వివరాలు సమర్పించేందుకు సమయం కావాలని అడిషనల్ అడ్వొకేట్ జనరల్ న్యాయస్థానాన్ని కోరారు. ఏఏజీ అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు తదుపరి విచారణను ఈనెల 19వ తేదీకి వాయిదా వేసింది. కాకినాడ తీరంలో లంగరు వేసిన ఖిస్టెల్లా ఎల్ పనామా నౌక కదలికపై గత కొద్ది రోజులుగా తర్జన భర్జన కొనసాగుతోంది. దీని కారణంగా భారీగా నష్టం వాటిల్లుతోంది. నిరీక్షణ రుసుము, డెమరేజ్ ఛార్జ్ రోజుకి 20 లక్షల రూపాయల చొప్పున 4 కోట్లకు పైగానే చెల్లించుకోవాల్సిన పరిస్థితి ఎదురైంది. మరింత ఆలస్యమైతే ఎక్కువ నష్టపోవాల్సి వస్తుంది. ఖిస్టెల్లా ఎల్‌ఖి షిప్ హాల్దియా నుంచి కాకినాడ తీరానికి నవంబర్ 11వ తేదీన వచ్చింది. కాకినాడ పోర్టు నుంచి పశ్చిమ ఆఫ్రికా తీరంలోని బెనిన్ దేశ ట్రేడ్ సెంటర్ కోటోనౌ పోర్టుకు బియ్యం చేరాల్సి ఉంది. ఇంపీరియల్ ఏజెంట్ ద్వారా నౌకలో 52 వేల 200 టన్నుల బియ్యం ఎగుమతి చేసేలా 28 ఎగుమతి సంస్థలు అగ్రిమెంట్ కుదుర్చుకున్నాయి. 32 వేల 415 టన్నుల బియ్యాన్ని షిప్ లోకి నింపిన తర్వాత కలెక్టర్ తనిఖీచేసి 640 టన్నుల రేషన్ బియ్యం ఉన్నట్లు ప్రకటించడంతో నౌక కదలికకు అడ్డంకులు తలెత్తాయి.



# కోతకు గురవుతున్న విశాఖ సముద్ర తీరం

## 20 అడుగుల మేర ముందుకు చొచ్చుకొచ్చిన కెరటాలు

### కొట్టుకుపోతున్న తీరం వెంబడి కొబ్బరి చెట్లు

**విశాఖపట్నం, డిసెంబరు 17, ప్రభాతవార్త:** వాతావరణం పెను మార్పులు కారణంగా విశాఖలోని సముద్ర తీరం అల్లకల్లోలంగా మారింది. ఒకపక్క అల్పపీడన ప్రభావం, మరొక పక్క పశ్చిమ తీర గాలుల వలన సముద్రం లో పెద్ద ఎత్తున కెరటాలు తీరానికి దూసుకు వస్తున్నాయి. విశాఖ బీచ్ రోడ్ లోని కురుసుర మ్యూజియం నుంచి ఫ్రాబీచ్ వరకు పెద్ద ఎత్తున కెరటాలు తీరాన్ని కోసేస్తున్నాయి. ఆర్కే బీచ్ లో నాటిన కొబ్బరి చెట్లు కెరటాలు తాకిటికి నేలకొరుకుతున్నాయి. దీంతో ఈ ప్రాంత ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. విశాఖ సముద్ర తీర పటిష్టతకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే 200 కోట్ల రూపాయలు మంజూరు చేసింది. దీనికి సంబంధించిన పనులు వెంటనే చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే ఆర్కే బీచ్ ప్రాంతంలో కొత్తగా అనేక మ్యూజియంలను ఏర్పాటు చేస్తున్నారు. తీరం కోతకు గురికావడం వలన మ్యూజియం నిర్వాహకులు ఆందోళన చెందుతున్నారు. గతంలో సముద్ర తీరం కోతకు గురైనప్పటికీ, ఇంత పెద్ద ఎత్తున కోతకు గురికావడం ఎప్పుడు జరగలేదు. తీరం వెంబడి నిర్మించిన గోడ కింద రాళ్లు కూడా ఈసారి కెరటాలు తాకిడికి బయటకు రావడం పట్ల స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

# నాణ్యమైన వైద్యం రూ.10కే

>> టెక్ సైన్స్ అయ్యిందన్నారు. డీప్‌టెక్ వంటి నూతన సాంకేతిక పరిజ్ఞానంపై వైద్య విద్యార్థులు పట్టు సాధించాలని, రోగులు తప్పనిసరి పరిస్థితుల్లో తప్ప ఆస్పత్రులకు రాకుండా వైద్య చికిత్స అందించేలా వైద్యరంగాన్ని సాంకేతిక పరిజ్ఞానంతో తీర్చిదిద్దాలని చెప్పారు. మంగళగిరి మంగళగిరి ఎయిమ్స్‌లో జరిగిన మొదటి స్నాతకోత్సవానికి హాజరైన ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి హాజరుకావడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. స్నాతకోత్సవానికి హాజరైన వైద్య విద్యార్థులు అందరికీ ముందుగా అభినందనలు తెలిపారు. ఒడిశాలోని ఒక మారుమూల గ్రామంలోని గిరిజన కుటుంబం నుంచి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వచ్చారని, రాష్ట్రపతి స్థాయి వరకు ఎదగడం అందరికీ స్ఫూర్తిదాయకమని ముఖ్యమంత్రి కొనియాడారు. ఉపాధ్యాయురాలిగా ప్రస్థానాన్ని మొదలుపెట్టిన ఆమె ప్రొఫెసర్‌గా, జూనియర్ అసిస్టెంట్‌గా, కౌన్సిలర్‌గా, చైర్‌పర్సన్‌గా, ఎమ్మెల్యేగా, రాష్ట్ర మంత్రిగా, గవర్నర్‌గా ఇలా పలు బాధ్యతలు నిర్వర్తించారని దేశానికి ప్రథమ పౌరురాలు అయ్యారని..అంతే పట్టుదలగా కష్టపడితే ఎవరైనా ఉన్నత స్థానానికి చేరుకోవచ్చని రాష్ట్రపతి నిరూపించారని ముఖ్యమంత్రి అన్నారు.మంగళగిరి ఎయిమ్స్‌కు దేశంలో మరే ఎయిమ్స్‌కు లేనట్టుగా 183 ఎకరాల భూమి ఇచ్చామని, అదికూడా అత్యుత్తమ ప్రాంతాన్ని ఎంపిక చేసి కేటాయించామని ముఖ్యమంత్రి చెప్పారు. భవిష్యత్ అవసరాల కోసం మరింత భూమిని ఇవ్వాల్సిందిగా ఇటీవల ఎయిమ్స్ అధికార వర్గాలు తనను కోరాయని, త్వరలోనే మరో 10 ఎకరాలు ఎయిమ్స్‌కు కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ప్రకటించారు. 2018లో తమ ప్రభుత్వ హయాంలోనే ఎయిమ్స్‌కు శంకుస్థాపన చేశామని, 960 బెడ్లతో రూ.1618 కోట్లతో దీనిని నిర్మించారని.. 9 ఏళ్లలో గుర్తింపు తెచ్చుకోవడం ఆనందదాయకమని చెప్పారు. ఎయిమ్స్‌కు అప్రోచ్ రోడ్డు, జాతీయ రహదారితో అనుసంధానించడం, విద్యుత్ సరఫరా, నీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాలు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని, భవిష్యత్‌లో మరింతగా సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి అన్నారు. మంగళగిరి ఎయిమ్స్‌లో రోగులకు రూ.10కే వైద్య సేవలు అందించడాన్ని ఆయన అభినందించారు. మంగళగిరి ఎయిమ్స్ ప్రస్తుతం ర్యాంకింగ్‌లో దేశంలో 8వ స్థానంలో ఉందని, త్వరలోనే మొదటి స్థానంలో ఉండాలనేది తన ఆకాంక్షని చెప్పారు.ఎయిమ్స్, ఐఐటీ, ఐఐఎం, గిరిజన విశ్వవిద్యాలయం, సెంట్రల్ యూనివర్సిటీ సహా పలు కేంద్ర విద్యా సంస్థలను కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పాటు చేసినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. అమరావతి నగరాన్ని వచ్చే మూడేళ్లలో దాదాపు రూ. 50 వేల కోట్లు ఖర్చు చేసి అత్యద్భుతంగా నిర్మిస్తామని చెప్పారు. ఈ సభలో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును సీఎం చంద్రబాబు ఘనంగా సత్కరించారు.ఆమె పలు జ్ఞాపికలు అందించారు.మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్ ,ఆరోగ్యమంత్రి సత్యకుమార్ యాదవ్‌లు ఆమెను సత్కరించారు.



మంగళవారం గన్నవరం విమానాశ్రయంలో రాష్ట్రపతి ముర్ముకు స్వాగతం పలుకుతున్న డిప్యూటీ సీఎం పవన్. చిత్రంలో గవర్నర్ నజీర్, సీఎం చంద్రబాబు

# డాక్టర్లు గ్రామాలకు వెళ్లాలి

>>తులను బట్టి ప్రతీ మనిషి జీవనశైలి ఉండాలని వెల్లడించారు. మెడికల్ టెక్నాలజీ ఎడ్యుకేషన్‌తో అందరికీ ఉపయోగపడే సేవలు అందిస్తారని ఆశిస్తాన్నట్లు చెప్పారు. ఆయుష్మాన్ భారత్ ద్వారా దేశ ప్రజలకు ఆరోగ్య సేవలు తేలిగ్గా అందించడమే ధ్యేయమన్నారు. ప్రపంచపటంలో భారతదేశం మెడికల్ సేవలలో అందుబాటులో ఉండే దేశంగా నిలవటానికి మన డాక్టర్ల సేవలు మరువలేనివని కొనియాడారు. ప్రతీ రోగికీ సేవలందించాలి.. వైద్య వృత్తిని ఎంచుకోవడం ద్వారా విద్యార్థులు మానవత్వంతో సేవ చేసే దారిని ఎంచుకున్నారు. ప్రజల ప్రాణాలు కాపాడి. వారి ఆరోగ్యం మెరుగుపరిచే అమూల్యమైన అవకాశం మీకు వస్తుంది. మీలాంటి యువ వైద్యులు, గ్రామీణ గిరిజన, మారుమూల ప్రాంత ప్రజలకు సేవ చేసేందుకు ప్రాధాన్యం ఇవ్వాలి. జాతి సమ్మిళిత ఆరోగ్య సంరక్షణలో ప్రత్యేకించి మీలాంటి యువ వైద్యులు కీలక పాత్ర పోషించాలి. ఈ దశలో మీరు చిత్తశుద్ధితో పనిచేసి దేశ ఆరోగ్యాభివృద్ధిలో పాలుపంచుకుంటారని ఆశిస్తున్నా అని రాష్ట్రపతి అన్నారుప్రతీ డాక్టర్ సేవకే ప్రాధాన్యత ఇవ్వాలి స్పష్టం చేశారు. యువ డాక్టర్లు సేవ చేయడానికే ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నానన్నారు. ఆరోగ్యకరమైన, అభివృద్ధి సాధించే భారతదేశం మనందరికీ కావాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు.ప్రతీ రోగికీ సేవలందించాలని, ప్రతీ డాక్టర్ సేవకే ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము మాట్లాడుతూ.. యువ వైద్యులుగా మీరందరూ అత్యుత్తమ సేవలందించాలి. ఇప్పుడు డాక్టర్లు అయిన వారిలో 2/3 వంతు మహిళా డాక్టర్లు ఉన్నారు. మన భారత మహిళలు, యువతులు అన్ని రంగాలలో ఉన్నతి సాధించాలి. ఎయిమ్స్ మొదటి బ్యాచ్ గా మీరందరూ గుర్తుంటారు. దేశ ప్రజలందరూ ఆరోగ్య వంతులుగా ఉండాలి. పూర్తి ఆరోగ్యంపై అందరూ దృష్టి పెట్టాలి. ప్రతీరోజూ ఆరోగ్యకరమైన వాతావరణం ఉండేలా చూసుకోవాలి. యోగాసనాలు, ప్రాణాయామాలు. ఆరోగ్యంగా ఉండటానికి దోహదపడతాయి. సమయం, పరిస్థితులను బట్టి ప్రతీ మనిషి జీవనశైలి ఉండాల్సి అని అన్నారు.
మెడికల్ టెక్నాలజీ ఎడ్యుకేషన్ తో అందరికీ ఉపయోగపడే సేవలు వైద్యులు అందించాలి. అత్యుత్తమైన వైద్యసేవలను ఎయిమ్స్ ద్వారా ప్రభుత్వం అందిస్తోందన్నారు.అత్యాంత ఖరీదైన వైద్యసేవలను నూతన సాంకేతిక విజ్ఞానంతో శస్త్ర చికిత్సలకు ప్రభుత్వం పేద ప్రజలకు దాదాపు ఉచితంగా అందిస్తోందన్నారు.,ఆయుష్మాన్ భారత్ ద్వారా దేశ ప్రజలకు ఆరోగ్య సేవలు తేలిగ్గా అందించడమే ధ్యేయం. ప్రపంచ పటంలో భారతదేశం మెడికల్ సేవలలో అందుబాటులో ఉండే దేశంగా నిలవటానికి మన డాక్టర్ల సేవలు మరువలేనివి. ప్రతి రోగికీ సేవలందించాలి. ప్రతి డాక్టర్ సేవకే ప్రాధాన్యత ఇవ్వాలి. యువ డాక్టర్లు సేవ చేయడానికే ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నా. ఆరోగ్యకరమైన, అభివృద్ధి సాధించే భారతదేశం మనందరికీ కావాల్సి అని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు. కేంద్ర ఆయూష్ మంత్రి ప్రకాష్ రావు, మాట్లాడుతూ స్థాపించిన అతి స్వల్ప కాలంలోనే మంగళగిరి ఎయిమ్స్ మంచి ఫలితాలు సాధించిందన్నారు,ప్రతి పేదవాడికి వైద్యం అందించాలన్నది ప్రధాని మోడీ లక్ష్యం అన్నారు.ఆ దిశలో గ్రామీణ,వార్డుస్థాయిల నుంచి వైద్యం అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. స్నాతకోత్సవ కార్యక్రమానికి గవర్నర్ నజీర్, సీఎం చంద్రబాబు, కేంద్ర ఆయూష్ మంత్రి ప్రకాష్ రావు, రాష్ట్ర మంత్రులు నారా లోకేష్ , సత్య కుమార్ యాదవ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రత్యేక వైద్యనిపుణత కలిగిన నలుగురు వైద్యులను అభినందించారు. అనంతరం పట్టభద్రులైన వైద్యులు,మంత్రులు అధికారులతో ఆమె చాయా చిత్రాన్ని ఉమ్మడి సమూహంగా దిగారు.

# లోక్‌సభకు 'జమిలి'బిల్లు

>> తాను ఈ బిల్లుప్రవేశపెట్టిన తర్వాత మరింత సమగ్ర చర్చలకోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీకి నివేదిస్తున్నట్లు తెలిపారు. తద్వారా ఈ బిల్లుపై మరింత పారదర్శకత వస్తుందన్నారు. జెపిసి ఏర్పాటుకూడా పార్లమెంటులో నిర్ణయం జరిగిన వెనువెంటనే ఉంటెఉందని అన్నారు. ఇక కమిటీపరంగాచూస్తే అధికార బిజెపికి ఎక్కువ సీట్లు ఉన్నందున కమిటీలో ఎంపిలు కూడా ఎకునకవగానే ఉండే అవకాశం ఉంది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ లోక్‌సభ చరిత్రలో మొట్టమొదటిసారి ఒక రాజ్యాంగసవరణ బిల్లుకు డివిజన్ ఓటు సాయంతో ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ బిల్లును 269 మంది ఎంపిలు అనుకూలంగాను, 198 మంది వ్యతిరేకంగాను ఓటువేసారు. మెజార్టీ ఓట్లు సానుకూలంగా రావడంతో బిల్లును ప్రవేశపెట్టారు. ఈ బిల్లుద్వారానే ఇపుడు రాజ్యాంగ సవరణ తెచ్చి కేంద్ర, రాష్ట్రాల అసెంబ్లీలు, పార్లమెంట్‌కు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించేందుకు వీలు ఏర్పడుతుంది. 129వ రాజ్యాంగ సవరణ బిల్లు నియంతృత్వంతో కూడి వ్యవస్థతో ప్రవేశపెట్టారని విపక్షాలు ఆరోపించాయి. లోక్‌సభలో మేఘ్‌వాల్ బిల్లుప్రవేశపెట్టిన తర్వాత విపక్షాలనుంచి పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం అయింది. దీనితో సభను వాయిదావేసారు. కాంగ్రెస్ చంగీఘర్ ఎంపి మనీష్ తివారి మాట్లాడుతూ రాజ్యాంగ మౌలిక సూత్రాలనే ఉల్లంఘించేవిధంగా ఈ బిల్లు ఉందని ఆరోపించారు. రాజ్యాంగంలోని ఒకటవ అధికరణంలో భారత్ అంటే రాష్ట్రాల సమూహామని, లౌకిక తత్వానికి భంగం వాటిల్లకుండా ఉంటుందన్నారు. ఇపుడు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడం అనేది రాష్ట్రాల హక్కులు అధికారాలను సవాల్‌చేసినట్లేనన్నారు. ఏకకాలంలో ఎన్నికల నిర్వహణ రాజ్యాంగమౌలిక నిర్మాణక్రమాన్ని తగ్గించినట్లయిందని, అలాగే ఎన్నికయిన రాష్ట్రాలను తక్కువచేసి చూపించిందని ప్రజాస్వామ్య పునాదులను మరింత క్షీణింపచేస్తోందని అన్నారు. సమాజ్‌వాది పార్టీ ఎంపి ధర్మేంద్రయాదవ్, టిఎంసి కల్యాణ్‌బెనర్జీ, డిఎంకె టిఆర్‌బాలులు కూడా ఇదే నిరసన వ్యక్తంచేసారు. నియంతృత్వానికి రాజమార్గం ఏర్పాటుచేస్తున్నారని ఆరోపించారు. కల్యాణ్‌బెనర్జీ అయితే రాజ్యాంగ మౌలిక క్రమాన్ని దెబ్బతిస్తున్నారన్నారు. ఏకకాలంలో ఎన్నికల నిర్వహణఖు ఎన్నికల సంఘం 10 వేల కోట్లు అవసరం అవుతుందని, కొత్త ఈవీఎంలు ప్రతి 15 ఏళ్లకోసారి మార్చాల్సి ఉంటుందని కూడా వివరించిందని ఇది అధిక వ్యయం కాదా అని అన్నారు. ప్రభుత్వం ఈ బిల్లును వెంటనే జెపిసికి పంపించాలన్నారు. శివసేనఅధినేత మాజీ సీఎం ఉద్ధవ్‌థాకరే, ఎన్సీపీ నేత శరద్‌పవార్‌లు ఇద్దరూ కూడా వారి నిరసనను తెలిపారు. లౌకికతత్వంపై ప్రభుత్వం దాడిచేస్తోందని ఎన్సీపీ ఎంపి సూలే కూడా ఇదే బాటలో నడిచారు. మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ అయితే రాజ్యాంగానికి చేపట్టదలిచిన సంస్కరణలు మార్పులు రాష్ట్రాల స్వపరిపాలన, సుపరిపాలనను దెబ్బతీస్తున్నాయన్నారు. ఈ ఎన్నికలతో ప్రాంతీయ పార్టీలకు కాలం చెల్లుతుందని అన్నారు. ఇక బిజెపి మిత్రపక్షాలయితే బేషరతుదా మద్దతును ప్రకటించాయి. ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ, జనసేన, మహా రాష్ట్ర డిప్యూటి సిఎం షిండే శివసేనలు ఈ బిల్లును సమర్థించాయి. ఏకకాలంలో ఎన్నికలు ఆంధ్రప్రదేశ్‌లో కూడా జరిగాయని తద్వారా పాలనలో సుస్థిరత్వం నెలకన్నదన్నారు. ఏకకాలం ఎన్నికలు మాకు అనుభవం ఉందని అందువల్లనే మేం బేషరతుగా మద్దతిస్తున్నట్లు టిడిపి ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు.లోక్‌సభలో టిడిపికి 16 మంది ఎంపిలున్నారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ జెడియు అయితే 12 మంది ఎంపిలున్నారు. ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్‌తోపాటు నాలుగు రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగాయి. సిక్కిం, ఒడిశా, అరుణాచల్‌లో కూడా ఈ ఎన్నికలు జరిగాయి. ఏకకాలం ఎన్నికలు తమకు అనుభవమేనని ఈరాష్ట్రాలు చెపుతున్నాయి. ఆతర్వాత మహారాష్ట్ర, హర్యానా, జమ్ముకాశ్మీర్ ఎన్నికలు జరిగాయి. మిగిలిన రాష్ట్రాలు ఐదేళ్ల కాలపరిమితికి దూరంగానే ఉన్నాయి. కర్ణాటక, మధ్యప్రదేశ్; తెలంగాణ రాష్ట్రాలు గత ఏడాది వేరువేరు కాలాల్లో ఎన్నికలకు వచ్చాయి. ఇక ఢిల్లీ, బీహార్ రాష్ట్రాలు 2025లోను, తమిళనాడు, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలు 2026లోను ఎన్నికలకు వస్తున్నాయి. కేవలం పార్లమెంటు ఆమోదమే కాకుండా రాష్ట్రాల అసెంబ్లీలు కూడా ఈ బిల్లును ఆమోదించాలి. అనంతరం రాష్ట్రపతి ఆమోదంతో బిల్లు రాజ్యాంగసవరణకు నోచుకుంటుంది. 83వ అధికరణం పార్లమెంటు కాలపరిమితి, రాష్ట్రపతి చేతులమీదుగా లోక్‌సభ రద్దుకోసం 85వ అధికరణం, 172వ అధికరణం రాష్ట్రాల అసెంబ్లీల కాలపరిమితి, 174వ అధికరణం అసెంబ్లీల రద్దు 356వ అధికరణం రాష్ట్రపతి పాలన విధించేందుకు అధికారాలుంటాయి. ఈబిల్లులు ఆమోదం పొందడంలో విఫలం అయితే భారత లౌకిక నిర్మాణక్రమం ఉల్లంఘించినట్లవుతుందని న్యాయ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 17/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:25
1st Prize Rs.100000/- 863128
2nd Prize Rs.7000/- 45299
3rd Prize Rs.3500/-
04274 12081 21364 25066 28631
33376 35510 45856 53580 68647
4th Prize Rs.200/-
0566 3280 3456 4570 5480
5709 5803 6388 7065 9174
5th Prize Rs.100/-
1185 1355 1459 2954 5854
6522 6949 7932 8278 8676
6th Prize Rs.50/-
0067 1397 3191 4844 7791 8748
0068 1498 3269 5263 7794 8922
0181 1569 3500 5507 7822 8996
0187 1693 3557 5582 7937 9005
0200 1909 3651 5757 7993 9223
0263 1947 3769 5823 8048 9306
0302 2057 3903 6119 8053 9351
0442 2095 4104 6206 8073 9436
0567 2114 4313 6480 8079 9514
0699 2205 4379 6830 8241 9622
0723 2668 4396 7012 8281 9712
0843 2731 4441 7127 8326 9733
0909 2917 4550 7390 8423 9813
0939 2950 4569 7420 8459 9948
0997 3078 4656 7553 8580 9970
1040 3183 4749 7566 8592
1065 3185 4802 7667 8666

SINGAM SERIES Dr No:25
1st Prize Rs.100000/- 537048
2nd Prize Rs.7000/- 76455
3rd Prize Rs.3500/-
02728 07035 23787 50899 52055
65803 79108 84237 93566 96379
4th Prize Rs.200/-
0995 2840 3254 3723 4660
7611 8689 9062 9160 9340
5th Prize Rs.100/-
0130 1287 2856 2935 4832
4861 9003 9556 9952 9954
6th Prize Rs.50/-
0044 2100 3456 5342 6924 8618
0207 2192 3557 5383 6933 8854
0326 2396 3785 5395 6937 8914
0452 2457 3804 5464 6954 9202
0570 2713 3821 5543 7087 9278
0705 2717 4027 5577 7314 9300
0810 2726 4052 5929 7347 9510
1005 2759 4380 5948 7355 9593
1089 2790 4548 6044 7381 9596
1258 2994 4612 6106 7433 9653
1396 3126 4758 6166 7534 9671
1645 3144 5020 6304 7753 9672
1709 3177 5069 6389 8130 9792
1737 3227 5161 6572 8285 9815
1744 3244 5286 6664 8363 9834
1823 3376 5287 6682 8457
1891 3437 5318 6903 8599

KUIL SERIES Dr No:25
1st Prize Rs.100000/- 418335
2nd Prize Rs.7000/- 69984
3rd Prize Rs.3500/-
06521 08977 25581 45868 47399
56445 60158 62614 78156 87246
4th Prize Rs.200/-
0229 0288 0304 0501 1007
4638 4674 6359 8647 8789
5th Prize Rs.100/-
0088 0429 1019 1422 2392
4853 6647 9162 9362 9693
6th Prize Rs.50/-
0044 2100 3714 5362 7111 8626
0214 2164 3719 5437 7144 8814
0412 2271 3970 5547 7278 9062
0563 2378 4040 5550 7289 9111
0578 2478 4063 5759 7479 9174
0599 2486 4216 5926 7648 9280
0620 2689 4250 5977 7758 9300
0756 2716 4368 5989 7768 9346
0902 2791 4413 6008 7825 9426
1002 2809 4474 6174 7827 9504
1035 2814 4637 6241 7883 9670
1225 2856 4885 6275 7949 9741
1269 3088 4954 6386 8185 9815
1309 3129 4960 6443 8349 9929
1340 3475 5139 6786 8452 9937
1573 3502 5249 6939 8481
1979 3703 5267 7014 8484

ROSA SERIES Dr No:25
1st Prize Rs.100000/- 751584
2nd Prize Rs.7000/- 98771
3rd Prize Rs.3500/-
06600 07038 15118 22411 35621
47507 57385 61228 63742 98002
4th Prize Rs.200/-
1397 2330 2933 3915 5066
6669 6939 7193 8325 8965
5th Prize Rs.100/-
0105 1035 1440 3323 3998
4992 7448 7479 8540 9732
6th Prize Rs.50/-
0060 2163 4276 5856 7135 8780
0197 2201 4451 5892 7171 8986
0215 2260 4522 5929 7233 9157
0373 2370 4548 5961 7722 9181
0405 2466 4573 6031 7874 9296
0774 2496 4630 6189 7897 9466
0807 2642 4686 6208 7921 9488
0871 3235 4723 6223 7953 9595
1071 3340 5068 6266 7979 9685
1223 3358 5138 6318 8012 9749
1300 3420 5165 6429 8152 9792
1353 3508 5303 6462 8291 9813
1531 3561 5344 6845 8352 9877
1596 3564 5523 6856 8410 9958
1827 3903 5570 6906 8486 9964
2094 4104 5619 6917 8507
2131 4184 5731 6950 8744

DEAR SERIES Dr No:25
1st Prize Rs.100000/- 338424
2nd Prize Rs.7000/- 29632
3rd Prize Rs.3500/-
01957 08245 08979 17850 31815
36173 36735 70253 78112 91294
4th Prize Rs.200/-
1005 1052 1910 3011 3234
6478 7823 8163 9463 9672
5th Prize Rs.100/-
0582 0789 1690 3109 4184
5655 6328 6418 8645 9914
6th Prize Rs.50/-
0071 2683 4737 5905 7857 9183
0093 2714 4795 5998 7867 9200
0119 2817 4801 6025 7937 9261
0296 2892 4848 6052 7941 9270
0549 2957 4877 6163 7974 9335
0621 3035 4980 6361 8178 9371
0634 3189 5009 6665 8209 9394
0906 3409 5010 6710 8263 9431
1015 3733 5029 6885 8312 9481
1220 3739 5033 6891 8406 9506
1226 3744 5054 6929 8461 9560
1247 3975 5071 6957 8529 9607
1381 4009 5237 7074 8734 9642
1589 4108 5269 7419 8909 9710
1837 4399 5287 7639 8922 9880
1854 4437 5576 7718 8967
2028 4670 5599 7737 9017

THANGAM SERIES Dr No:25
1st Prize Rs.100000/- 199451
2nd Prize Rs.7000/- 19204
3rd Prize Rs.3500/-
19315 27046 45966 51394 51616
56446 58142 88077 88138 93919
4th Prize Rs.200/-
1131 3752 4142 5146 5297
6037 6482 7948 8696 9916
5th Prize Rs.100/-
0005 0132 0632 3662 3980
4162 4979 5905 6701 7626
6th Prize Rs.50/-
0013 1658 2831 4456 6582 8356
0239 1702 2866 4602 6654 8391
0289 1727 2919 4706 6684 8394
0358 1877 3198 4782 6707 8614
0393 1885 3275 4985 6794 8770
0610 1901 3300 5021 6796 9009
0784 2074 3379 5109 7128 9580
0833 2079 3573 5178 7155 9586
0889 2384 3666 5528 7589 9594
0909 2394 3795 5895 7830 9603
0912 2409 3822 6029 7936 9686
0940 2437 3886 6106 8135 9728
1122 2455 3904 6235 8201 9758
1306 2584 4058 6429 8225 9777
1351 2618 4321 6436 8263 9818
1397 2666 4328 6486 8279
1496 2741 4347 6528 8285

THE GOVERNMENT OF BODOLAND
Results of 17/12/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:25
1st Prize Rs.100000/- 663676
2nd Prize Rs.7000/- 84195
3rd Prize Rs.3500/-
03316 16466 25436 27172 46294
51489 54895 58950 65429 66517
4th Prize Rs.200/-
0257 0290 1885 3005 3127
4189 4198 6687 7640 9871
5th Prize Rs.100/-
0161 0652 1466 1794 5021
5044 6643 8808 8854 9691
6th Prize Rs.50/-
0048 1424 2853 5428 7248 8408
0098 1456 2896 5631 7286 8462
0232 1468 3060 5889 7302 8672
0274 1639 3212 5931 7334 8735
0321 1738 3276 6020 7415 8749
0392 1967 3356 6067 7427 8910
0582 2024 3432 6099 7455 9329
0744 2102 3463 6103 7543 9357
0785 2151 3475 6163 7545 9362
0903 2158 3496 6285 7606 9431
0907 2300 3859 6325 7621 9779
1005 2328 4215 6520 7834 9787
1110 2378 4349 6604 7863 9976
1215 2411 4402 6644 7983 9989
1238 2570 4657 6766 8099 9996
1245 2667 5263 6779 8289
1270 2838 5413 6923 8294

NALLANERAM SERIES Dr No:25
1st Prize Rs.100000/- 439767
2nd Prize Rs.7000/- 55557
3rd Prize Rs.3500/-
01466 21296 35391 44309 48420
48433 75355 77866 83204 98811
4th Prize Rs.200/-
0167 0877 1264 1505 1703
3828 4058 4521 7637 7927
5th Prize Rs.100/-
0704 0710 0881 1851 2231
5028 5342 6092 6644 9027
6th Prize Rs.50/-
0057 1402 2705 5369 6448 7952
0103 1510 2941 5374 6524 8397
0125 1515 3206 5409 6552 8429
0135 1577 3494 5437 6586 8623
0151 1659 3559 5457 6882 8637
0165 1730 3743 5480 6935 8677
0328 1763 3772 5485 7003 8732
0339 1833 3953 5494 7108 9098
0351 1925 4051 5587 7215 9107
0535 1966 4336 5593 7231 9172
0658 2230 4399 5758 7361 9280
0809 2357 4896 5932 7608 9518
0846 2528 4915 5988 7668 9836
0909 2648 5151 5995 7704 9847
1202 2663 5165 6055 7750 9937
1327 2688 5188 6136 7764
1340 2700 5215 6373 7885

KUMARAN SERIES Dr No:25
1st Prize Rs.100000/- 923676
2nd Prize Rs.7000/- 78298
3rd Prize Rs.3500/-
05777 29509 39577 41627 52594
57346 63874 83351 87431 88087
4th Prize Rs.200/-
0037 0071 1270 1738 2521
2607 3980 5502 6126 6360
5th Prize Rs.100/-
1299 3595 4309 6200 6575
8622 8727 9077 9095 9467
6th Prize Rs.50/-
0068 1551 3650 5575 6839 8770
0122 1582 3688 5604 7065 8920
0253 1713 3772 5612 7088 9021
0442 1777 4200 5628 7111 9183
0648 1901 4255 5631 7176 9252
0828 1910 4264 5800 7202 9334
0905 2179 4321 5921 7423 9370
0942 2237 4375 6076 7430 9443
0980 2356 4424 6146 7435 9470
1051 2393 4456 6205 7452 9525
1106 2630 4608 6265 7586 9578
1184 2943 4909 6298 7678 9753
1187 2979 4963 6323 7755 9861
1228 3140 5061 6401 7869 9868
1234 3444 5135 6567 8070 9925
1268 3538 5496 6605 8153
1290 3558 5535 6728 8603

VISHNU SERIES Dr No:25
1st Prize Rs.100000/- 336558
2nd Prize Rs.7000/- 56539
3rd Prize Rs.3500/-
22540 26743 27592 48712 52110
77926 83907 86990 92507 96940
4th Prize Rs.200/-
1603 3985 6328 7496 8533
8646 9080 9283 9406 9733
5th Prize Rs.100/-
0290 0719 0827 1695 2753
2880 3142 3680 6361 8690
6th Prize Rs.50/-
0111 1650 3408 5298 7171 8510
0249 1696 3536 5457 7188 8789
0255 1800 3544 5507 7242 8937
0495 1928 3670 5580 7281 8943
0559 2039 3759 5639 7285 8995
0627 2238 3827 5696 7341 9266
0784 2350 3840 5844 7494 9277
0837 2586 3996 5910 7501 9419
0858 2614 4107 5922 7506 9427
1007 2643 4121 6112 7580 9499
1288 2915 4124 6169 7638 9584
1344 2933 4484 6231 7719 9596
1423 3085 4589 6236 7754 9638
1473 3239 4923 6277 7809 9696
1535 3243 4999 6495 8121 9735
1562 3308 5243 6728 8340
1605 3382 5284 7063 8398

SWARNALAXMI SERIES Dr No:25
1st Prize Rs.100000/- 952226
2nd Prize Rs.7000/- 85530
3rd Prize Rs.3500/-
17408 28149 28604 39720 41736
52565 52750 63796 74406 96646
4th Prize Rs.200/-
3167 4066 4707 5822 5920
6058 7049 8307 9211 9916
5th Prize Rs.100/-
0472 0650 1438 2392 2548
3402 4165 5606 7336 8368
6th Prize Rs.50/-
0007 1913 3343 4546 6662 7926
0210 1942 3359 4627 7063 7991
0237 2246 3392 4689 7102 8202
0285 2497 3393 4697 7141 8468
0348 2689 3435 5216 7216 8480
0368 2695 3554 5594 7228 8582
0433 2761 3556 5625 7322 8618
0786 2782 3857 5703 7333 8662
0940 2796 3859 5712 7339 8682
0962 2842 3911 5760 7420 8722
0990 2922 4047 5841 7471 8930
1165 2962 4097 5988 7522 8935
1281 3119 4118 6073 7565 9055
1313 3174 4125 6208 7625 9218
1344 3177 4146 6246 7669 9461
1372 3182 4318 6340 7751
1655 3222 4438 6563 7828

LION SERIES Dr No:25
1st Prize Rs.100000/- 351584
2nd Prize Rs.7000/- 95867
3rd Prize Rs.3500/-
16335 16807 27985 38519 49360
51206 62213 62898 73776 84409
4th Prize Rs.200/-
0595 1481 3132 4760 5107
6753 7767 8457 9045 9920
5th Prize Rs.100/-
0494 2730 4923 5652 6432
6669 7054 7079 8914 9307
6th Prize Rs.50/-
0177 1774 3190 4691 6273 8263
0371 1908 3319 4886 6299 8383
0480 1925 3438 4951 6345 8421
0731 2068 3635 4963 6378 8553
0751 2090 3667 4974 6530 8682
0809 2153 3731 4984 6677 8831
1089 2185 3756 5073 6699 8867
1281 2262 3929 5092 6968 9044
1288 2275 4109 5154 7009 9202
1304 2560 4157 5320 7160 9288
1336 2597 4224 5534 7391 9387
1371 2647 4342 5537 7414 9508
1433 2746 4544 6089 7847 9719
1485 2869 4556 6141 7854 9791
1494 2988 4614 6172 7933 9935
1533 3120 4637 6205 8102
1592 3168 4673 6217 8172

# అల్పపీడనం: పలు జిల్లాల్లో భారీ వర్షాలు

**విశాఖపట్నం, డిసెంబరు 17, ప్రభాతవార్త:** నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావం వలన ఆంధ్రప్రదేశ్ కు భారీ ముప్పు పొంచి ఉంది. నైరుతి బంగాళాఖాతంలో ఏర్ప డిన అల్పపీడనం తమిళనాడు వైపు కదులు తోంది. దీని ప్రభావం వలన రానున్న మూ డునుంచి ఐదు రోజుల్లో రాయలసీమ, ఉత్త రాంధ్ర, దక్షిణకోస్తాజిల్లాలలో అనేక చోట్ల భారీనుంచి అతిభారీ వర్షాలుకురుస్తాయని విశాఖ తుఫాను హెచ్చరికల కేంద్రం తెలియజేసింది. బుధవారం విశాఖపట్నం, విజయనగరం, కాకినాడ జిల్లాలలో భారీ నుంచి అతిబారి వర్షాలు కురియనున్నాయి. అలాగే కృష్ణ, బాపట్ల, ప్రకాశం జిల్లాలో బుధ,గురువారాలలో ఒక మోస్తరు నుంచి భారీ, మరికొన్ని చోట్ల అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం తెలియ జేసింది. గురువారం అనకాపల్లి, కాకినాడ, విశాఖపట్నం, విజయనగరం ప్రాంతాలలో ఉరుములతో కూడిన జల్లులు మొదలుకొని భారీ వర్షాలు కురియనున్నాయి. మత్స్యకారులు చేపట వేటకు వెళ్లకూడదని హెచ్చరించింది. అలాగే తీరప్రాంత గ్రామాల్లో సముద్రపు అలల తాకిడి ఎక్కువగా ఉంటుందని, ఆయా ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియ జేసింది. అదేవిధంగా భారీ వర్షాల కారణంగా ముంపు ప్రాంతాలను ముందుగానే గుర్తించి చర్యలు తీసుకోవాలని అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

## వారం - వర్జ్యం

తేది : 18-12-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
తదియ ఉ.10.07
పుష్యమి రా.12.57
వర్జ్యం : ఉ.8.48-10.25
దు.ఉ.11.49-12.33
శుభసమయం : ఉ.6.00-7.00,
సా.6.30-7.15
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** తాత ముత్తాతల నుండి వచ్చిన కొన్ని ఆస్థిపాస్తులను అమ్మటానికి లేదా తనాఖా ఉంచటానికి మీపై వత్తిడి రావచ్చు.

**వృషభం :** ఇరుగు పొరుగు వారితో స్నేహం బలపడుతుంది. రాజకీయ రంగాలలోనికి అనుకూలం.

**మిథునం:** కార్మిక సంఘాలతో, పనిచేసే వారికి సంఖ్యాబలం మునుపటి కన్నా పెరుగుతుంది.

**కర్కాటకం :** వృత్తిపరంగా తలపెట్టిన కొన్ని పనులలో విజయాలను చవి చూస్తారు. శుభవార్తలు వింటారు.

**సింహం:** కొత్త కోర్సులు మరియు ఆధునిక విద్యా విషయ నిర్ణయాలను అమలుచేస్తారు.

**కన్య :** అప్పు ఇవ్వడం తీసుకోవడం రెండూకూడదు. షేర్లు, భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**తుల :** అమ్ముడు పోకుండా ఉన్న స్థలముల విషయమై ఒక అవగాహనకు రాగలుగుతారు.

**వృశ్చికం:** సన్నిహితులు వారి సలహాలు, సూచనలతో మిమ్ములను విసిగించే వారు అధికంగా ఉంటారు.

**ధనుస్సు:** కుటుంబ సభ్యుల ఆదరాభిమానాలు చాలా సంర్భాలలో కొండంత అండగా నిలుస్తాయి.

**మకరం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది. భూవివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

**కుంభం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది. భూవివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

**మీనం:** కోర్టుకేసుల నుండి బయట పడతారు. దూరపు బంధువుల నుండి శుభవార్తలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్




మంగళవారం రాష్ట్రపతి ముర్ముకు జ్ఞాపికను అందచేస్తున్న సిఎం చంద్రబాబు

## విక్రాంత్‌రెడ్డి అరెస్ట్ విషయంలో తొందరొద్దు

# సిఐడిని ఆదేశించిన హైకోర్టు

**విజయవాడ, డిసెంబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** కాకినాడ పోర్ట్‌లో తన వాటాను బలవంతంగా లాక్కున్నారంటూ కర్నాటి వెంకటేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాద ఆధారంగా మంగళగిరి సీఐడీ పోలీసులు నమోదు చేసిన కేసులో దర్యాప్తునకు సహకరించాలని వైకాంగ్రెస్‌పార్టీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంత్‌రెడ్డికి హైకోర్టు తేల్చి చెప్పింది. పూర్తి వివరాలతో కౌంటర్ వేయాలని సీఐడీని ఆదేశిస్తూ విచారణనుఈ నెల 24కు వాయిదా వేసింది. అలాగే తదుపరి విచారణ వరకు విక్రాంత్‌రెడ్డి అరెస్ట్ విషయంలో తొందర పాటు చర్యలు వద్దని సీఐడీని ఆదేశించింది. ఈమేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వీఆర్‌కే కృపాసాగర్ సోమవారం ఉత్తర్వులిచ్చారు. కాకినాడ సీపోర్ట్స్ లిమిటెడ్, కాకినాడు సెజ్ లిమిటెడ్‌లోని తమకు చెందిన రూ.3609 కోట్ల విలువైన వాటాను బలవంతంగా లాక్కొని అరబిందో సంస్థ పరం చేశారంటూ కాకినాడు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ హోల్డింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కేవీఆర్ గ్రూప్ యజమాని కేవీ రావు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా సీఐడీ కేసు నమోదు చేసింది ఈ కేసులో ముందస్తు బెయిలు మంజూరు చేయాలని కోరుతూ మొదటి నిందితుడు విక్రాంత్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు.



మంగళవారం రాష్ట్ర పతికి వీడ్కోలు పలుకుతున్న గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్




పెన్షనర్ల సమావేశంలో మాట్లాడుతున్న బొప్పరాజు

# బిజెపి కుల, మతాల ఆధారంగా పాలన చేస్తోంది

## సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా



**విజయవాడ.డిసెంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** బీజేపీ కుల, మతాల విభజన ఆధారంగా పాలన చేస్తోందని సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా విమర్శించారు. సీపీఐ రాష్ట్ర మహా సభల్లో పాల్గొనేందుకు విజయవాడకు ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఎన్నికలలో ప్రజలు వారికి తగిన విధంగా బుద్ధి చెప్పారని అన్నారు. అయినా చంద్రబాబు, నితీశ్ కుమార్ సహకారంతో అధికారంలోకి వచ్చారని తెలిపారు. ఏపీకి ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోదీ మోసం చేశారని అన్నారు. అయినా చంద్రబాబు వారికే మద్దతు ఇచ్చారని తెలిపారు. ఏపీకి ప్రత్యేక హోదాతో పాటు, ఇతర ప్రాజెక్టులకు మోదీ నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ విధానాలకు అనుగుణంగా చంద్రబాబు పని చేస్తున్నారని అన్నారు. ?ఏపీకి ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోదీ మోసం చేశారని అన్నారు. అయినా చంద్రబాబు వారికే మద్దతు ఇచ్చారని తెలిపారు. ఏపీకి ప్రత్యేక హోదాతో పాటు, ఇతర ప్రాజెక్టులకు మోదీ నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ విధానాలకు అనుగుణంగా చంద్రబాబు పని చేస్తున్నారని అన్నారు. భారత రాజ్యాంగానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని చెప్పారు. అంబేద్కర్ రాజ్యాంగం కాకుండా మోదీ రాజ్యాంగాన్ని దేశంలో అమలు చేస్తున్నారని అన్నారు. అదానీ అనేక రూపాలలో వేల కోట్ల రూపాయల అవినీతి చేశారని చెప్పారు. దీనిపై మోదీ ఎందుకు విచారణ జరిపించడం లేదని అన్నారు. దేశ్ బచావ్, బీజేపీ హఠావ్ అనే నినాదంతో సీపీఐ ప్రజల్లోకి వెళ్తుందని చెప్పారు. పంజాబ్ చండీగఢ్‌లో వచ్చే ఏడాది సెప్టెంబరులో సీపీఐ జాతీయ మహా సభలు జరుగుతాయని తెలిపారు. డిసెంబరు 26న సీపీఐ ఆవిర్భావ దినోత్సవ సభ నిర్వహిస్తామని అన్నారు. శత వసంతాల సీపీఐ ప్రయాణంలో ఎన్నో పోరాటాలు, ఉద్యమాల్లో తమ పార్టీ కీలక పాత్ర పోషించిందని తెలిపారు. రైతులు, కార్మికులు, ప్రజల పక్షాన నిలబడిన పార్టీ సీపీఐ అని అన్నారు. ఈ ఏడాది కాన్పూర్‌లో సీపీఐ శత వసంతాల సభ ప్రారంభం అవుతుందని తెలిపారు. ఏడాది పాటు అన్ని రాష్ట్రాల్లో సమావేశాలు నిర్వహిస్తామని అన్నారు. భారత రాజ్యాంగానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని చెప్పారు. అంబేద్కర్ రాజ్యాంగం కాకుండా మోదీ రాజ్యాంగాన్ని దేశంలో అమలు చేస్తున్నారని అన్నారు. అదానీ అనేక రూపాలలో వేల కోట్ల రూపాయల అవినీతి చేశారని చెప్పారు. దీనిపై మోదీ ఎందుకు విచారణ జరిపించడం లేదని అన్నారు. దేశ్ బచావ్, బీజేపీ హఠావ్ అనే నినాదంతో సీపీఐ ప్రజల్లోకి వెళ్తుందని చెప్పారు. పంజాబ్‌చండీగఢ్‌లో వచ్చే ఏడాది సెప్టెంబరులో సీపీఐ జాతీయ మహా సభలు జరుగుతాయని తెలిపారు. డిసెంబరు 26న సీపీఐ ఆవిర్భావ దినోత్సవ సభ నిర్వహిస్తామని అన్నారు. శత వసంతాల సీపీఐ ప్రయాణంలో ఎన్నో పోరాటాలు, ఉద్యమాల్లో తమ పార్టీ కీలక పాత్ర పోషించిందని తెలిపారు.

# తిరుమల సమాచారం

## ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాలో పటిష్ట ఏర్పాట్లు

### - టిటిడి జెఇఒ గౌతమి



**తిరుమల,డిసెంబర్ 17ప్రభాత వార్తప్రతినిధి:** ఉత్తరప్రదేశ్‌లోని అలహాబాద్ ప్రయాగ్‌రాజ్‌లో జనవరి 13వతేదీ నుండి ఫిబ్రవరి 26వరకు జరగనున్న మహా కుంభమేళాలో పటిష్ట ఏర్పాట్లు చేయాలని టిటిడి జెఇఒ గౌతమి అధికారులను ఆదేశించారు. మహాకుంభమేళాలో శ్రీవారి నమూనా ఆలయం ద్వారా ఉత్తరాది భక్తులు వేంకటేశ్వరస్వామి వైభవాన్ని సంతృప్తిగా తిలకించేలా పటిష్ట ఏర్పాట్లు చేపట్టాలన్నారు. మంగళవారం తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలో జరిగిన సమావేశంలో జెఇఒ పలు అంశాలపై స్పష్టమైన ఆదేశాలిచ్చారు. అలహాబాద్‌లో 45రోజులపాటు జరిగే మహాకుంభమేళాకు దాదాపు 2.50ఎకరాల విస్తీర్ణంలో టిటిడి నుండి విస్తృత ఏర్పాట్లు చేస్తోందన్నారు. తిరుమల తరహాలో శ్రీవారి ఆలయ నమూనా, స్వామివారికి కైంకర్యాలు చేపట్టాలని, టిటిడి అధికారులు సమన్వయంతో ఎప్పటికప్పుడు ఏర్పాట్లు చేయాలన్నారు. స్వామివారి కల్యాణోత్సవాలు, చక్రస్నానం తదితర కైంకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. మహాకుంభమేళాలో ప్రధాన రోజుల్లో రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉండటంతో భద్రత, ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలన్నారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్ర అధికారులతో సమన్వయం చేసుకుని టిటిడికి కేటాయించిన స్థలంలో మరింత మెరుగైన ఏర్పాట్లుచేపట్టాలన్నారు.

# రాష్ట్రంలో 9008 మంది నా అన్న వాళ్లు లేని అనాథ చిన్నారులు

**విజయవాడ డిసెంబర్ 17 ప్రభాతవార్త ప్రతినిధి:** తల్లిదండ్రులు లేని ఒంటరి చిన్నారులకు పింఛన్లు ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవల ప్రకటించారు. ఆయన ఆదేశాలకు అనుగుణంగా అధికారులు ఒంటరి చిన్నారులను గుర్తించే దిశలో చర్యలు చేపట్టారు.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న మిషన్ వాత్సల్య పథకానికి ఎంపిక చేసేందుకుగాను గతేడాది మహిళా శిశు సంక్షేమశాఖ రాష్ట్రవ్యాప్తంగా అనాథ చిన్నారుల వివరాలను సేకరించింది. తల్లిదండ్రులు ఇద్దరూ లేని పిల్లలు 9008 మంది ఉన్నట్లు అప్పట్లో అధికారులు గుర్తించారు. తాజాగా ప్రభుత్వం అనాథ పిల్లలకు పింఛన్లు ఇవ్వాలని నిర్ణయించినందును ఈ వివరాలను మరోమారు జిల్లా కలెక్టర్ల ద్వారా తనిఖీ చేయించనున్నారు. దీంతోపాటు ఇంకా ఎవరైన అర్హులుంటే వారి వివరాలు సేకరించనున్నారు. దీనిపై ఇప్పటికే గ్రామీణ పేదరిక నిర్మూలన సొసైటీ అధికారులు దృష్టి సారించారు. పథకం అమలు విధివిధానాల రూపకల్పనకు కసరత్తు చేపట్టారు. తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులు, తల్లీలేదా తండ్రి ఎవరినో ఒకరిని కోల్పోయిన చిన్నారులకు మిషన్ వాత్సల్య పథకం కింద నెలకు రూ.4 వేల చొప్పున ఆర్థికసాయం అందిస్తున్నారు. ఇందులో 60 శాం కేంద్ర వాటా కాగా, రాష్ట్రం 40 శాతం భరిస్తోంది. ప్రస్తుతానికి ఈ పథకం కింద పది వేల మంది లబ్ధిదారులున్నారు. వారికి 18 ఏళ్ల వయసు వచ్చేవరకు ఈ పథకం వర్తిస్తుంది. అయితే గతేడాది ఆరు నెలలకు సరిపడా రూ.24 కోట్ల బడ్జెట్ మాత్రమే కేంద్రం నుంచి విడుదలైంది. ఆ మేరకే లబ్ధిదారులకు అందించారు. పైగా ఈ సాయం నెలనెలా కాకుండా విడతలవారీగా మంజూరవుతుంది. ఈ ఏడాది ఇదే పరిస్థితి. కరోనా సమయంలో రాష్ట్రంలో వేల మంది చిన్నారులు తల్లిదండ్రులను కోల్పోయినా కేంద్రం మిషన్ వాత్సల్య పథకానికి వారందరినీ పరిగణనలోకి తీసుకోలేదు. రాష్ట్రాలవారీగా కొంతమేర కోటా కేటాయించి ఆ మేరకు పథకాన్ని అమలుచేస్తోంది. చాలామందికి అర్హత ఉన్నా సాయం అందని పరిస్థితి. కనీస చేదోడు లేక వారందరూ అష్టకష్టాలు పడుతున్నారు. తాజాగా అనాథ చిన్నారులకు ఎన్టీఆర్ భరోసా కింద పింఛన్లు ఇవ్వాలని రాష్ట్రం నిర్ణ యించడంతో ఇలాంటివారికి చేయూత లభించనుంది.

# ఇంటర్మీడియట్ విద్యా మండలి పునర్ వ్యవస్థీకరణ

**విజయవాడ డిసెంబర్ 17 ప్రభాతవార్త ప్రతినిధి:** ఇంటర్మీడియట్ విద్యా మండలిని పునర్వ్యవస్థీకరించారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మండలికి విద్యాశాఖ మంత్రి ఛైర్మన్‌గా పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి వైస్ ఛైర్మన్‌గా ఉంటారు. కళాశాల విద్య, ఇంటర్మీడియట్ విద్య , పాఠశాల విద్య, సాంకేతిక విద్య ఉపాధి శిక్షణ శాఖ తెలుగు అకాడమీ డైరెక్టర్లు, సెకండరీ విద్య బోర్డు కార్యదర్శి సార్వత్రిక విద్యా పీఠం కార్యదర్శులు ఉన్నత విద్యామండలి ఛైర్మన్‌ను ఎక్స్ అఫిషియో సభ్యులుగా నియమించింది. ఇంటర్మీడియట్ విద్యామండలి కార్యదర్శి కన్వీనర్‌గా కొనసాగుతారు. ఆంధ్ర, ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ, డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యా లయాల ఉపకులపతులు, ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కేజీబీవీ, రెసిడెన్షియల్ కళాశాలలు, ఆదర్శ పాఠశాల, నారాయణ జూనియర్ కళాశాల ప్రిన్సిపాళ్లను నామినేటెడ్ సభ్యులుగా నియమించారు.

# ఎన్ఎస్‌పి ఎడమ కాల్వ కంచల మేజర్ డిస్ట్రిబ్యూటర్ కమిటీ ఛైర్మన్‌గా ఎన్నికైన రాటకొండ చంద్రశేఖర్



రాటకొండ చంద్రశేఖర్‌ను ప్రభుత్వ విప్ సత్కరించిన దృశ్యం

**విజయవాడ,డిసెంబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్ఎస్‌పీ ఎడమ కాల్వ కంచల మేజర్ డిస్ట్రిబ్యూటర్ కమిటీ ఛైర్మన్ గా ఎన్టీఆర్ జిల్లా నందిగామ శివారు హనుమంతుపాలెం గ్రామానికి చెందిన రాటకొండ చంద్రశేఖర్ ను డబ్ల్యూ పి ఏ అధ్యక్షులు ఏకగ్రీవంగా మంగళవారం ఎన్నుకున్నారు ఇటీవల జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగిన నీటి సంఘం ఎన్నికల్లో ఏకపక్షంగా టిసి సభ్యులుగా ఎన్నికైన వారు డబ్ల్యు ఏ అధ్యక్షులను గత శనివారం సాయంత్రం మూడు గంటలకు ఎన్నుకున్నారు ఆ ఎన్నికల పరిశీలకులు శ్రీనివాసరావు వారికి నియామక పత్రాలను అందజేశారు మంగళవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ కే. బాలకృష్ణ. ఎన్నికల పరిశీలకులు వెంకట్, స్థానిక తహసీల్దార్ సురేష్ ల ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహించగా డబ్ల్యూ ఏ అధ్యక్షులుగా ఎన్నికైన వారు రాటకొండ చంద్రశేఖర్ ను ఏకగ్రీవంగా కంచల మేజర్ 2 డి సీ ఛైర్మన్ గా ఎన్నుకున్నారు డీసీ ఛైర్మన్గా ఎన్నికైన రాటకొండ చంద్రశేఖర్ ను పలువురు పూలమాలలు వేసి దుశ్శాలువాల తో సత్కరించారు అనంతరం స్థానిక శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి ఆమెకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య బీసీ ఛైర్మన్ గా ఎన్నికైన రాటకొండ చంద్రశేఖర రావు, వైస్ ఛైర్మన్ తుమ్మల నరసింహారావు తో పాటు డబ్ల్యూ పి ఏ అధ్యక్షులుగా ఎన్నికైన వారిని ఆమె అభినందించారు ఈ కార్యక్రమంలో చిరుమామిళ్ల సుబ్బారావు, శాఖమూరి వంశీధర్, కాసర్ల లక్ష్మీనారాయణ, కత్తురోజు శ్రీనివాసచారి, 20వ వార్డ్ కౌన్సిలర్ వెంకటకృష్ణ, రాట కొండ వెంకట్రావు, మంద జాన్ పీడర్, పెద్ద ఎత్తున హనుమంతుపాలెం గ్రామ ప్రజలు మరియు పట్టణానికి చెందిన ప్రముఖులు టిడిపి నాయకులు కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

# జనవరిలో వైకుంఠద్వార దర్శనాలకు 23న ఆన్‌లైన్‌లో శ్రీవాణి టిక్కెట్లు, 24న ఎస్ఇడి టిక్కెట్లు విడుదల

## - ఆఫ్‌లైన్‌లోనూ తిరుపతిలో జనవరి 9న టోకెన్లు

**తిరుమల,డిసెంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠవాసుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో అత్యంత పవిత్రమైన వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి సామాన్యభక్తులు సులభంగా టిక్కెట్లు బుక్‌చేసుకునేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా దేశం నలుమూలల ఉన్న శ్రీవారి భక్తులు సులభంగా పదిరోజుల వైకుంఠద్వార దర్శనాల టిక్కెట్లు అందుకునేందుకు వీలుగా ఈనెల 23వతేదీ ఉదయం 11గంటలకు శ్రీవాణి బ్రేక్‌దర్శన టిక్కెట్లు, 24వతేదీ ఉదయం 11గంటలకు 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నారు. రానున్న జనవరిలో 10వతేదీ నుండి 19వతేదీ వరకు పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలు కల్పిస్తున్న విషయం విదితమే. పవిత్రమైన ధనుర్మాసంలో వచ్చే ఏకాదశి, ద్వాదశిఘడియల్లో వైకుంఠద్వారదర్శనం ముక్తికి మార్గంగా హిందూభక్తులు భావిస్తారు. అందుకోసం టిటిడి అధికారులు కూడా భక్తులకు దర్శనాలు కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి ఏర్పాట్లు, టిక్కెట్లు విడుదల విషయంపై మంగళవారం సాయంత్రం తిరుమల అన్నమయ్య భవనంలో టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అధికారులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఒ మాట్లాడుతూ రానున్న జనవరి 10వతేదీ వైకుంఠ ఏకాదశి ఘడియలు రావడంతో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠద్వారాన్ని పదిరోజుల పాటు తెరచి ఉంచి భక్తులకు మోక్షమార్గం ప్రవేశం కల్పిస్తామన్నారు. ఈ సారి కూడా తిరుమల ఆలయంలో జనవరి 10వ తేదీ నుండి 19వతేదీ వరకు వైకుంఠద్వాం దర్శనం కల్పించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించిందన్నారు. ఇందుకు అవసరమైన దర్శన టిక్కెట్లను ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లోవిడుదల చేయడానికి సిద్ధమైంది. వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి ఈనెల 24వతేదీ ఆన్‌లైన్‌లో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లు 2.25లక్షలు, శ్రీవాణి విఐపి బ్రేక్ దర్శనాలను రోజుకు వెయ్యిటిక్కెట్లు ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. భక్తులు శ్రీవాణి ట్రస్ట్‌కు 10వేల రూపాయలు విరాళమిచ్చినా 500 రూపాయలు దర్శన టిక్కెట్లు కొనుగోలుచేయాల్సి ఉంటుంది. ఇక ఆఫ్‌లైన్‌లో తిరుపతిలోని 9కేంద్రాలలో 10 ప్రాంతాల్లో జనవరి 9వతేదీ నుండి 10రోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు విడుదల చేయనున్నారు.



కెనరా బ్యాంక్ Canara Bank
గుడివాకలంక బ్రాంచ్
గుడివాకలంక, ఏలూరు మండలం, ఏలూరు జిల్లా-534004. ✆ 8331015663

సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) ప్రకారం కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత: (1) శ్రీమతి ఘంటసాల సంపూర్ణ, భర్త: ఘంటసాల వెంకన్నబాబు,** C1-78, మెయిన్ రోడ్డు, గుడివాకలంక, ఏలూరు జిల్లా. **(2) శ్రీ ఘంటసాల వెంకన్నబాబు, తండ్రి: శ్రీ రామమూర్తి,** C1-78, మెయిన్ రోడ్డు, గుడివాకలంక, ఏలూరు జిల్లా వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయి సొమ్ము **రూ. 73,14,147.50 (అక్షరాల డబ్బై మూడు లక్షల పద్నాలుగు వేల నూట నలభై ఏడు రూపాయలు మరియు యాభై పైసలు)** మొత్తంను నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా కోరుతూ తేది **26-06-2024న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ ఆస్తిని **17.12.2024 వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీత మరియు ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత మరియు యావన్మంది ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి కెనరా బ్యాంక్ వారికి చెల్లించవలసిన బకాయి **రూ. 73,14,147.50 (డబ్బై మూడు లక్షల పద్నాలుగు వేల నూట నలభై ఏడు రూపాయల యాభై పైసలు)** + వడ్డీ మరియు ఛార్జీలను కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.
సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీత'లు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

**స్థిరాస్తి వివరములు:**
ఏలూరు జిల్లా, గుడివాకలంక గ్రామం, డోర్ నెం.1-78, ఆర్.ఎస్. నెం. 359, ఫ్లాట్ నెం. 22 లోని **మొత్తం 169.4 చ॥గ॥ స్థలంలో అందులో నిర్మించిన గ్రౌండ్ మరియు 1వ అంతస్తు కలిగిన రెసిడెన్షియల్ బిల్డింగ్. హద్దులు: తూర్పు:** జయమంగళ వెంకట స్వామికి సంబంధించిన ఫ్లాట్ నెం. 20 స్థలం, **దక్షిణం:** ముంగర ఇందుమతికి సంబంధించిన ఫ్లాట్ నెం. 21 స్థలం. **పడమర:** ఇదే ఆర్ఎస్ నెంబరులో ఇతరుల స్థలం, **ఉత్తరం:** కొక్కిరాలంక గ్రామంకి వెళ్లే రోడ్డు.
**గమనిక**:** తేది 21.10.2024న తీసుకున్న లాంఛనాత్మక స్వాధీనం మరియు ఋణగ్రహీత & హామీదారులకు రిజిస్టర్డ్ పోస్టు ద్వారా పంపిన మునుపటి కమ్యూనికేషన్ మొత్తం ఉపసంహరించుకోబడినది మరియు రద్దు చేయబడినది.
**గమనిక**:** తేది 30.10.2024న ఆంధ్రజ్యోతి ఏలూరు జిల్లా ఎడిషన్ మరియు ది హిందూ విజయవాడ అవుట్ స్టేషన్ ఎడిషన్లలో ప్రచురించబడిన లాంఛనాత్మక స్వాధీనం నోటీసు ఉపసంహరించుకోబడినది మరియు రద్దు చేయబడినది

తేది: 17-12-2024 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: గుడివాకలంక కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank
గుడివాకలంక బ్రాంచ్
గుడివాకలంక, ఏలూరు మండలం, ఏలూరు జిల్లా-534004. ✆ 8331015663

సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) ప్రకారం కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత: శ్రీ గోవిందు మన్మథ రాజు, తండ్రి: జి. విష్ణు మూర్తి, డి.నెం. 2-6, వియ్యనపేట రోడ్డు, ఆగదాలలంక, భీమడోలు మండలం, ఏలూరు జిల్లా,** వారిని నోటీసులో ఉదహరించబడిన తేది: 31.03.2024 నాటికి బకాయి సొమ్ము **రూ. 7,93,516 (అక్షరాల ఏడు లక్షల తొంభై మూడు వేల ఐదు వందల పదహారు రూపాయలు)** + తేది: 01.04.2024 నుండి వడ్డీ కలిపి మొత్తంను నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా కోరుతూ తేది **28-06-2024న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ ఆస్తిని **17.12.2024 వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీత మరియు ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత మరియు యావన్మంది ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి కెనరా బ్యాంక్ వారికి తేది: 31.03.2024 నాటికి చెల్లించవలసిన బకాయి **రూ. 7,93,516 (అక్షరాల ఏడు లక్షల తొంభై మూడు వేల ఐదు వందల పదహారు రూపాయలు)** + తేది: 01.04.2024 నుండి వడ్డీ మరియు కలిపి మొత్తమునకు లోబడివుంటాయి. సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీత'లు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

**స్థిరాస్తి వివరములు:**
ఏలూరు జిల్లా, భీమడోలు మండలం, ఆగదాలలంక, ఆర్.ఎస్. నెం. 1013/2 లోని **193.6/10 చ॥గ॥ల ఖాళీ స్థలంతో అందులోని ఎసి షీట్ రూఫ్ షెడ్ యావత్తు. హద్దులు: ఉత్తరం:** జయమంగళ సత్యనారాయణ స్థలం, **దక్షిణం:** బాల కనక రత్నం ఇంటి స్థలం, **తూర్పు:** కాలువ, **పడమర:** సైదు వెంకన్న భూమి.
**గమనిక**:** తేది 21.10.2024న తీసుకున్న లాంఛనాత్మక స్వాధీనం మరియు ఋణగ్రహీత & హామీదారులకు రిజిస్టర్డ్ పోస్టు ద్వారా పంపిన మునుపటి కమ్యూనికేషన్ మొత్తం ఉపసంహరించుకోబడినది మరియు రద్దు చేయబడినది.
**గమనిక**:** తేది 30.10.2024న ఆంధ్రజ్యోతి ఏలూరు జిల్లా ఎడిషన్ మరియు ది హిందూ విజయవాడ అవుట్ స్టేషన్ ఎడిషన్లలో ప్రచురించబడిన లాంఛనాత్మక స్వాధీనం నోటీసు ఉపసంహరించుకోబడినది మరియు రద్దు చేయబడినది

తేది: 17-12-2024 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: గుడివాకలంక కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank
గుడివాకలంక బ్రాంచ్
గుడివాకలంక, ఏలూరు మండలం, ఏలూరు జిల్లా-534004. ✆ 8331015663

సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) (ఇకమీదట "చట్టం" గా పిలువబడును) ప్రకారం కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత: శ్రీ బాలె వెంకటరావు, తండ్రి: భాస్కరరావు, డి.నెం 1-140, కలకుర్రు, ఏలూరు మండలం, ఏలూరు జిల్లా-534004** వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయిసొమ్ము **రూ.19,45,126.12 (అక్షరాల పంతొమ్మిది లక్షల నలభై ఐదు వేల నూట ఇరవై ఆరు రూపాయలు మరియు పన్నెండు పైసలు)** మొత్తంను నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా కోరుతూ తేది **31-08-2024న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **16.12.2024 వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీత మరియు యావన్మంది ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత మరియు ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి కెనరా బ్యాంక్ వారికి చెల్లించవలసిన బకాయి **రూ.19,45,126.12 (అక్షరాల పంతొమ్మిది లక్షల నలభై ఐదు వేల నూట ఇరవై ఆరు రూపాయలు మరియు పన్నెండు పైసలు)** మరియు తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలను కలిపి మొత్తమునకు లోబడివుంటాయి. సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీత'లు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

**స్థిరాస్తి వివరములు:**
ఏలూరు జిల్లా, ద్వారకా తిరుమల మండలం, రాళ్లకుంట గ్రామం, ఆర్.ఎస్. నెం. 21, పి ఆర్. నెం. 2/2007, ఫ్లాట్ నెం. 102 లోని **మొత్తం 266.6/9 చ॥గ॥ ఖాళీ స్థలం. హద్దులు:** ఉత్తరం: సైదు వెంకన్నకు అమ్మిన ఫ్లాట్ నెం. 103, దక్షిణం: సైదు వెంకట రాజు గారి ఫ్లాట్ నెం. 101, పడమర: 30 అ॥ వెడల్పు రోడ్డు, తూర్పు: ఫ్లాట్ నెం. 114. **టైటిల్ హోల్డర్: శ్రీ బాలె వెంకటరావు.**
**గమనిక**:** తేది 07.11.2024న తీసుకున్న లాంఛనాత్మక స్వాధీనం మరియు ఋణగ్రహీత & హామీదారులకు రిజిస్టర్డ్ పోస్టు ద్వారా పంపిన మునుపటి కమ్యూనికేషన్ మొత్తం ఉపసంహరించుకోబడినది మరియు రద్దు చేయబడినది.
**గమనిక**:** తేది 12.12.2024న ఆంధ్రజ్యోతి ఏలూరు జిల్లా ఎడిషన్ మరియు ది హిందూ విజయవాడ అవుట్ స్టేషన్ ఎడిషన్లలో ప్రచురించబడిన లాంఛనాత్మక స్వాధీనం నోటీసు ఉపసంహరించుకోబడినది మరియు రద్దు చేయబడినది.

తేది: 16-12-2024 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: గుడివాకలంక కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank
గుడివాకలంక బ్రాంచ్
గుడివాకలంక, ఏలూరు మండలం, ఏలూరు జిల్లా-534004. ✆ 8331015663

సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) (ఇకమీదట "చట్టం" గా పిలువబడును) ప్రకారం కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత: శ్రీ సైదు వెంకన్న, తండ్రి: భద్రాచలం, 1-115, రామాలయం, కలకుర్రు గ్రామం, ఏలూరు మండలం, ఏలూరు జిల్లా** వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయిసొమ్ము **రూ.7,97,415.42 (అక్షరాల ఏడు లక్షల తొంభై ఏడు వేల నాలుగు వందల పదిహేను రూపాయలు మరియు నలభై రెండు పైసలు)** మొత్తంను నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా కోరుతూ తేది **04.07.2024న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **16.12.2024 వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీత మరియు యావన్మంది ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత మరియు ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి కెనరా బ్యాంక్ వారికి చెల్లించవలసిన బకాయి **రూ.7,97,415.42 (అక్షరాల ఏడు లక్షల తొంభై ఏడు వేల నాలుగు వందల పదిహేను రూపాయలు మరియు నలభై రెండు పైసలు)** మరియు తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలను కలిపి మొత్తమునకు లోబడివుంటాయి. సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీత'లు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

**స్థిరాస్తి వివరములు:**
ఏలూరు జిల్లా, ద్వారకాతిరుమల మండలం, రాళ్లకుంట గ్రామం, ఆర్.ఎస్. నెం.21, పిఆర్ నెం. 2/2007, **ఫ్లాట్ నెం. 103 లోని మొత్తం 266.66 చ॥గ॥ ఖాళీ స్థలం. హద్దులు: ఉత్తరం:** ఘంటసాల పెద్దిరాజు గారి ఫ్లాట్ నెం. 104, **దక్షిణం:** బాలె వెంకటరావు ఫ్లాట్ నెం. 102, **పడమర:** ఫ్లాట్ నెం. 115, **తూర్పు:** 30 అ॥ వెడల్పు రోడ్డు. **టైటిల్ హోల్డర్: శ్రీ సైదు వెంకన్న.**
**గమనిక**:** తేది 07.11.2024న తీసుకున్న లాంఛనాత్మక స్వాధీనం మరియు ఋణగ్రహీత & హామీదారులకు రిజిస్టర్డ్ పోస్టు ద్వారా పంపిన మునుపటి కమ్యూనికేషన్ మొత్తం ఉపసంహరించుకోబడినది మరియు రద్దు చేయబడినది.
**గమనిక**:** తేది 12.12.2024న ఆంధ్రజ్యోతి ఏలూరు జిల్లా ఎడిషన్ మరియు ది హిందూ విజయవాడ అవుట్ స్టేషన్ ఎడిషన్లలో ప్రచురించబడిన లాంఛనాత్మక స్వాధీనం నోటీసు ఉపసంహరించుకోబడినది మరియు రద్దు చేయబడినది.

తేది: 16-12-2024 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: గుడివాకలంక కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank
గుడివాకలంక బ్రాంచ్
గుడివాకలంక, ఏలూరు మండలం, ఏలూరు జిల్లా-534004. ✆ 8331015663

సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) (ఇకమీదట "చట్టం" గా పిలువబడును) ప్రకారం కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత: శ్రీ ఘంటసాల సోను కుమార్, తండ్రి: వెంకన్న బాబు, 1-78, మెయిన్ రోడ్డు, గుడివాకలంక, ఏలూరు జిల్లా** వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయిసొమ్ము తేది **31.03.2024 నాటికి రూ.41,65,211.59 (అక్షరాల నలభై ఒక్క లక్షల అరవై ఐదు వేల రెండు వందల పదకొండు రూపాయలు మరియు యాభై తొమ్మిది పైసలు)** మరియు తేది **01.04.2024** నుండి వర్తించు వడ్డీ కలిపి మొత్తంను నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా కోరుతూ తేది **24-06-2024న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **16.12.2024 వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీత మరియు యావన్మంది ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత మరియు ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి కెనరా బ్యాంక్ వారికి చెల్లించవలసిన బకాయి తేది **31.03.2024 నాటికి రూ.41,65,211.59 (అక్షరాల నలభై ఒక్క లక్షల అరవై ఐదు వేల రెండు వందల పదకొండు రూపాయలు మరియు యాభై తొమ్మిది పైసలు)** మరియు తేది **01.04.2024** నుండి వర్తించు వడ్డీ కలిపి మొత్తమునకు లోబడివుంటాయి. సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీత'లు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

**స్థిరాస్తి వివరములు:**
**ఆస్తి నెం-1:** ఏలూరు జిల్లా, కామవరపు కోట, ఆర్.ఎస్.నెం.798/2, ఎల్.పి. నెం. 48/2013R, "సౌభాగ్య వింటేజ్" లే-అవుట్‌లో **ఫ్లాట్ నెం. 521 లోని 533.33 చ॥గ॥ల ఖాళీ స్థలం. హద్దులు:** ఉత్తరం: 40 అ॥ రోడ్డు, దక్షిణం: ఫ్లాట్ నెం. 522, పడమర: 33 అ॥ వెడల్పు రోడ్డు, తూర్పు: ఫ్లాట్ నెం. 520. **టైటిల్ హోల్డర్: శ్రీ ఘంటసాల సోను కుమార్.**
**ఆస్తి నెం-2:** ఏలూరు జిల్లా, కామవరపు కోట, ఎల్.పి. నెం. 48/2013R, "సౌభాగ్య వింటేజ్" లే-అవుట్‌లో **ఫ్లాట్ నెం. 522 లోని 533.33 చ॥గ॥ల ఖాళీ స్థలం. హద్దులు:** ఉత్తరం: ఫ్లాట్ నెం. 521, దక్షిణం: 33 అ॥ వెడల్పు రోడ్డు, తూర్పు: 33 అ॥ వెడల్పు రోడ్డు, పడమర: ఫ్లాట్ నెం. 523. **టైటిల్ హోల్డర్: శ్రీ ఘంటసాల సోను కుమార్.**
**గమనిక**:** తేది 07.11.2024న తీసుకున్న లాంఛనాత్మక స్వాధీనం మరియు ఋణగ్రహీత & హామీదారులకు రిజిస్టర్డ్ పోస్టు ద్వారా పంపిన మునుపటి కమ్యూనికేషన్ మొత్తం ఉపసంహరించుకోబడినది మరియు రద్దు చేయబడినది.
**గమనిక**:** తేది 12.12.2024న ఆంధ్రజ్యోతి ఏలూరు జిల్లా ఎడిషన్ మరియు ది హిందూ విజయవాడ అవుట్ స్టేషన్ ఎడిషన్లలో ప్రచురించబడిన లాంఛనాత్మక స్వాధీనం నోటీసు ఉపసంహరించుకోబడినది మరియు రద్దు చేయబడినది

తేది: 16-12-2024 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: గుడివాకలంక కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank
గుడివాకలంక బ్రాంచ్
గుడివాకలంక, ఏలూరు మండలం, ఏలూరు జిల్లా-534004. ✆ 8331015663

సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) ప్రకారం కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత: (1) శ్రీమతి పెన్మత్స వరలక్ష్మి(ఋణగ్రహీత), భర్త:** పెన్మత్స గోపాల కృష్ణంరాజు, చెట్టున్నపాడు గ్రామం, భీమడోలు మండలం, ఏలూరు జిల్లా. **(2) పెన్మత్స సుబ్బరాజు (సహ-ఋణగ్రహీత), తండ్రి: పెన్మత్స గోపాల కృష్ణంరాజు,** చెట్టున్నపాడు గ్రామం, భీమడోలు మండలం, ఏలూరు జిల్లా వారిని నోటీసులో ఉదహరించబడిన తేది: 31.03.2024 నాటికి బకాయి సొమ్ము **రూ. 33,62,986 (అక్షరాల ముప్పై మూడు లక్షల అరవై రెండు వేల తొమ్మిది వందల ఎనభై ఆరు రూపాయలు)** + తేది: 01.04.2024 నుండి వడ్డీ మరియు కలిపి మొత్తంను నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా కోరుతూ తేది **29-06-2024న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ ఆస్తిని **17-12-2024 వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీత మరియు ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత మరియు యావన్మంది ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి కెనరా బ్యాంక్ వారికి చెల్లించవలసిన బకాయి తేది: 31.03.2024 నాటికి బకాయి సొమ్ము **రూ. 33,62,986 (అక్షరాల ముప్పై మూడు లక్షల అరవై రెండు వేల తొమ్మిది వందల ఎనభై ఆరు రూపాయలు)** + తేది: 01.04.2024 నుండి వడ్డీ మరియు కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.
సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీత'లు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

**స్థిరాస్తి వివరములు:**
**ఆస్తి నెం-1:** ఏలూరు జిల్లా, భీమడోలు మండలం, చెట్టున్నపాడు పంచాయితీ, పాత సర్వే నెం.249/2, కొత్త సర్వే నెం. 249/2C లోని **145.2 చ॥గ॥ల ఖాళీ స్థలం. హద్దులు:** ఉత్తరం: కొనుగోలుదారుని స్థలం, దక్షిణం: ఇరిగేషన్ కాలువ, తూర్పు: ఇరిగేషన్ కాలువ, పడమర: ఆగడాల్లంక రోడ్డు.
**ఆస్తి నెం-2:** ఏలూరు జిల్లా, భీమడోలు మండలం, చెట్టున్నపాడు పంచాయితీ, పాత సర్వే నెం.249/2, కొత్త సర్వే నెం. 249/2C లోని **మొత్తం 1161.6 చ॥గ॥ల స్థలం మరియు అందులోని రెసిడెన్షియల్ బిల్డింగ్. హద్దులు:** ఉత్తరం: ఇందుకూరి సోమేశ్వరరాజు స్థలం, దక్షిణం: ఎ-షెడ్యూల్ ఆస్తి ఖాళీ స్థలం, తూరు: ఇరిగేషన్ కాలువ, పడమర: ఆగడాల్లంక కాలువ.
**గమనిక**:** తేది 21.10.2024న తీసుకున్న లాంఛనాత్మక స్వాధీనం మరియు ఋణగ్రహీత & హామీదారులకు రిజిస్టర్డ్ పోస్టు ద్వారా పంపిన మునుపటి కమ్యూనికేషన్ మొత్తం ఉపసంహరించుకోబడినది మరియు రద్దు చేయబడినది.
**గమనిక**:** తేది 30.10.2024న ఆంధ్రజ్యోతి ఏలూరు జిల్లా ఎడిషన్ మరియు ది హిందూ విజయవాడ అవుట్ స్టేషన్ ఎడిషన్లలో ప్రచురించబడిన లాంఛనాత్మక స్వాధీనం నోటీసు ఉపసంహరించుకోబడినది మరియు రద్దు చేయబడినది

తేది: 17-12-2024 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: గుడివాకలంక కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank
గుడివాకలంక బ్రాంచ్
గుడివాకలంక, ఏలూరు మండలం, ఏలూరు జిల్లా-534004. ✆ 8331015663

సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) (ఇకమీదట "చట్టం" గా పిలువబడును) ప్రకారం కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత: శ్రీ మోరు నాగేంద్రబాబు, తండ్రి: మోరు కొండలరావు,** డి.నెం 2-77, పైడిచింతపాడు, ఏలూరు మండలం, ఏలూరు జిల్లా మరియు **హామీదారులు: శ్రీ మోరు కొండలరావు, తండ్రి: మోరు తిరుపతయ్య,** డి.నెం 2-77, పైడిచింతపాడు, ఏలూరు మండలం, ఏలూరు జిల్లా, **శ్రీ మోరు శ్రీమన్నారాయణ, తండ్రి: మోరు తిరుపతయ్య,** డి.నెం 2-77, పైడిచింతపాడు, ఏలూరు మండలం, ఏలూరు జిల్లా వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయిసొమ్ము **రూ. 19,45,126.12 (పంతొమ్మిది లక్షల నలభై ఐదు వేల నూట ఇరవై ఆరు రూపాయలు మరియు పన్నెండు పైసలు)** మొత్తంను నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా కోరుతూ తేది **04.07.2024న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **16.12.2024 వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీత మరియు యావన్మంది ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత మరియు ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి కెనరా బ్యాంక్ వారికి చెల్లించవలసిన బకాయి **రూ. 19,45,126.12 (పంతొమ్మిది లక్షల నలభై ఐదు వేల నూట ఇరవై ఆరు రూపాయలు మరియు పన్నెండు పైసలు)** మరియు తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలను కలిపి మొత్తమునకు లోబడివుంటాయి. సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీత'లు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

**స్థిరాస్తి వివరములు:**
**ఆస్తి నెం-1:** ఏలూరు జిల్లా, కామవరపు కోట, ఆర్.ఎస్.నెం.798/2, ఎల్.పి. నెం. 48/2013R, 'సౌభాగ్య వింటేజ్' లే-అవుట్‌లో **ఫ్లాట్ నెం. 374 లోని 266.66 చ॥గ॥ల ఖాళీ స్థలం. హద్దులు:** ఉత్తరం: ఫ్లాట్ నెం. 375, దక్షిణం: ఫ్లాట్ నెం. 373, తూర్పు: 33 అ॥ వెడల్పు రోడ్డు, పడమర: ఫ్లాట్ నెం. 377. **టైటిల్ హోల్డర్: శ్రీ మోరు కొండలరావు.**
**ఆస్తి నెం-2:** ఏలూరు జిల్లా, కామవరపు కోట, ఆర్.ఎస్. నెం.798/2, ఎల్.పి. నెం. 48/2013R, "సౌభాగ్య వింటేజ్" లే-అవుట్‌లో **ఫ్లాట్ నెం. 373 లోని 266.66 చ॥గ॥ల ఖాళీ స్థలం. హద్దులు:** ఉత్తరం: ఫ్లాట్ నెం. 374, దక్షిణం: ఫ్లాట్ నెం. 372, తూర్పు: 33 అ॥ వెడల్పు రోడ్డు, పడమర: ఫ్లాట్ నెం. 378. **టైటిల్ హోల్డర్: శ్రీ మోరు శ్రీమన్నారాయణ.**
**గమనిక**:** తేది 07.11.2024న తీసుకున్న లాంఛనాత్మక స్వాధీనం మరియు ఋణగ్రహీత & హామీదారులకు రిజిస్టర్డ్ పోస్టు ద్వారా పంపిన మునుపటి కమ్యూనికేషన్ మొత్తం ఉపసంహరించుకోబడినది మరియు రద్దు చేయబడినది.
**గమనిక**:** తేది 12.12.2024న ఆంధ్రజ్యోతి ఏలూరు జిల్లా ఎడిషన్ మరియు ది హిందూ విజయవాడ అవుట్ స్టేషన్ ఎడిషన్లలో ప్రచురించబడిన లాంఛనాత్మక స్వాధీనం నోటీసు ఉపసంహరించుకోబడినది మరియు రద్దు చేయబడినది

తేది: 16-12-2024 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: గుడివాకలంక కెనరా బ్యాంక్

వార్త

పరిపూర్ణమైన మనసుతో కలిసి పని చేయాలన్నదే జీవితం సూచించే అంశం. మనస్సు ఏకాగ్రతతో పని చేసినప్పుడే, ఏకైక లక్ష్యం పట్ల నమో లగ్నత సిద్ధిస్తుంది.

న-విలియం జేమ్స్

# పౌష్టికాహార లోపం !


స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఎన్ని పథకాలు ప్రవేశపెట్టినా, మరెన్ని లక్షలకోట్ల రూపాయలు వెచ్చించినా, వెచ్చిస్తున్నా ప్రజలను పౌష్టికాహార లోపం నుండి గట్టెక్కించలేకపోతున్నారు. ఇప్పటికీ దేశంలో కోట్లాది మంది పౌష్టికాహార లోపంతో రకరకాల సమస్యలతో ప్రధానంగా అనారోగ్యాలతో సతమతమవుతున్నారు. శరీరానికి బలాన్ని ఇచ్చేది ఆహారమే. మెదడు చురుగ్గా ఉండాలన్నా, పనిపాటల్లో ఉత్సాహంగా పాల్గొనాలన్నా తిండిలో పోషక పదార్థాలు అవసరం మేరకు ఉండాల్సిందే. పప్పుదినుసులు, కూరగాయలు, చిరుధాన్యాలు, పాలు, పెరుగు, పండ్లు, గుడ్లు, తదితరవన్నీ తగినన్ని పాళ్లలో తీసుకుంటేనే ఆరోగ్యంగా ఉంటారు. అదే వ్యక్తికి, తద్వారా దేశానికి మహాభాగ్యమవుతుంది. కానీ భారత్‌లో ఎంత మందికి సమతుల ఆహారం కోసం వెచ్చించగల ఆర్థిక స్తోమత ఉందనేదే ప్రశ్న. ఆరోగ్యవంతమైన, బలమైన ఉత్పాదకశక్తి కలిగిన మానవ వనరులు దేశ ప్రగతికి అత్యంత కీలకం. ఆరోగ్యదాయక జీవనాన్ని గడిపేందుకు అవసరమైన పోషక విలువలు కలిగిన తిండిగింజలను అన్ని కాలాల్లో అందుబాటులో ఉంచడమే ఆహార భద్రత అని ఐక్యరాజ్యసమితి ఆహార వ్యవసాయ సంస్థ (ఎఫ్ఎఓ) నిర్వచించింది. ప్రపంచ జనాభాలో సుమారు నలభైరెండు శాతానికి ఆరోగ్యవంతమైన ఆహారాన్ని కొనుగోలు చేసేంత ఆర్థిక స్తోమత లేదని ఆ సంస్థ వెల్లడించింది. ఆందోళన కలిగించే విధంగా భారత్‌లో దాదాపు డెబ్బైనాలుగు శాతం మందికిపైగా ఆరోగ్యకరమైన ఆహారాన్ని పొందలేకపోతున్నారు. పదహారు శాతం ప్రజలు పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నట్లు కూడా ఆ నివేదిక వెల్లడించింది. ఎఫ్ఎఓ ఆహార భద్రత పోషణ2023 నివేదిక ఎన్నో ఇలాంటి చేదు నిజాలను వెలుగులోకి తీసుకువచ్చింది. అందుకోసం దేశవ్యాప్తంగా కొత్త పథకాలు ప్రవేశపెట్టకపోతేపోయారు. ఉన్న పథకాలు ఏ మేరకు అమలు చేస్తున్నారో అర్హులైనవారిలో ఎంత మందికి అవి అందుతున్నాయో అధ్యయనం చేయడమే కాదు పటిష్టమైన పర్యవేక్షణ కూడా అవసరం ఉంది. పర్యవేక్షణాలోపం కారణంగా తల్లి,బిడ్డకు అందాల్సిన పౌష్టికాహారం పక్కదారిపడుతున్న విషయం ఎన్నోసార్లు వెలుగు చూసింది. కానీ వాటిపై గట్టి చర్యలు తీసులేకపోవడంతో మళ్లీ మళ్లీ పునరావృతం అవుతున్నాయి. పజారోగ్యంపై పంజావిసురుతున్న వ్యాధుల్లో యాభైనాలుగు శాతానికి పైగా పోషకాహార లోపం వల్లనే తలెత్తుతున్నాయని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ నిపుణులు పేర్కొంటున్నారు. సమతుల ఆహారానికి దూరమైన చిన్నారులు బరువు, ఎదుగుదల, సమస్యలను ఎదుర్కొంటున్నారు. మెదడులో చురుకుదనం తగ్గిపోయి చదువుల్లో వెనుకబడిపోతున్నారు. రోగనిరోధక శక్తి తగ్గి అనేక వ్యాధులకు లోనవుతున్నారు. అయితే దేశంలో పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారు. దేశ వ్యాప్తంగా లక్షలాది మంది ఉద్యోగులు నిరంతరం కృషి చేస్తున్నారు. 1975లోనే ఆరేళ్లలోపు పిల్లలు, తల్లులకు పౌష్టికాహారాన్ని అందించేందుకు కేంద్ర ప్రభుత్వం సమీకృత శిశు అభివృద్ధి పథకాన్ని (ఐసిడీఎ) ప్రవేశపెట్టింది. ప్రధానమంత్రి మాతృవందన యోజన,పాఠశాలల్లోమధ్యాహ్నభోజనం తదితర ఎన్నో కార్యక్రమాలు దశాబ్దాల తరబడి కొనసాగుతున్నాయి. పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు పిల్లలకు కోడిగుడ్లు కూడా అందిస్తు న్నారు. అయినా భారత్‌లో పోషకాహార లోపం కోట్లాది మందిని పట్టిపీడిస్తున్నది. 2022లో ఆకలి సూచీలో భారత్ 121 దేశాల్లో 107వస్థానంలో ఉంది. ఈ పౌష్టికాహార లోపం కారణంగా ఆరోగ్యపరంగా ముఖ్యంగా మహిళల్లో చిన్నారుల్లో అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. జార్ఖండ్, మహారాష్ట్ర, అసోం, గుజరాత్, తదితర రాష్ట్రాల్లో ఈ సమస్య అధికంగా ఉన్నట్లు గుర్తించారు. ఇంకో వైపు పదిహేనేళ్ల బాలికల నుండి యాభైయేళ్ల వయసు ఉన్న మహిళల్లో దాదాపు యాభైఏడు శాతం రక్తహీనతతో బాధపడుతున్నారు. ఎనభైశాతానికిపైగా సూక్ష్మపోషకాల కొరతను ఎదుర్కొంటున్నట్లు అంతర్జాతీయ అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా బియ్యాన్ని అందించే కార్యక్రమం కొనసాగిస్తున్నారు. 2030నాటికి పిల్లల్లో తీవ్రమైన పౌష్టికాహార లోపాన్ని నియంత్రించేందుకు దాదాపు మూడున్నరవేల కోట్ల రూపాయల వ్యయంతో ఒక ప్రత్యేక పథకాన్ని తీసుకురావాలని ఒడిశా ప్రభుత్వం నిర్ణయించింది. మరికొన్ని రాష్ట్రాలు కూడా ఆ కోణంలో ఆలోచించి పథకాలు ప్రవేశపెడుతున్నాయి. ఉద్దేశాలు,పథకాలు అన్నీ సక్రమంగానే ఉన్నా ఆచరణకు వచ్చేసరికి చాలా వరకు కాగితాలకే పరిమితమవుతున్నాయి. దళారుల ప్రమేయం పెరిగిపోతున్నది. వాస్తవంగా చూసినా భారత్‌లో ఆహార ధాన్యాల ఉత్పత్తులకు కొరత లేదు. రికార్డు స్థాయిలో దిగుబడులు వస్తున్నాయి. అయినా అందరికి రెండుపూటలా ఆకలి తీర్చేందుకు తిండిగింజలు అందించలేకపోతున్నారు. మరొకపక్క పాఠశాలల్లో పారిశుధ్య సౌకర్యం లాంటివి లేకపోవడం వల్ల అంటువ్యాధులకు కేంద్రాలుగా మారుతున్నాయి. ఇక సమగ్ర శిశు అభివృద్ధి కింద మాతాశిశు సంరక్షణ కోసం పౌష్టికాహారాన్ని అందించే అంగన్‌వాడీలు లక్ష్యానికి దూరంగా ఉన్నాయని ఏనాటి నుంచో 'కాగ్'హెచ్చరిస్తూనే ఉన్నది. ఇది పాలకులకు తెలియంది కూడా కాదు. ఇలాంటి పరిస్థితుల్లో కొత్త పథకాల గురించి ఆలోచించకపోయినా ప్రస్తుతం ఉన్న పథకాల్లోని లోపాలను సవరించి పర్యవేక్షణను మరింత పెంచితే కొంతమేరకైనా లక్ష్యాన్ని చేరుకోగలుగుతాం.

శారీరక సౌందర్యం ఎంత ఉన్నా హృదయ సౌందర్యం లేకపోతే అదంతా వ్యర్థమే.



వివేకానందుడు

ఏ పని అయినా తరచూ చేస్తూంటేనే ఒక అలవాటుగా మారుతుంది. ఆ అలవాటును కొనసాగిస్తే మనసులో పాతుకుపోతుంది.



ఎడ్వర్డ్

# ఇండియా కూటమి భవితవ్యం?

**దీదీ లాంటి ఫైర్ బ్రాండ్‌కి లేదా కూటమిని సమన్వయంతో ముందుకు నడిపే ఒక బలమైన నేతకి నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తే బిజెపిని సంఘటితంగా బలంగా ఎదుర్కోగలుగుతారు. మహారాష్ట్రలో ఇప్పటికే మహా వికాస్ ఆఘాడీ కూటమి నుండి సమాజ్‌వాది పార్టీ తప్పుకుంది. ఢిల్లీ శాసనసభ ఎన్నికలలో ఒంటరిగా పోటీ చేస్తామని ఆప్ ప్రకటించింది. ఇక బీహార్‌లో ఆర్‌జెడి నిర్ణయం ఎలా ఉంటుందనే సందేహాల నడుమ భవిష్యత్తులో ఇండియా కూటమిలో బీటలు ఏర్పడకుండా ఉండాలంటే కాంగ్రెస్ పార్టీ రాజకీయంగా వ్యూహాత్మక నిర్ణయం తీసుకోవాలి. కాబట్టి భవిష్యత్తులో బలహీన కాంగ్రెస్ ఒంటరిగా బిజెపిని ఓడించే అవకాశాలు లేవు కాబట్టికాంగ్రెస్ ముందున్న ఏకైక ప్రత్యామ్నాయం తాను బలపడుతూ ఇండియా కూటమిని బలోపేతం చేస్తూ భారతీయ జనతా పార్టీని కేంద్రంలో అధికారానికి దూరం చేయటం.**



డాక్టర్ తిరుణహరి శేషు

రెండువేల పధ్నాలుగు సంవత్సరం తరువాత భారత దేశ రాజకీయాలలో బిజెపి ఒక బలమైన పార్టీగా ఎదగటమే కాదు ఎన్నికలలో తిరుగులేని విజయాలను కూడా సాధిస్తుంది కాబట్టి 18వ లోక్ సభ ఎన్నికలకు ముందు బలమైన భారతీయ జనతాపార్టీని ఎదుర్కోవటానికి2023 లో జనతాదళ్ (యు) నేత బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ చొరవతో 28 పార్టీలతో ఇండియా కూటమి (ఇండియన్ నేషనల్ దెవలప్‌మెంటల్ ఇన్‌క్లూజివ్‌అలయన్స్) ఏర్పాటైంది. దేశంలో ఆయా రాష్ట్రాలలో అధికారంలో ఉన్న ప్రాంతీయ పార్టీలు, బలమైన పార్టీలు, కాంగ్రెస్ పార్టీతో జతకట్టి కూటమిగా ఏర్పడటంతో బిజెపికి జాతీయ స్థాయిలో ఒక బలమైన రాజకీయ ప్రత్యామ్నాయం ఏర్పడిందనే భావన కలిగింది. ఇండియా కూటమికి కాంగ్రెస్‌పార్టీజాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే నాయకత్వ బాధ్యతలు చేపట్టిన తర్వాతకూటమి ఏర్పాటుకు చొరవచూపిన నితీష్‌కుమార్ కూటమి నుండి బయటకి వెళ్లిపోవటం కూటమికి ఆదిలోనే హంసపాదు ఎదురైంది. కానీ 18వ లోక్‌సభ ఎన్నికలలో ఇండియా కూటమిలోని పార్టీలు 230కి పైగా లోక్‌సభ స్థానాలలో గెలిచి ఒకరకంగా అంచనాలకు మించిన విజయాలనే సాధించిందని చెప్పాలి. బెంగాల్, బీహార్, ఢిల్లీ లాంటి రాష్ట్రాలలో కూటమిలోని పార్టీలు సమన్వయంతో పనిచేసి ఉంటే మరింత మెరుగైన ఫలితాలు సాధించేవారు. కానీ లోక్‌సభ ఎన్నికలలో సాధించిన మంచి విజయాల పరంపరని ఇండియా కూటమి ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ వివిధ రాష్ట్రాలలో జరిగిన శాసనసభ ఎన్నికలలో కొనసాగించలేకపోవటం వలన ఇండియా కూటమిలో లుకలుకలు ప్రారంభమై దాని భవితవ్యం ఏమిటనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. 18వ లోక్‌సభ ఎన్నికల ఫలితాలలో వచ్చిన అనుకూలతను కొనసాగించటంలో ఇండియా కూటమి వైఫల్యం చెందింది. లోక్‌సభ ఎన్నికల తర్వాత జరిగిన హర్యానా, కాశ్మీర్, మహారాష్ట్ర జార్ఖండ్ రాష్ట్రాల శాసనసభ ఎన్నికలలో రెండు కూటములు చెరి ఒక రెండు రాష్ట్రాలలో గెలిచినా కీలక రాష్ట్రాలైన హర్యానా, మహారాష్ట్రలో ఎన్‌డిఎ గెలుపుముందు కాశ్మీర్, జార్ఖండ్ రాష్ట్రాలలో ఇండియా కూటమి గెలుపు తేలిపోయింది. కాశ్మీర్‌లో గెలుపుకి నేషనల్ కాన్ఫరెన్స్ జార్ఖండ్‌లో గెలుపుకి జార్ఖండ్ ముక్తి మోర్చా పార్టీలు నేతృత్వం వహించాయి. ఈ రెండు రాష్ట్రాల గెలుపులో కాంగ్రెస్ పాత్ర, భాగస్వామ్యం నామ మాత్రమే. మిత్రపక్షం ఆమ్ ఆద్మీపార్టీని విస్మరించి హర్యానాలో కాంగ్రెస్ ఓటమిస్వయం కృతాపరాధమైతే, మహారాష్ట్రలో మహా వికాస్ అఘాడిని సమన్వయంతో నడిపించడంలో కాంగ్రెస్ పార్టీ వైఫల్యం స్పష్టంగా కనిపించిన నేపథ్యంలో కూటమిలోని పార్టీలకి కాంగ్రెస్ పార్టీ నాయకత్వంపై అసంతృప్తి వ్యక్తమవుతుంది. ఈ నాలుగు రాష్ట్రాల శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎక్కడా తన మార్కు ప్రభావాన్ని చూపించలేకపోయింది. ముఖ్యంగా మహారాష్ట్ర, హర్యానా ఎన్నికలలో బిజెపికి తిరుగులేదని మరొకసారి రుజువైతే కాంగ్రెస్‌ని రాజకీయంగా మరింత దెబ్బతీసాయనే చెప్పాలి. కాంగ్రెస్ నాయకత్వంలో బిజెపిని ఎదుర్కోలేమనే అభిప్రాయం ఇండియా కూటమిలోని పార్టీలకి కలుగుతున్న నేపథ్యంలో ఇండియా కూటమికి నాయకత్వం వహించటానికి సిద్ధంగా ఉన్నానని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రకటనతో కూటమిలో లుకలుకలు బయటపడ్డాయి.నాయకత్వ బాధ్యతలనుండి తప్పుకోవాలని కూటమిలోని పార్టీలు కాంగ్రెస్‌ని బలంగా డిమాండ్ చేస్తాయా నాయకత్వ బాధ్యతల నుండి తప్పుకోటానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధపడుతుందా అనేది ఇండియా కూటమి భవితవ్యాన్ని తేల్చబోతుంది. కాంగ్రెస్‌తోనే సమస్య ఇండియా కూటమికి నాయకత్వం వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ కూటమిని సమన్వయంతో ముందుకు నడిపించటంలోనూ, ఎన్నికలను ఎదుర్కొనే బలమైన వ్యూహాలను రూపొందించటంలో వైఫల్యం చెందుతుందనే అభిప్రాయం కలుగుతుంది.



కూటమిలో పెద్ద పార్టీగా ఉండటమే నాయకత్వానికి తన అర్హతగా కాంగ్రెస్ పార్టీ భావిస్తుంది. కానీ కాంగ్రెస్ తాను బలపడుతూ కూటమిలోని భాగస్వామ్య పార్టీలకు అదనపు బలంగా మారితేనే బిజెపిని ఎదుర్కొని రాజకీయంగా బలమైన ప్రత్యామ్నాయంగా ఎదగగలుగుతుంది. గెలుపు అవకాశాలు ఉన్న మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, హర్యానాలో కాంగ్రెస్ గెలుపు ముందు చతికిలపడటం రాజస్థాన్‌లో అధికారాన్ని కోల్పోవడం, మహారాష్ట్రలో దారుణ పరాజయం పాలు కావటం కాంగ్రెస్ బలహీనతకు అద్దం పడుతుంటే మరొకవైపు ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాదీ పార్టీ నేత అఖిలేష్ యాదవ్, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, డిఎంకె నాయకుడు తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ వారి రాష్ట్రాలలో బిజెపికి ఎదురొడ్డి నిలిచి మంచి విజయాలను సాధిస్తున్నారు. కూటమిలో ఎదురవుతున్న సమస్యలకు కాంగ్రెస్ పార్టీ మూల కారణంగా మారుతుంది. కాంగ్రెస్ బలహీనత కూటమిపై ప్రతికూల ప్రభావం చూపెడుతుంది. కాబట్టి కాంగ్రెస్ మధ్యప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, ఛత్తీస్గఢ్, తెలంగాణ, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్,అస్సాం,హర్యానా రాష్ట్రాలలో బలంగా ఎదగాలి. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలైన కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్‌లలో 49లోక్‌సభ స్థానాలు ఉంటే కాంగ్రెస్ గెలిచింది కేవలం 18 లోక్‌సభ స్థానాలలో మాత్రమే. గత బీహార్ శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ బలహీనత ఆర్‌జెడి ని అధికారానికి దూరం చేసింది. కాబట్టి కాంగ్రెస్ నాయకత్వం, వ్యూహకర్తలు జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే కాంగ్రెస్ బలోపేతంపై,లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలలోకి తీసుకపోవటంపై దృష్టి పెడితే కాంగ్రెస్ బలపడే అవకాశం ఉంటుంది.కాంగ్రెస్ ముందుగా తన ఇంటిని చక్కదిద్దుకునే క్రమంలో ఇండియా కూటమి నాయకత్వ బాధ్యతలు నుండి తప్పుకొని కూటమిలోబలమైన నేతలుగాముద్రపడ్డ మమతా బెనర్జీ, అఖిలేష్ యాదవ్, స్టాలిన్ లాంటి వారికి నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తే జాతీయ రాజకీయాలలో బిజెపికి ఇండియా కూటమి బలమైన ప్రత్యామ్నాయంగా నిలబడే అవకాశంఉంటుంది.ఇండియా కూటమికి కాంగ్రెస్ పార్టీ నాయకత్వం వహిస్తుంటే కూటమి మరింత బలహీనపడే అవకాశం లేకపోలేదు. కాబట్టి నాయకత్వ బాధ్యతలు నుండి కాంగ్రెస్ తప్పుకొని మరొక పార్టీకి అవకాశం ఇస్తే ఏ కూటమిలో లేని తటస్థ పార్టీలైన వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ, బిజెడి బిఆర్ఎస్, ఎంఐఎం లాంటి పార్టీలు కూడా కూటమిలో చేరే అవకాశాలు లేకపోలేదు.ఇండియా కూటమికి నాయకత్వం వహించడానికి సిద్ధంగా ఉన్నానని దీదిప్రకటించారు. అఖిలేష్ యాదవ్, శరత్ పవార్, లాలూ ప్రసాద్ యాదవ్ లాంటి వారు కూడా ఇండియా కూటమికి దీది నాయకత్వం వహిస్తే బాగుంటుందనే అభిప్రాయం వ్యక్తం చేశారు. అనూహ్యంగా వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత విజయసాయిరెడ్డి కూడా ఇండియా కూటమికి మమతా బెనర్జీ నాయకత్వం వహిస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. దీదీ దేశంలో ఏకైక మహిళా ముఖ్యమంత్రి మాత్రమే కాదు 2019 లోక్ సభ ఎన్నికలలో పశ్చిమబెంగాల్ లో బిజెపి 18 లోక్ సభ స్థానాలు గెలిచిన తర్వాత బెంగాల్‌ని చెజిక్కించుకోటానికి బిజెపి ఒకరకంగా బెంగాల్‌పై రాజకీయంగా దండయాత్ర చేస్తుందనే చెప్పాలి కానీ దీది బిజెపినిసమర్థవంతంగా ఎదుర్కొంటూ శాసనసభ ఎన్నికలలోనూ లోక్‌సభ ఎన్నికలలోనూ బిజెపిపై పైచేయి సాధించి బిజెపిని బలంగా ఒంటరిగా ఎదుర్కొంటున్న నాయకురాలుగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఇటీవల బెంగాల్‌లో జరిగిన ఆరు శాసనసభ స్థానాల ఉప ఎన్నికలలో కూడా ఒక్కస్థానంలో కూడా బిజెపిని గెలవనీయకుండా దీది తన సత్తా చాటారు. కాబట్టి దీదీ లాంటి ఫైర్ బ్రాండ్‌కి లేదా కూటమిని సమన్వయంతో ముందుకు నడిపే ఒక బలమైన నేతకి నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తే బిజెపిని సంఘటితంగా బలంగాఎదుర్కోగలుగుతారు. మహారాష్ట్రలో ఇప్పటికే మహా వికాస్ ఆఘాడీ కూటమి నుండి సమాజ్‌వాది పార్టీ తప్పుకుంది. ఢిల్లీ శాసనసభ ఎన్నికలలో ఒంటరిగా పోటీ చేస్తామని ఆప్ ప్రకటించింది. ఇక బీహార్‌లో ఆర్‌జెడి నిర్ణయం ఎలా ఉంటుందనే సందేహాల నడుమ భవిష్యత్తులో ఇండియా కూటమిలో బీటలు ఏర్పడకుండా ఉండాలంటే కాంగ్రెస్ పార్టీ రాజకీయంగా వ్యూహాత్మక నిర్ణయం తీసుకోవాలి. కాబట్టి భవిష్యత్తులో బలహీన కాంగ్రెస్ ఒంటరిగా బిజెపిని ఓడించే అవకాశాలు లేవు కాబట్టికాంగ్రెస్ ముందున్న ఏకైక ప్రత్యామ్నాయం తాను బలపడుతూ ఇండియా కూటమిని బలోపేతం చేస్తూ భారతీయ జనతా పార్టీని కేంద్రంలో అధికారానికి దూరం చేయటం. ●

# ప్రజావాక్కు



### ప్రజల సమస్యలు పట్టించుకోండి

గ్రామాలలో పంచాయతీ ఎన్నికల అలజడి మొదలైనది. గతంలో పెట్టుబడి పెట్టిన సర్పంచ్‌లు లబోదిబో అంటూ పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వం ముందు నిరసన వ్యక్త పరుస్తున్నారు. గ్రామలలో ఎక్కడి సమస్య లు అక్కడనే ఉన్నవి. కొన్ని పంచాయతీలు కార్పొరేషన్ కల్పలని మంత్రివర్యులు కలెక్టరు నివేదిక ఇచ్చినారు. పంచాయతీ ఓటరు లిస్టు పరిశీలనా సవరణ వివరణ జరుగుతుంది, బడబాబులుపంచాయతీలో కలపోదని, బీదవాళ్లు, మధ్య తరుగతి వాళ్ల యధారాజా తథా ప్రజా అన్నచ్చందంగా ఉన్నారు.అట్లాగే ఎప్పుడు ఏవార్త ఎట్లావస్తదో అని ఎదురు చూస్తున్నారు.అట్లానే గ్రామాలలో స్ట్రీట్ లైట్స్ వేలగటం లేదు,రోడ్ మధ్యలోని లైట్లు కూడా వెల్గటం లెవ్వు,ఎక్కడి చెత్త అక్కడనే ఉన్నది. దోమలు, కుక్కలు, కోతుల బెడదా పెరిగింది.ప్రజలు పౌరులు ఆలోచనలో ఉన్నారు. ముందు ప్రజల సమస్యలు తీర్చండి.

-సింగు లక్ష్మీనారాయణ, కొత్తపల్లి, కరీంనగర్

### ప్రభుత్వ ఆస్పత్రులకై కృషి జరగాలి

భారత ప్రధాని దృష్టిలో గతకాంగ్రెసుపాలనంతా రాజ్యాంగ దుర్వినియోగమైపోయిందనిమాటిమాటికి విలపించడం పరిపాటైపోయింది. పరిపాలనలో ఏ రాజకీయ పార్టీ నూటికి నూరుపాళ్ల పరిశుద్ధపాలన చేయలేదు. అందులోని మంచిని కూడా గ్రహించాలి. మొదటి ప్రధాని జవహార్ లాల్ నెహ్రూ,ఆయన మంత్రి వర్గంలోని సర్దార్ వల్లభాయ్ పటేల్,అంబేద్కర్ మరికొందరు, అలాగే రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ రాజ్యాంగ నిర్మాణంలో ప్రథమ భాగస్వాములు.వీరెవరూ రాజ్యాంగాన్ని అవహేళన చేయడం కాని అవమాన పరచడం కానీ చేయలేదే.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

### మరిన్ని అన్నాక్యాంటీన్ల ఏర్పాటు అవసరం

అన్నా క్యాంటీన్లు నగరంలో చిన్న జీతగల్లు అనేకమందికి ,హోటల్ లో ప్రస్తుత అధిక ధరలతో భోజనం చేయలేని వారికి ఎంతో ఉపయోగం. అయితే వాటిని గ్రామాలకు విస్తరింప చేయడం మంచిదేగానీ,గ్రామ ఇళ్ళల్లో ఎక్కువ సీనియర్ సిటిజన్లు ఉన్నారు. నిరుద్యోగులు వృత్తులు లేక పట్టణాల్లో బ్రతుకు శరణ్యం.నిధులు అనుకూలిస్తే నగరాల్లో మరిన్ని ఏర్పాటు చేయాలి.

- బొల్లోజు మేఘనాదాం, విశాఖపట్నం

### తీసికట్టుగా మారుతున్న భద్రతా ప్రమాణాలు

ఈ మధ్య కాలంలో అనేక పరిశ్రమలలో భద్రతా ప్రమాణాలు నానాటికీ తీసికట్టుగా మారుతున్నాయి.మృతదేహాలను పోస్టుమార్టంకితరలించడం, క్షతగాత్రుల్ని ఆస్పత్రులకు పంపించడం, మృతుల కుటుంబాలకుపరిహారం ప్రకటించడంతో తమ బాధ్యత తీరిపోయిందని ప్రభుత్వాలు భావించినంతకాలం ఇటువంటి దురదృష్టకర ఘటనలు జరుగుతునే వుంటాయి. కార్మికులకు గ్రూప్ హెల్త్ ఇన్సూరెన్స్ చేయించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న యాజమాన్యాలు ప్రమాదం జరిగాక మృతుల కుటుంబాలను, క్షతగాత్రులనుఆదుకోవడానికి కూడా ముందుకు రావడం లేదు. పరిశ్రమల్లో విధులకు వెళ్లిన కార్మికులు క్షేమంగా ఇల్లు చేరడం కష్టంగా మారింది.ముఖ్యంగా పలురసాయన పరిశ్రమల్లో కనీస రక్షణ చర్యలులేకపోవడం, నైపుణ్యంగల కార్మికులను తీసుకోకపోవడం అధిక ప్రమాదాలకు కారణంగా చెప్పొచ్చు.

-సి.హెచ్.ప్రతాప్, కోటి వీధి, శ్రీకాకుళం

### సమ ప్రాధాన్యత ఇవ్వాలి

నేడు సమాజంలో మంచికి స్పందన కరవు అయ్యింది. చెడుకు ఆకర్షణ ఆదరణ ఎక్కువయింది. మంచి చేసిన వారికి గుర్తింపు రాదు. మంచి వార్తలకు ప్రచారం రాదు. కేవలం రాజకీయ సినీమా వాళ్ల విషయంలో ఉన్న ఆరాటం మరి ఇతరుల పట్ల ఉండడు. సినిమా వాళ్లజీవితంలో ఎంజరిగినాఅదో పెద్ద సెన్సేషన్.ఒక క్రీడాకారుడు ఎంతో గొప్పవిజయం సాధించినా దానికి పెద్ద గుర్తింపు ఇవ్వరు.ఒక ప్రముఖ సంగీత విద్వాంసుడు మరణించినా పేరుకు స్పందనతప్ప.ఇటీవల చెస్‌యువ క్రీడాకారుడు గుకేష్ పెద్ద ఎత్తున విజయం సాధించాడు. కానీ అతని పట్ల మీడియా అంత పెద్ద ప్రచారం చేయలేదు.అలాగే ఇటీవల కన్నుమూసిన ప్రముఖ తబలా విద్వాంసుడు జాకీర్ హుస్సేన్ పట్ల మీడియా చిన్న చూపుచూసింది.

- శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### భారీ జరిమానాలు విధించాలి

రాష్ట్రంలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టుబడుతున్న వార్తలు నిత్యం పత్రికల్లో వస్తున్నాయి. కేసులు నమోదు చేస్తున్నారు. అయితే అందువలన అక్రమ తరలింపు ఆగే పరిస్థితిలేదు. అలాగే పట్టుబడిన బియ్యం కాలం గడిచే కొద్దీ పురుగుపట్టి ఎందుకూ పనికిరాని ప్రమాదంఉంది. అధికారులు చట్టపరమైన చర్యలు చేపట్టి,పట్టుబడిన బియ్యాన్నివేలం వేయాలి. అక్రమాలకు పాల్పడిన వారికి భారీ జరిమానాలు విధించాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# వలసదారుల హక్కులను పరిరక్షించాలి

రామ కిష్టయ్య సంగన భట్ల

ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు వివిధ కారణాల వల్ల వలస వెళ్తుంటారు. ఈ వలసలు వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికిగానీ, జీవితాన్ని కాపాడుకోవడానికి గానీ జరుగుతుంటాయి. ఇలాంటి వలసదారుల హక్కులను గుర్తించడం, వారి కష్టాలను అర్థం చేసుకోవడం, వారికి సహాయం చేయడం కోసం అంతర్జాతీయ వలస దారుల దినోత్సవం ప్రతి సంవత్సరం డిసెంబర్ 18న జరుపుకుంటారు. డిసెంబర్ 18ను అంతర్జాతీయ వలసదారుల దినోత్సవంగా 2000లో ఐక్యరాజ్యసమితి ప్రధాన అసెంబ్లీ ప్రకటించింది. 1990లో ఇదే తేదీన అంతర్జాతీయ వలసదారుల హక్కుల పరిరక్షణకు సంబంధించిన కన్వెన్షన్ ఆమోదించబడింది. ఈ నేపథ్యంలో వలసదారుల హక్కులను, వారితో ఉన్న సమస్యలను చర్చించేందుకు ఈ రోజు గుర్తింపును పొందింది. తక్కువ ఉపాధి అవకాశాలు, దారిద్ర్యం వలన వేలాది మంది మెరుగైన జీవనోపాధి కోసం వలస వెళ్లాల్సివస్తుంది. వాతావరణ మార్పులు, ప్రకృతి వైపరీత్యాలు (ఎడతెరిపి లేని వరదలు, కరవులు, అగ్ని పాతాలు) ప్రజలను వలసలకు బలవంతం చేస్తాయి. కొంతమంది జీవితంకోసం శరణార్థులుగా వలస వెళ్తే, మరికొందరు భద్రత కోసం కొత్త ప్రాంతాలను ఆశ్రయిస్తారు. అంతర్జాతీయ స్థాయిలో మెరుగైన విద్య, నైపుణ్యాభివృద్ధి కోసం యువత వలసలు చెయ్యటం సర్వసాధారణం. వలసదారులు వారి కృషితో అతిథి దేశాలకు ఆర్థికంగా విశేష ప్రయోజనం కలిగిస్తారు రెమిటెన్సుల రూపంలో స్వదేశాలకు పెద్ద మొత్తంలో ఆర్థిక మద్దతును అందిస్తారు. వారి సాంస్కృతిక సంపదతో కొత్త ప్రాంతాలను సుసంపన్నం చేస్తారు. సంగీతం, భాష,ఆహారపు అలవాట్లు వంటి అంశాల్లో కొత్త మార్పులను తీసుకురావడంలో వీరు కీలక పాత్రపోషిస్తారు. వలసదారులు వారిమేధస్సు, సాంకేతిక నైపుణ్యాలను అతిథి దేశాలకు అందించడంతో పాటు స్థానిక



సమాజ అభివృద్ధికి తోడ్పడతారు. వలసదారులు తరచూ వివక్షకు గురవుతుంటారు. తక్కువ వేతనాలు, నిస్సహాయ పరిస్థితు లు, చట్టపరమైన రక్షణల లోపం కారణంగా వారు తీవ్ర కష్టాలను అనుభవిస్తున్నారు. భాషా, ధార్మిక భిన్నత్వాలు వలసదారులను ఒంటరితనానికి గురి చేస్తాయి. అనేక దేశాలు వలసదారుల హక్కులను పరిగణలోకి తీసుకోవడం లేదా వారి అవసరాలను సరైన విధంగా సమర్థించడం లేదని విమర్శలు వస్తున్నాయి. కొన్నిసార్లు వలసదారులు స్థిరమైన ఉపాధి లేకుండా ఆర్థిక అనిశ్చితిలో చిక్కుకుపోతున్నారు. భారతదేశం ప్రాచీన కాలం నుండి వలసదారులను స్వీకరించే సంప్రదాయాన్ని కలిగి ఉంది. ఉపాధి కోసం కార్మిక వలస ఎక్కువగా కనిపిస్తుంది.ముఖ్యంగా గల్ఫ్ దేశాలకు వలసపోయే భారతీయుల సంఖ్య గణనీయంగా ఉంది. వీరు భారతీయ ఆర్థిక వ్యవస్థకు ముఖ్యమైన విదేశీ మారక ద్రవ్యాన్ని తెస్తున్నారు. తమిళ నాడు, పశ్చిమ బెంగాల్, అరుణాచలప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో వివిధప్రాంతాల నుండి వచ్చిన శరణార్థులు భారత ప్రభుత్వం ద్వారామద్దతుపొందుతున్నారు. వలసదారుల కష్టాలను సమాజం గుర్తించడం, వారిపై ఉన్న అపనమ్మకాల్ని తొలగించడం ఈ దినోత్సవం ప్రధాన లక్ష్యం. వలసదారుల రక్షణ, హక్కులకోసం అంతర్జాతీయ స్థాయిలో పటిష్టమైన విధానాలను రూపొందించేందుకు ఇది ప్రేరణగా పని చేస్తుంది. వలసదారులు స్థానిక సమాజంలో సమగ్ర పరచబడేందుకు అవసరమైన చర్యలను ప్రోత్సహించడానికి ఈ రోజు దోహదపడుతుంది. వలసదారులు ప్రపంచ ఆర్థిక, సాంస్కృతిక, సామాజిక రంగాలకు ఎంతగానో తోడ్పడుతున్నారు.వారి కృషిని గౌరవించడం మన కర్తవ్యం. అంతర్జాతీయ వలసదారుల దినోత్సవం ఈ అంశంపై మరింత అవగాహన కలిగించి, వారి హక్కులకు శ్రద్ధ వహించే దిశగా సమాజాన్ని ప్రోత్సహిస్తుంది. వలసదారులను అర్థం చేసుకుని, వారికి సహకరించడం ప్రపంచ సమాజంగా మన సామూహిక బాధ్యత. ●

# అపర కుబేరుల సంపద అందరిదా?

డాక్టర్ ఎనుగొండ నాగరాజు నాయుడు

ఆర్థిక అభివృద్ధి అనేది అందరిదీగా ఉండాలని, మానవ అభివృద్ధిగా ఉండాలని మహాత్మాగాంధీజీ అభిప్రాయం. నేడు ప్రపంచ దేశాలలో జరుగుతున్న అభివృద్ధి కొందరిదిగానే ఉంటూ ఆయా దేశాలలో ఉన్న వనరులనుఅప్పనంగా పాలకుల నుంచి పెట్టుబడిదారులు పొందుతూ మిలియనీర్లు బిలియనీర్లుగా మారుతూ అరకొర ఉద్యోగావకాశాలు కల్పించుతూ అశేష ప్రజానీకాన్ని పేదరికంలో ఉంచుతూ జరిగే వృద్ధి ప్రక్రియ ఎవరికి ఉపయోగమో పాలకులుగమనించాలి. మన దేశంలో 2023-24లో ఎకనామిక్ సర్వే నివేదిక ప్రకారం మనం 78.5 లక్షల ఉద్యోగాలు వ్యవసాయేతర రంగాలలో ప్రతి సంవత్సరం 2030 వరకు కల్పించాల్సి ఉంటుంది. ఈ మేరకు ఉద్యోగ కల్పన మన అపర కుబేరులు కల్పించగలరా? భారత్‌లో కుబేరుల సంపద ట్రిలియన్ డాలర్లకు చేరింది. కుబేరుల సంపద అంతా దేశానికి చెందిన సంపదగా భావించాలా? వీరి సంపద ప్రజల ఆస్తిగా భావించి సంతోషించాలనే ఆలోచన కలగడం సహజం. ప్రపంచంలో బిలియనీర్ల సంపద అంతా వారి వారి వ్యక్తిగత సంపద అయినప్పుడు అది దేశ ప్రజల ఆస్తిగా ఎలా భావించగలం. వివిధ వ్యాపారాల ద్వారా, సంస్థల ద్వారా ప్రపంచ కుబేరులు కొంత మేరకు ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నప్పటికీ పూర్తిస్థాయిలో ఆయా దేశాల ఆర్థిక వ్యవస్థలకు ఊతమిస్తున్నట్టుగా చెప్పలేం. అపర కుబేరులు సంపదంతా న్యాయబద్ధమైన సంపదగా కూడా ప్రజలు భావించడం లేదు.అవినీతి వలన సంపాదించిన ధనమంతా ప్రపంచ ఆర్థికవ్యవస్థలను బలోపేతం చేయగలవా? భారత దేశంలో కూడా బిలియనీర్లసంఖ్య 334చేరింది. వీరిమొత్తం సంపద 1.1 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది. ప్రపంచ బ్యాంకు ప్రకారం ప్రభుత్వఆస్తులను ప్రైవేట్ పరం చేయడం అవినీతి అవుతుంది. ధనికుల నుంచి వచ్చే పన్నులను తగ్గించి వారికి రాయితీలిస్తే ప్రభుత్వ ఆదాయం తగ్గి ప్రజా సేవలో తగ్గేదిగా చేయడం కూడా అవినీతి. ఆర్థికాభివృద్ధిలో నిరుపేదల మమేకం కాలేకపోవడం వలన వనరులను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడం వలన ఆదాయ అసమానతలు పెరిగి పేదలు నిరుపేదలుగా మారుతున్న ముఖచిత్రమే అవినీతి. ఇక్కడ అవినీతిలో ఇచ్చేవాడు తీసుకునేవాడు ఇద్దరూ బాగుపడుతున్నారు చెడిపోయేది పేదోడే.ఈ దోపిడీ ఆర్థిక అభివృద్ధికి పెద్ద అవరోధంగా ఉన్నది. ప్రజలందరికీ ఆ వృద్ధిఫలాలు అందవు.ముఖ్యంగా పెట్టుబడుల విషయంలో అవినీతి ఒక అవరోధంగా ఉంది. ఉత్పత్తి కార్యక్రమాలు తగ్గిపోతున్నాయి. ధనవంతులు రాజకీయాలు నిర్ణయించడమే కాకుండా బ్యాంకులను నియంత్రించడం ఉత్పత్తి కార్యక్రమాలను నియంత్రించడం వలన డెమోక్రసీ ప్లూటోగ్రఫీగా మారి ప్రజలను నిరుపేదలుగా ఉంచుతున్నారు. అవినీతి అంటే అధికారంలో నిజాయితీ లేనితనం.అవినీతి అవగాహన సూచిక 2021లో 180 దేశాలను మన దేశం 85వ స్థానంలో ఉందంటే ఆశ్చర్యమేస్తుంది.దీనివల్ల ప్రజల ఆర్థిక అభివృద్ధి పనులలో మమేకం కాలేక ఉచితాల కోసం ఎగబడుతున్నారు.అవినీతికి పేదరికానికి అవినాభావ సంబంధం ఉందని ఆర్థిక నిపుణుల అభిప్రాయం. ఆర్థిక అభివృద్ధిజరిగి పేదరికం తొలగిపోయే సమయంలో అవినీతి అడ్డంగా ఉండడంతో వృద్ధి ఫలాలు పేదలకు అందకుండా పోతున్నాయి. ప్రజల సొమ్ము అవినీతి సొమ్ముగా మారిపోతున్నది. ఈ అక్రమ సంపాదనతో ఆదాయ అసమానతలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. అభివృద్ధి మార్గాలు మూసుకుపోతున్నాయి. వనరుల ఉపయోగంలో అసమర్థత ఏర్పడుతుంది. నైపుణ్యం తగ్గి మార్కెట్లో నిర్వీర్యం అవుతున్నాయి. ఫలితంగా జాతీయ ఆర్థిక అభివృద్ధికి ముప్పు ఏర్పడుతున్నది. పన్ను ఎగవేతల వలన లక్షల కోట్లు ధనికులు స్వాహా చేస్తున్నారు. ప్రాజెక్టులు నిర్మాణం జాప్యం వలన కోట్లాది కోట్ల రూపాయలు ప్రభుత్వానికి నష్టంజరుగుతున్నది. విద్యుత్ శక్తిరంగంలో 50శాతం ఆదాయం అవినీతిలో రాకుండా పోతున్నది.మనదేశంలో ప్రజలకు అందవలసిన సదుపాయాల శాతం అవినీతి రూపేణా దోచబడుతున్నాయని ప్రపంచ బ్యాంకు అంచనా.అవినీతికి పేదరికానికి అవినాభావ సంబంధం ఉన్నదని,అందువలన యువత అక్రమ మార్గాలే మంచివిగా భావించి డబ్బుసంపాదన చేయబడి చేయరాని పనులు చేస్తూ సమాజాన్ని అధోగతి పాలు చేస్తున్నారు. మినిస్టర్స్ బ్యూరోక్రాట్స్ అనేక స్కాముల్లో ఇరుక్కుని వేలకోట్ల ప్రజాధనాన్ని వనరులను చేజిక్కించుకొని రాత్రికిరాత్రే కుబేరుల జాబితాలో చేరుతున్నారు. నూతన ఆర్థిక విధానాలు 1991లో చేపట్టిన తర్వాత ఈ ప్రక్రియ వేగవంతం పుంజుకుంది. సంక్షేమ రాజ్యస్థాపన లక్ష్యాన్ని విరుద్ధంగా దేశపాలకులు 1991లో ఆర్థికసంస్కరణ పత్రాలపై సంతకాలు చేయడం వలన విదేశీ పెట్టుబడులు ప్రత్యక్షంగా దేశంలోకి ప్రవేశించాయి. ఫలితంగా 1995లో ఇద్దరే ఇద్దరు బిలియనీర్లు దేశంలో ఉండగా నేడు 334పెరిగారు. 1991లో కేవలం ఒకే ఒకశాతం ప్రపంచ జీడీపీలో మన వాటా ఉండగా నేడు నాలుగో లేదా ఐదు శాతానికి పెరిగింది. ఈ పెరిగిన జీడీపీ ఎవరి జేబులోకి పోతుంది. ప్రపంచపేదల్లో 1/4వంతు పేదలు మనదేశంలోనే ఉన్నారు అవినీతిపరమైన భారతీయులు కొందరి సిస్ బ్యాంకులో డబ్బు దాచుకున్నారని 2015-16 లో ఆ బ్యాంక్ అధికారులు ఒప్పుకోవడం జరిగింది. ప్రతి రూపా యిని వెనక్కి తెస్తామని ఆనాడు అన్నారు. ఇది తెచ్చి దేశాభివృద్ధికి ఉపయోగించి ఉంటే, అభివృద్ధి రీత్యా మన దేశం ఎంతో అభివృద్ధి ఉండేది. ●

# రాజ్యాంగ సవరణ బిల్లు ప్రవేశానికి ఓటింగ్




## 'వన్‌నేషన్ వన్ ఎలక్షన్' కోసం రాజ్యాంగ సవరణ బిల్లు

## 269 మంది అనుకూలం, 198మంది వ్యతిరేకం

### సభలో ప్రవేశపెట్టిన న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్

**న్యూఢిల్లీ, డిసెంబరు 17:** 'వన్‌నేషన్ వన్ ఎలక్షన్' కోసం నిర్దేశించిన రాజ్యాంగసవరణ బిల్లును ఓటింగ్ మెజార్టీతో ఎన్డీయే సర్కారు లోక్‌సభలో ప్రవేశపెట్టింది. ఈబిల్లుకు అనుకూలంగా 269 మంది ఎంపిలు ఓటువేయగా 198 మంది వ్యతిరేకిస్తూ ఓటువేసారు. మెజార్టీ ఎంపిలు రాజ్యాంగసవరణ బిల్లుకు మద్దతు ఇవ్వడంతో న్యాయశాఖమంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్ మంగళవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లు ఆమోదం పొందడం ద్వారా పార్లమెంటు, అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహణకు వీలు కలుగుతుంది. మొత్తం 461 ఓట్లలో మూడింట రెండొంతులమెజార్టీ అవసరం అవుతుంది. అంటే 307మంది మద్దతు రావాలి. అయితే ప్రభుత్వం 269 ఓట్లు మాత్రమే సాధించింది. ఇక విపక్షం 198ఓట్లు సాధించింది. వన్‌నేషన్ వన్ ఎలక్షన ప్రతిపాదన మూడింట రెండొంతుల మెజార్టీని సాధించడంలో విఫలం అయిందని కాంగ్రెస్ ఎంపి మాణిక్కం ఠాగూర్ ప్రకటించారు. అంతే కాకుండా ఓటింగ్‌కు సంబంధించిన స్క్రీన్‌షాట్‌ను కూడా ఆయన పోస్టు చేసారు. ఠాగూర్ సహచ ఎంపి శశిథరూర్ కూడా ఓటింగ్ గణాంకాలను లేవనెత్తుతూ మెజార్టీ కూడగట్టలేకపోయిందని విమర్శించారు. నిజానికి బిజెపి ఆధ్వర్యంలోని ఎన్డీయే కూటమికి 293 మంది ఎంపిలున్నారు. విపక్ష కాంగ్రెస్‌కూటమి ఇండియాకు 234 మంది ఉన్నారు. ఎన్డీయేకు ఉన్న పూర్తి బలం కూడా మెజార్టీకి సరిపోదు. అయినా కూడా పాలకపక్షం నియంతృత్వంతో బిల్లులను ప్రవేశపెడుతోందని అన్నారు. మెజార్టీ తగ్గుతున్నందువల్లనే బిజెపి మిత్రపక్షాలు వైఎస్‌ఆర్ కాంగ్రెస్‌నుంచి నలుగురు ఎంపిలు, అకాలిదళ్ నుంచి ఒకరు మద్దతునిచ్చారు. దీనితో ప్రధాని మోడీకి మరో తొమ్మిది మంది ఓట్లు అవసరం అయ్యాయి. ఇందుకోసం వ్యూహాత్మకంగా వ్యవహరించిన బిజెపి ముందు బిల్లును ప్రవేశపెట్టి ఆ బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపిస్తున్నట్లు ప్రకటించింది. పార్టీ లోక్‌సభ సభ్యుల సంఖ్య ఆధారంగా ఈ కమిటీలో సభ్యులుంటారు. మంగళవారం మధ్యాహ్నం 129వ సవరణ బిల్లును లోక్‌సభలో న్యాయశాఖమంత్రి ప్రవేశపెట్టారు. విపక్షాల తీవ్ర నిరసనల నినాదాల మధ్య ఈ బిల్లు ప్రవేశ పెట్టారు. కాంగ్రెస్‌నుంచి మనీష్ తివారి, సమాజ్‌వాది ఎంపి ధర్మేంద్రయాదవ్, టిఎంసి నుంచి కల్యాణ్ బెనర్జీ, డిఎంకె నుంచి టిఆర్ బాలులు ఈ బిల్లుప్రవేశ పెట్టిన తీరుపై విరుచుకుపడ్డారు. థాకరే శివసేన అధినేత ఉద్ధవ్‌థాకరే, ఎన్సీపీ శరద్‌పవార్ అధినేత శరద్‌చంద్ర పవార్‌లు కూడా ఈబిల్లును వ్యతిరేకించారు. టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీ ఈ బిల్లుపై ఆగ్రహం వ్యక్తం చేసారు. రాజ్యాంగ మౌలిక స్వరూపస్వభావాన్నే ఈ సవరణ బిల్లు మార్చివేస్తోందని లౌకికతత్వ వ్యతిరేక కసరత్తు అని మరింత నియంతృత్వ పోకడలకు దారితీస్తుందని అన్నారు. ప్రతి 15 ఏళ్లకు పదివేలకోట్లుకావాలనడం అధిక వ్యయం కాదా? ఎక్కడ ఖర్చు కట్టడిచేసినట్లని చెప్పిన టిఆర్‌బాలు జెపిసికి నివేదించాలని డిమాండ్ చేశారు. బిజెపి మిత్రపక్షాలు తెలుగుదేశం, షిండే శివసేన,జెడియు నితీష్ కుమార్‌పార్టీలు సంపూర్ణ మద్దతును ప్రకటించాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఏకకాలంలో ఎన్నికలు జరుపుకున్న అనుభవం ఉందని,సంపూర్ణ మద్దతిస్తున్నట్లు లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. కేవలం ఎన్నికల ప్రక్రియలో సంస్కరణల కోసమే ఈ చట్టాలను తెస్తున్నామని దీనివల్లసులభతరం అవుతుందని, రాజ్యాంగానికి,రాష్ట్రాలకు ఎలాంటి నష్టం ఉండబోదన్నారు.




## నిన్న పాలస్తీనా, నేడు బంగ్లాదేశ్ బ్యాగ్‌లు

### వినూత్నంగా ప్రియాంక గాంధీ సంఘీభావం

**న్యూఢిల్లీ, డిసెంబరు 17:** పార్లమెంటులో అరంగేట్రంచేసిన కాంగ్రెస్‌ప్రధాన కార్యదర్శి, వాయనాడు ఎంపి ప్రియాంక గాంధీ వాద్రా రోజురోజుకూ కొత్త గెటప్‌తో వస్తున్నారు. ముందురోజు పాలస్తీనా బ్యాగ్‌ను చేతధరించి వచ్చిన ప్రియాంక రెండోరోజు అంటే మంగళవారం బంగ్లాదేశ్ అని రాసి ఉన్న చేతిబ్యాగ్‌ను ధరించి పార్లమెంటు ఆవరణలో కనిపించి అందరినీ ఆకర్షించారు. బంగ్లాదేశ్‌లో దాడులకు గురవుతున్న హిందూ, క్రిస్టియన్ మైనార్టీలకు న్యాయం చేయాలని డిమాండ్‌చేస్తూ ఈ బ్యాగ్‌లను ధరించి పార్లమెంటుకువచ్చారు. ఈచేతిబ్యాగ్‌లతోనే ఎంపిలు కూడా నిరసన ప్రదర్శననిర్వహించారు. బంగ్లాదేశ్ మైనార్టీల వెన్నంటే మేం అన్న నినాదాలు రాసి ఉన్న బ్యాగ్‌లు ధరించి ప్రదర్శనలో పాల్గొన్నారు. వాయనాడు ఎంపి ప్రియాంక గాంధీ ఊదారంగ బ్యాగ్‌ను ధరించి పార్లమెంటులో కనిపించారు. ఆ బ్యాగ్‌పై బంగ్లాదేశ్‌లోని హిందూ, క్రిస్టియన్ల వెన్నంటే మేం ఉంటామని నినాదాలు రాసి ఉన్నాయి. ముందురోజు పాలస్తీనా వాసులకు సంఘీభావం ప్రకటించిన ప్రియాంక మంగళవారం బంగ్లాదేశ్‌లోని హిందూ క్రిస్టియన్ మైనార్టీలకు సంఘీభావం ప్రకటించారు. జీరో అవర్‌లో కూడా ప్రియాంక మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో దాడులకు గురవుతున్న మైనార్టీలకు రక్షణ కల్పించాలని డిమాండ్‌చేసారు. బంగ్లాదేశ్ ప్రభుత్వంతో వెంటనే చర్చించి ఆ వర్గాలకు న్యాయం చేయాలన్నారు.

## రష్యా లెఫ్టినెంట్ జనరల్ హత్యలో ఉక్రెయిన్ హస్తం



**కీవ్, డిసెంబరు 17:** సాయుధ బలగాల్లో ఓ ఉన్నతస్థాయి అధికారి బాంబు పేలుడులో ప్రాణాలు కోల్పోయిన విషయం విదితమే. జీవ రసాయన ఆయుధాల రక్షణ దళానికి చీఫ్‌గా ఉన్న లెఫ్టినెంట్ జనరల్ ఇగోర్ కిరిలోవ్‌ను హత్య చేసింది తామేనని సెక్యూరిటీ సర్వీసెస్ ఆఫ్ ఉక్రెయిన్ (ఎస్‌బియు) వెల్లడించింది. స్పెషల్ ఆపరేషన్‌లో కిరిలోవ్‌ను అంతం చేశామని ఎస్‌బియు చెప్పినట్లు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి. ఉక్రెయిన్ సైన్యంపై నిషేధిత రసాయన ఆయుధాల వినియోగానికి లెఫ్టినెంట్ జనరల్ కిరిలోవ్ అనుమతులు జారీ చేశారని ఉక్రెయిన్ ఇటీవల ఆరోపించింది. ఆయనను యుద్ధ నేరస్థుడిగా పరిగణిస్తున్నామని పేర్కొంది. ఇలా ప్రకటించిన కొన్ని గంటల్లోనే లెఫ్టినెంట్ జనరల్ లక్ష్యంగా దాడి జరిగింది. ఈ ఘటనలో కిరిలోవ్‌తోపాటు ఆయన సహాయకుడు ప్రాణాలు కోల్పోయారు. ఉక్రెయిన్‌పై దాదాపు మూడేళ్లుగా సాగుతున్న యుద్ధంలో రష్యా కోల్పోయిన అత్యంత సీనియర్ స్థాయి అధికారి ఈయనే కావడం గమనార్హం. ఇటీవల రష్యాకు చెందిన ఓ ఆయుధాల నిపుణుడు కూడా తన సొంత ఇంట్లో హత్యకు గురయ్యాడు.

2017 నుంచి రష్యా జీవ రసాయన ఆయుధాల రక్షణ దళానికి చీఫ్‌గా లెఫ్టినెంట్ ఇగోర్ కిరిలోవ్ కొనసాగుతున్నారు. ఉక్రెయిన్‌పై రసాయన ఆయుధాలను ఉపయోగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. డ్రోన్ల సహాయంతో ఉక్రెయిన్ సైనికులపై రసాయనాలు విడుదల చేస్తున్నారని, దీంతో అనేకమంది అనారోగ్యం బారినపడ్డారని ఉక్రెయిన్ భద్రతా విభాగం ఎస్‌బియు గతంలో పేర్కొంది. ఈ క్రమంలోనే జనరల్ కిరిలోవ్‌పై బ్రిటన్‌కూడా ఆంక్షలు విధించింది. రష్యా తరఫున అసత్యప్రచారాలు చేస్తున్న వ్యక్తిగా పేర్కొంది. అయితే, ఉక్రెయిన్‌పై రసాయన ఆయు ధాలను ఉపయోగిస్తున్నట్లు విస్తోన్న వార్తలను ఖండిస్తోన్న రష్యా జెలెన్‌స్కీ సేనలే ఈ తరహా దాడులకు ప్రయత్నాలు చేస్తున్నాయని మండిపడింది. ఇదిలా ఉంటే, మాస్కోకు సమీపంలో రిజియాన్స్‌కీ ప్రాస్పెక్టెలోని నివా సముదాయం వద్ద ఈ పేలుడు జరిగింది. ఓ స్కూటర్‌లో పేలుడు పదార్థాలు అమర్చినట్లు రష్యా దర్యాప్తు కమిటీ గుర్తించింది. ఈ పేలుడు ప్రదేశం అధ్యక్ష భవనం క్రెమ్లిన్‌కు కొంత దూరంలోనే ఉంది.

## వనౌటు ద్వీపంలో భారీ భూకంపం..ఎంబసీలు ధ్వంసం




**పోర్టువిలా, డిసెంబరు 17:** పసిఫిక్ ద్వీప దేశం వనౌటులో మంగళవారం భారీ భూకంపం సంభవించింది. దక్షిణ పసిఫిక్ మహాసముద్రంలోఉన్న వనౌటు తీరంలో ఈ విపత్తు చోటు చేసుకుంది. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 7.3గా నమోదైంది. దేశంలో అతిపెద్ద నగరమైన పోర్ట్‌విలాకు పశ్చిమాన 57 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్న ట్లు అధికారులు వెల్లడించారు. ఈ భూకంపం తర్వాత పలుమార్లు ఇదే ప్రాంతంలో 5.5 తీవ్రతతో ప్రకంపనలు సంభవించాయి. కొన్ని సెకన్లపాటు తీవ్రంగా కంపించడంతో దేశవ్యాప్తంగా ప్రజలు భయాందోళనకు గురయ్యారు. భూకంపం ధాటికి పలుచోట్లు భవనాలు నేలకూలాయి. పోర్ట్‌విలాలోని పలు దేశాల రాయబారకార్యాలయాలు ఉన్న భవనం తీవ్రంగా ధ్వం సమైంది. ఈ భవనంలోని గ్రౌండ్‌ఫ్లోర్‌లో అమె రికా, ఫ్రాన్స్ సహా పలు దేశాల ఎంబసీలు కార్యకలాపాలు సాగిస్తున్నాయి. భూకంపం వల్ల పైఅంతస్తులు కూలిపోవడంతో ఆ ఆఫీసులు భారీగా దెబ్బతిన్నాయి. దీంతో తమ కార్యకలాపాలను నిలిపి వేసినట్లు ఆయా ఎంబసీలు ప్రకటించాయి.

భూకంపం కారణంగా ఇప్పటివరకు ఒకరు మృతి చెందినట్లు తెలుస్తోంది. పలువురు గాయపడినట్లు సమాచారం. పూర్తి నష్టంపై ఇప్పుడే అంచనాకు రాలేమని అధికారులు చెబుతున్నారు. ప్రకంపనల నేపథ్యంలో ప్రభుత్వ వెబ్‌సైట్లు ఏవీ పనిచేయడంలేదు. పోలీసు స్టేషన్లు, ఇతర ప్రభుత్వ ఏజెన్సీల ఫోన్లు కలవడం లేదని పలు అంతర్జాతీయ మీడియాల్లో కథనాలు వెలువడుతున్నాయి. భూకంపం సమయంలో ప్రజలు పరుగెడుతున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.

పసిఫిక్ మహాసముద్రంలోని 80 చిన్నచిన్న దీవుల సముదాయమే వనౌటు. ఇక్కడ 3.30 లక్షల మంది జనాభా ఉన్నారు. ఇది రింగ్ ఆఫ్ ఫైర్‌జోన్‌లో ఉండటంతో ఇక్కడ తరచూ ప్రకంపనలు సంభవిస్తుంటాయి. తాజా భూకంపంతో తీరంలో సునామీ హెచ్చరికలు కూడా జారీ చేశారు. అయితే, కొంతసేపటి తర్వాత వాటిని వెనక్కి తీసుకున్నారు.

## రేపు కాంగ్రెస్ ఎంపిలతో రాహుల్‌గాంధీ భేటీ



**న్యూఢిల్లీ, డిసెంబరు 17:** లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ కెంపి రాహుల్‌గాంధీ ఈ నెల 19న తమ పార్టీ ఎంపిలతో భేటీ కానున్నారు. పార్లమెంట్ హౌస్ అన్నెక్సేలో ఈ భేటీ జరగనుంది. వన్ నేషన్, ఎన్ ఎలక్షన్ బిల్లు, రైతులకు కనీస మద్దతు ధర, ద్రవ్యోల్బణం, నిరుద్యోగం తదితర అంశాలపై పార్లమెంట్‌లో అనుసరించాల్సిన విధానంపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి ఉభయ సభల్లో వాయిదాల పర్వం కొనసాగుతున్నది. గౌతమ్ అదానీ అంశం, రైతులకు కనీస మద్దతు ధర తదితర అంశాలపై చర్చకు విపక్షాలు పట్టుబట్టడంతో సభలు వాయిదా పడుతూ వచ్చాయి. చివరకు ఈ నెల 13, 14 తేదీల్లో లోక్‌సభలో, ఈ నెల 16, 17 తేదీల్లో రాజ్యసభలో రాజ్యాంగంపై చర్చ జరిగింది. రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 యేళ్లు పూర్తయిన సందర్భంగా పార్లమెంట్ ఉభయసభల్లో వాడీవేడి చర్చ జరిగింది. రాజ్యాంగాన్ని దేశ పరిస్థితులకు అనుకూలంగా మార్చకుండా కాంగ్రెస్ పాలకులు వందలకొద్ది సవరణలు చేస్తూ వచ్చారని ప్రభుత్వం విమర్శించింది. దేశం కోసం ఇంతవరకు ఏమీ చేయని బిజెపి మాకు రాజ్యాంగం గురించి పాఠాలు చెప్పడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ పార్టీ మండిపడింది. ఈ క్రమంలో ఈ నెల 19న రాహుల్‌గాంధీ కాంగ్రెస్ ఎంపిలతో భేటీ కానుండడటం ప్రాధాన్యం సంతరించుకుంది. రాజ్యాంగంపై చర్చ జరిగిన రెండు రోజులు మినహా ఈ పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఇంతవరకు ఉభయ సభలు సజావుగా సాగలేదు. ఇకముందైనా సభాకార్యకలాపాలు సజావుగా సాగుతాయా లేదా? అనేది అనుమానంగా ఉన్నది.

## అధినేతల చేతుల్లో కీలుబొమ్మను కానేకాను..

### ఎన్సీపీ అజిత్ వర్గంనేత చగన్ భుజబల్ అసమ్మతిగళం



**నాసిక్, డిసెంబరు 17:** మహారాష్ట్ర మహాయుతిలో లుకలుకలు పతాకస్థాయికి చేరుతున్నాయి. మొదటగా షిండేశివసేనలో సీనియర్ ఎమ్మెల్యే తనకు బెర్త్‌రాకపోవడంతో పార్టీలోని అన్ని పదవులకు రాజీనామాచేసిన సంగతి తెలిసిందే. మరో 24గంటలకే ఇపుడు అజిత్‌పవార్ ఎన్సీఎలో బయలుదేరింది. సీనియర్ ఎన్సీపీ ఎమ్మెల్యే, సమతా పరిషద్ వ్యవస్థాపకుడు చగన్ బుజబల్ మంగళవారం పార్టీ అధ్యక్షుడు డిప్యూటీ సిఎం అజిత్‌పవార్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రఫుల్ పటేల్‌లను విమర్శించారు. నేనేమీ వారిచేతిలో బొమ్మను కాదని కీలుబొమ్మను అసలే కాదని భుజబల్ స్పష్టంచేసారు. అసెంబ్లీ శీతాకాల సమావేశాలకు వెళ్లకూడదన్న లక్ష్యంతోనే ఆయన మంగళవారం తన సొంత ప్రాంతం నాసిక్‌కు వెళ్లిపోయారు. అనేకమంది తన మద్దతుదారులను కలిసిన చగన్ సమావేశం అయి ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతారని చెపుతున్నారు. ముఖ్యమంత్రి ఫడ్నవిస్ తనకు బెర్త్ ఇచ్చేందుకు సుముఖంగానే ఉన్నా అడ్డుకున్నది ఎవరన్నది తేల్చాల్సిందేనని చగన్ బాహాబాహీకి సిద్ధం అవుతున్నారు. అజిత్‌ఫవార్, ప్రఫుల్‌పటేల్‌లు తనతో మాట్లాడతామని చెప్పారని కానీ కనీసం తనను పిలవలేదని, అజిత్ లేదా ప్రఫుల్ కార్యాలయాల నుంచి ఎవ్వరూ కూడా తనను పిలవలేదని, నేనేమీ వారి చేతిలో కీలుబొమ్మను కాదని, నేను రాజీనామాచేస్తే తన నియోజకవర్గ ప్రజలకు నష్టం జరుగుతుందని, వారిచ్చిన ఆఫర్ మేరకు రాజ్యసభకు వెళితే తన ప్రజలను నష్టంచేసినవాడిని అవుతానన్నారు. వాళ్లిద్దరూ కూర్చోమంటే కూర్చుని, నిల్చోమంటే నిలుచునే వాడిని మాత్రం కాదని పార్టీ మొత్తం కార్యకర్తలందరితోను చర్చిస్తానని, తదుపరి ముందుకువెళ్లే విషయమై మాట్లాడతానని చగన్ భుజబల్ అన్నారు. కేబినెట్ బెర్త్ ఇచ్చేందుకు తనపేరును ఎవరు తిరస్కరించారో ముందు స్పష్టం చేయాలన్నారు. ఏపార్టీలో అయినా పార్టీచీఫ్ నిర్ణయం తీసుకుంటారని, బిజెపికి ఫడ్నవిస్ అయితే షిండే సేనకు ఏక్‌నాథ్‌షిండే, ఎన్సీపీకి అజిత్‌పవార్‌లు మాత్రమే నిర్ణయాధికారాలతో ఉంటారని భుజబల్ చెప్పారు. లోక్‌సభకు అడిగానని, నాపేరు లేదని, రాజ్యసభకు అడిగానని, తనపేరు అప్పుడు కూడా రాలేదన్నారు. పార్టీ ఎమ్మెల్యే మక్రంద్ పాటిల్ సోదరుడు నితిన్‌పాటిల్‌కు నామినేషన్ ఇచ్చారన్నారు. 40 ఏళ్లుగా తాను రాజకీయాల్లో ఉన్నానని ఆసమయంలోనే పార్టీ నాయకులు తనను రాష్ట్రానికఅ వసరమని, అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేయాలనికోరారన్నారు. పోటీచేసి గెలిచి చూపించానన్నారు. ఇపుడు పార్టీ తనకు రాజ్యసభ ఇస్తానంటున్నదని, మకరంద్‌పాటిల్‌కు కేబినెట్ పదవి ఇచ్చారని, ఆతని సోదరుడు నితిన్‌పాటిల్‌ను ఎంపిగా రాజీనామాచేయాలని కోరతామని చెపుతున్నారన్నారు. తమ ప్రాణాలను పణంగా పెట్టి యాలావా ప్రజలు తనను గెలిపించారని అలాంటి వారికి ఎలా నష్టం చేస్తానని మండిపడ్డారు. ప్రతి ఒక్కరికీ మంత్రిపదవి పొందాలనే ఉంటుందని, తన సమస్య కేబినెట్ బెర్త్‌గురించి కాదని, తనను కించపరిచిన తీరు, అవమానించిన తీరే తనకు బాధకలిగిస్తోందన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తనంత తానుగా చగన్‌భుజబల్ నాసిక్ సీటునుంచి పోటీ చేస్తారని భావించారని,అన్ని ఏర్పాట్లు జరిగాయని, మద్దతదారులు వచ్చితనను కలిసారని, ఒక నెలరోజులు సమయం గడిచిన తర్వాత నాసిక్‌నుంచి తనపేరును ఉపసంహరిస్తున్నట్లు చెప్పారని భుజబల్ తనకు పార్టీ ఎలా గిఫ్ట్ ఇచ్చిందో చెప్పుకుంటూ వాపోయారు.


## తోషాఖానా కేసులో ఇమ్రాన్‌కు బెయిల్ పొడిగింపు



**న్యూఢిల్లీ, డిసెంబరు 17:** పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ ఆయన భార్య బుష్రా బీబీకి రెండో తోషాఖానా కేసులో మంజూరుచేసిన బెయిల్‌ను జనవరి ఏడోతేదీవరకూ పొడిగించింది. 72 ఏళ్ల క్రికెట్‌నుంచి రాజకీయాల్లోకి వచ్చిన ఇమ్రాన్ ఖాన్‌పై మరికొన్ని కేసులు విచారణ జరుగుతున్నాయి. ఆయన భార్యను గత అక్టోబరులోనే విడుదలచేసారు. ఇస్లామా బాద్ హైకోర్టు ఆమె బెయిల్ అభ్యర్థనను మన్నించింది. అలాగే ఇస్లామాబాద్ కేంద్రంగా ఉన్న జిల్లాకోర్టున్యాయమూర్తి ముహ్మద్ అఫ్జల్ ముజోకా ఈబెయిల్‌పిటిషన్లను విచారించి బెయిల్‌ను పొడిగించారు. ప్రధాన మంత్రికి విదేశాలనుంచి అందిన విలువైన బహుమతులను తక్కువ మొత్తం ముట్టచెప్పి నిబంధనలకు విరుద్ధంగా వాటిని ప్రైవేటు వ్యక్తులకు అధికధరలకు విక్రయించారన్న అభియోగాలు ఇమ్రాన్‌పై ఉన్నాయి. వాస్తవానికి ఈ విదేశీ విలువైన బహుమతులను తోషాఖానాలో డిపాజిట్ చేయాలి. ఈకేసులో భార్యాభర్తలిద్దరినీ చేర్చారు. ప్రత్యేక జడ్జి షారూక్ అర్జుమండ్ వారిద్దరిపైనా ఉన్న ఛార్జిషీట్‌ఇకోర్టులో చదివి వినిపించారు. ఇద్దరిని చేర్చినతర్వాత ఈ కేసు విచారణను డిసెంబరు 18కి వాయిదావేసారు. ఫెడరల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ మొత్తం 28 మంది సాక్షుల్లో నలుగురిని హాజరుపరుస్తామని చెప్పింది. సౌదీ అరేబియా పర్యటనకువెళ్లినపుడు మాజీ ప్రధానికి బుల్గారీ ఆభరణాల సెట్‌ను బహుమతిగా ఇచ్చారు. వాటిలో వేలి ఉంగరం, బ్రాస్‌లెట్, నెక్లెస్, చెవిరింగులు కూడా ఉన్నాయి. వీటి విలువ పాకిస్తానీ కరెన్సీలో సుమారు 75.7 మిలియన్‌రూపాయలుగా ఉంది. అయితే ఈ దంపతులు వీటి విలువను కావాలనే తక్కుచేసి చూపించారని, దీనివల్ల 32.9 మిలియన్ రూపాయలు ఖజానాకు నష్టం కలిగించారని ఆరోపించారు. ప్రభుత్వం గద్దెదిగిన తర్వాత ఇమ్రాన్‌పై కొన్ని డజన్లకొద్దీకేసులు నమోదయిన సంగతి తెలిసిందే. వాటిలోనే కొన్ని ఇపుడు విచారణకు వస్తున్నాయి. వాటిలో ఈ తోషాఖానా కేసు కూడా ఉంది.

## బిజెపిలో సంస్థాగత ఎన్నికల ప్రక్రియ జోరు

### వచ్చే ఫిబ్రవరికల్లా నడ్డా స్థానంలో కొత్త అధ్యక్షుడు



**న్యూఢిల్లీ, డిసెంబరు 17:** బిజెపిలో సంస్థాగత ప్రక్రియ జోరందుకుంది. కొత్త అధ్యక్షుడి నియామకం అనివార్యం అవుతోంది. జోడుపదవుల నిర్వహణ బిజెపిలో విరుద్ధం కావడంతో ఇపుడు పార్టీజాతీయ అధ్యక్షుడుగాను, కేంద్ర ఆరోగ్య మంత్రి గాను కొనసాగుతున్న జగత్‌ప్రకాష్ నడ్డా కొనసాగుతున్నారు. అందువల్ల ఇపుడు కొత్త అధ్యక్షుడి నియామకం అనివార్యం అవుతోంది. ఇందుకోసం రాష్ట్రాల్లో సంస్థాగత ప్రక్రియ జోరందుకుంది. 60శాతం బిజెపి రాష్ట్ర అధ్యక్షుల పదవీకాలాలుముగిసాయి. వీటన్నింటికీ జనవరిలోనే ఎన్నికలు నిర్వహించి ఫిబ్రవరికల్లా జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకోవాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నారు. అన్ని సజావుగా సాగితే బిజెపి జాతీయ అధ్యక్షుడిగా నడ్డాస్థానంలో కొత్తవ్యక్తి వస్తారు. తెరపైకి పలువురి సీనియర్ల పేర్లు ఉన్నప్పటికీ మహిళా నేతలు కూడా ఈ రేసులోకి వస్తున్నారు. కేంద్ర మంత్రిగా పనిచేసిన స్మృతి ఇరాని, రాజస్థాన్‌మాజీ సీఎం వసుంధరరాజే పేర్లు ఉన్నాయి. ఇప్పటికే బిజెపిలో పటిష్టంగా విధులు నిర్వహిస్తున్న వినోద్‌తావ్డేపేరు కూడా వస్తోంది. ఇక మధ్యప్రదేశ్‌కు ప్రాధాన్యతనిస్తే కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌చేత రాజీనామాచేయించి ఆ పదవిని కట్టబెడతారన్న ప్రచారం కూడా సాగుతోంది. పలు రాష్ట్రాలకు ఇన్‌ఛార్జిగా పనిచేసిన మరో సీనియర్ నాయకుడు సునీల్ బన్సాల్‌లు కూడా ఈ పదవికోసం ఆశపడుతున్నట్లు సమాచారం. రాష్ట్రాల్లో పోలింగ్ ప్రక్రియ జనవరిలోనే పూర్తయిపోతుంది. దీనితో ఫిబ్రవరి నెలాఖరుకల్లా నడ్డాస్థానంలో కొత్త అధ్యక్షుడు రానున్నారు. 2020లో నియమితులయిన జెపినడ్డా మూడేళ్ల పదవీకాలం పూర్తి అయినా లోక్‌సభ, కొన్ని అసెంబ్లీల ఎన్నికలు కావడంతో ఆయన పదవీకాలాన్ని పొడిగించారు. అంతేకాకుండామూడోసారి మోడీ ప్రభుత్వం వచ్చినతర్వాత ఆయన్ను కేంద్రకేబినెట్‌లోకి కూడా తీసుకున్నారు. దీనితో నడ్డాస్థానంలో కొత్త అధ్యక్ష ఎన్నిక అనివార్యం అయింది. జెపినడ్డా హయాంలో పార్టీ జాతీయ స్థాయిలోకార్యక్రమాలు సజావుగానే కొనసాగించింది. ప్రతిపక్ష రాష్ట్రాల్లో పర్యటించి పార్టీకి పునరుత్తేజం కల్పించడంలో నడ్డా కీలకంగా వ్యవహరించారు. అనూహ్యంగా కేంద్ర మంత్రిపదవినుంచి తప్పించి మళ్లీ నడ్డాకే ఆ పదవిని అప్పగించినా ఆశ్చర్యంలేదని బిజెపి నేతలు వ్యాఖ్యానిస్తున్నారు.

## భావ్‌నగర్‌హైవేపై ప్రమాదం

## ఆరుగురు మృతి, పదిమందికి గాయాలు

**భావ్‌నగర్, డిసెంబరు 17:** ప్రైవేటు బస్సు డంపర్‌ట్రక్‌ను ఢీకొనడంతో ఆరుగురు చనిపోగా మరో పదిమందికి తీవ్ర గాయాలయ్యాయి. గుజరాత్‌లోని భావ్‌నగర్‌జిల్లా హైవేపై మంగళవారం ఉదయం ఈ ఘోర ప్రమాదం జరిగింది. త్రాపాజ్ గ్రామం వద్ద ఉదయం ఆరు గంటలకు జరిగిన ఈప్రమాదంలో బస్సుకు తీవ్రనష్టం జరిగింది. మహువానుంచి భావ్‌నగర్‌కు ఈ బస్సు వెళుతున్నట్లు ఎస్పీ హార్షద్‌పటేల్ తెలిపారు. ఈ బస్సు డంపర్‌ట్రక్కును వెనుక నుంచే వచ్చి ఢీకొట్టింది. తీవ్ర గాయాలపాలయినవారికి సమీపంలోని ఆసుపత్రిలో చికిత్స జరుగుతున్నదని, వారంతా ప్రమాదంనుంచి కోలుకుంటున్నారని అన్నారు. బస్సు కుడివైపు ముందుభాగంతీవ్రంగా దెబ్బతిన్నదని అందువల్ల ఎక్కువ మంది చనిపోయారని ఎస్పీ తెలిపారు.

## మణిపూర్‌లో సిఎం ప్రైవేట్ నివాసం వద్ద బాంబు..

## నిర్వీర్యం చేసిన పోలీసులు

**ఇంఫాల్, డిసెంబరు 17:** మైతేయ్, కుకీ తెగల మధ్య చెలరేగిన ఘర్షణల తో ఈశాన్య రాష్ట్రం మణిపుర్ ఏడాదిన్నరగా అతలాకుతలమవుతూనే ఉంది. పలుచోట్ల హింసాత్మక ఘటనలు, బాంబుదాడులు, ఆందోళనలతో అట్టుడుకుతోంది. ఈ నేపథ్యంలో తాజాగా ముఖ్యమంత్రి నివాసం వద్దే బాంబు కనిపించడం తీవ్ర కలకలం సృష్టించింది. మణిపుర్‌లోని కొయిరెంగేయ్ ప్రాంతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్‌కు ప్రైవేట్ నివాసంఉంది. ఈ ఇంటికి కొన్ని మీటర్ల దూరంలో మంగళవారం తెల్లవారుఝామున ఓ మోర్టార్ బాంబును గుర్తించారు. దీంతో స్థానికులు భయాందోళనకు గురై పోలీసులకు సమాచారమిచ్చారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు బాంబును నిర్వీర్యం చేశారు. అయితే ఘటన సమయంలో సిఎం నివాసంలో లేరని సమాచారం.

## సమాజంలో ప్రతికూల అంశం ఒకటి జరిగితే

## 40 రెట్లు మంచి జరుగుతోంది

### ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్



**ముంబయి, డిసెంబరు17:** ప్రతి ఒక్కరు ఇగోను పక్కన పెట్టాలని లేకపోతే అగాధంలో పడిపోతారని ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ హితవు పలికారు. శాశ్వతమైన ఆనందాన్ని గుర్తించినప్పుడే నిస్వార్థమైన సేవ చేస్తారని, అదే ఇతరులకు సహాయపడే ధోరణిని పెంచుతుందని అన్నారు. మహారాష్ట్రలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. సమాజంలో ప్రతిదీ తప్పుగా జరుగుతోందనే అభిప్రాయం కూడా పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సమాజంలో ఒక ప్రతికూల అంశం జరిగితే దానికి 40 రెట్లు మంచి కార్యక్రమాలు జరుగుతున్నాయి. సానుకూల అంశాల గురించి అవగాహన కల్పించడం అవసరం. సేవ అనేది సమాజంలో శాశ్వతమైన నమ్మకాన్ని పెంచుతుంది. రామకృష్ణ పరమహంస అభిప్రాయం ప్రకారం మనలో రెండు 'నేను'లు ఉంటాయి. ఒకటి ముడిపదార్థం కాగా, మరొకటి పరిపక్వత చెందినది. పరిపక్వతతో కాకుండా ముడిపదార్థం గానే ఉంటామంటే అగాధంలో పడిపోతాం అని అన్నారు. అలాగే అన్ని వర్గాల సాధికారతే దేశం అభివృద్ధిని నిర్ధారిస్తుందని తెలిపారు. దేశ పురోగతికి దోహదపడేలా యువతను తీర్చిదిద్దాలని సూచించారు. గతంలో భగవత్ ఈ తరహా వ్యాఖ్యలు చేశారు. దేవుళ్లమని మనకు మనం స్వయంగా ప్రకటించుకోకూడదని ఆ విషయాన్ని ప్రజలే నిర్ణయిస్తారు. కొంతమంది మెరుపులా మెరవాలని కోరుకుంటారు. కానీ పిడుగు పడిన తర్వాత మరింత చీకటిగా మారుతుందని గుర్తించరు అని నేతలను ఉద్దేశించి అన్నారు.

## అమృత్‌సర్ పోలీస్‌స్టేషన్ సమీపంలో పేలుడు, తమ పనేనంటూ గ్యాంగ్‌స్టర్ జీవన్ ఫౌజీ పోస్ట్



**పంజాబ్, డిసెంబరు 17:** పంజాబ్‌లో పేలుడు కలకలం సృష్టిస్తోంది. అమృత్‌సర్‌లోని పోలీస్‌స్టేషన్ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఒక్కసారిగా పెద్ద శబ్దం రావడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం తెల్లవారుఝామున 3 గంటలకు పోలీస్‌స్టేషన్ సమీపంలో పేలుడు సంభవించింది. అయితే స్టేషన్‌లో ఎటువంటి పేలుడు జరగలేదని ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని పోలీసులు స్పష్టం చేశారు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. మరోవైపు ఈ పేలుడు తమ పనేనంటూ జర్మనీకి చెందిన గ్యాంగ్‌స్టర్ జీవన్ ఫౌజీ సామాజిక మాధ్యమాల్లోపోస్ట్ చేశారు. దీంతో పోలీసులు 10 మంది అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఇదిలా ఉండగా ఈ నెల 4న అమృత్‌సర్‌లోని మజితా పోలీస్‌స్టేషన్‌లోనూ పేలుడు సంభవించింది. రాష్ట్రంలోని పోలీస్‌స్టేషన్‌లలో ఇటువంటి ఘటనలు చోటుచేసుకోవడం ఇది ఆరోసారి కావడం గమనార్హం.

## విస్కాన్సిన్ మాడిసన్ స్కూలులో కాల్పులు: ఐదుగురు మృతి




**విసాన్సిన్, డిసెంబరు 17:** అగ్రరాజ్యం అమెరికాలో మరోసారి తుపాకుల మోత మోగింది. విస్కాన్సిన్‌లోని మాడిసన్‌లో ఉన్న అబండంట్ క్రైస్తవ పాఠశాలలో కాల్పులు చోటుచేసు కున్నాయి. 12వ తరగతి చదువుతున్న ఒక అమ్మాయి ఈ ఘటనకు కారణమైనట్లు పోలీసులు తెలిపారు. ఈ కాల్పుల్లో ఐదుగురు చనిపోయారు. మరో ఐదుగురు గాయపడ్డారు. వారిని స్థానిక ఆసుపత్రులకు తరలించారు. నిందితురాలు మృతుల్లో ఉందని పోలీసులు తెలిపారు. మృతులు విద్యార్థులా లేదా సిబ్బందా అనే విషయం తెలియాల్సి ఉంది. కాల్పులు ఘటనకు సంబంధించి దేశాధ్యక్షుడు బైడెన్‌కు అధికారులు సమాచారం అందించారు. 400 మంది విద్యార్థులు చదువుతున్న పాఠశాలలో కాల్పుల ఘటనతో ఒక్కసారిగా భయాందోళనలు చోటు చేసుకున్నాయి. భారీ ఎత్తున పోలీసులు వాహనాలు, అంబులెన్స్, ఫైరింజన్లు పాఠశాలలో మోహరించాయి. ఘటనపై మాడిసన్ పోలీసులు దర్యాప్తుచేపట్టారు. తాజా ఘటనతో అగ్రరాజ్యంలో మరోసారి తుపాకి సంస్కృతిపై చర్చ సాగింది. తుపాకీ నియంత్రణ పాఠశాలలభద్రత యుఎస్‌లో ప్రధాన రాజకీయ సామాజిక సమస్యగా మారింది. ఇటీవల కాలంలో అమెరికాలో పాఠశాలల్లో కాల్పుల ఘటనలు పెరుగుతూ వస్తున్నాయి. ఈ ఏడాదిలో మొత్తం 322 కాల్పుల ఘటనలు చోటుచేసుకున్నట్లు తేలింది.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# రాబోవు 2,3 రోజులలో వర్షం కురిసే అవకాశం

## జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి.



ఏలూరు, డిసెంబర్ 17 (ప్రభాతవార్త : తుఫాన్ కారణంగా ఏలూరు జిల్లాలో స్వల్ప మోస్తరు వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపధ్యములో కోతలు కాబడి కల్లాల్లో ఉన్న ధాన్యం రక్షణకు ఇప్పటికే 2 వేల టార్పాలిన్లు రైతులకు పంపిణీ చేశామని, మరో 500 టార్పాలిన్లు ముందస్తుగా సిద్ధం చేసినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి తెలిపారు. వర్షాలకు ధాన్యము తడవకుండా కప్పేందుకు ఇంకా అవసరమైన టార్పాలిన్లను కొనుగోలుచేసి అందించబడునన్నారు. వాతావరణ హెచ్చరికల నేపధ్యంలో పంట కోత కోసిన ధాన్యాన్ని రైతులు వెను మిల్లులకు తరలించే ఏర్పాట్లు చేసుకోవాలని, అరుదల దశలో ఉన్న ధాన్యాన్ని టార్పాలిన్లతో కప్పి తడవకుండా భద్రపర్చుకోవాలన్నారు. రాబోవు 2, 3 రోజులలో పంట కోయదలచుకున్న రైతులు సంబంధిత వ్యవసాయ శాఖ అధికారి వారి సూచనల ప్రకారమే కోతలు కోసుకోవల్సిందిగా జిల్లా యంత్రాంగం తరుపున రైతులను కోరుతున్నామన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం వారు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందన్నారు. వాతావరణ హెచ్చరికల నేపధ్యంలో జిల్లా లోని వ్యవసాయ మరియు రెవెన్యూ అధికారులు ప్రజలను అప్రమత్తం చేయాలనియు, ధాన్యం డ్రైస్ మిల్లులకు ధాన్యం తరలింపులలో రైతులకు ఏమైనా సమస్యలుంటే దగ్గరలోని వ్యవసాయ, రెవిన్యూ, పౌర సరఫరాల అధికారులను దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలన్నారు. రైతులు తమ సమస్యలను 18004256453 లేదా 08812-230448, 7702003584 నంబర్లకు ఫోన్ చేసి తెలియజేసినట్లైతే అధికారులు తగు పరిష్కార చర్యలు తీసుకుంటారన్నారు. జిల్లాలో వర్షాల నేపథ్యంలో రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని తెలియజేశారు. జిల్లాలో ఇంతవరకు 242 ధాన్యం కొనుగోలు ద్వారా 32,682 మంది రైతుల ద్వారా 2,54,521.520 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనిన రైస్ మిల్లుకు తరలించడం జరిగిందన్నారు. ఇంతవరకు రూ. 585.74 కోట్ల విలువైన ధాన్యాన్ని కొనుగోలు చేయగా అందులో ఇప్పటి వరకు రూ. 482.13 కోట్లను రైతుల యొక్క ఆధార్ అనుసంధానిత ఖాతాలలో జమ చేయడమైనదని, మరియు మిగిలిన సొమ్ము జమ చేయు ప్రక్రియలో ఉందన్నారు.

# ప్రశాంతంగా నీటి పంపిణీ సంఘాల అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎంపిక.

## - జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం: డిసెంబర్ 17 (ప్రభాతవార్త : పశ్చిమ డెల్టా నీటి పంపిణీ సంఘాల అధ్యక్షుల ఎన్నికలను పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.డిసెంబర్ 14 నిర్వహించిన నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలలో ఎంపికైన కాబడిన అధ్యక్షుల ద్వారా నేడు పశ్చిమ డెల్టా నీటి సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఎన్నుకోవడం జరిగిందన్నారు. నీటి పంపిణీ సంఘాల అధ్యక్ష, ఉపాధ్యక్షులు వరుసగా డి పి ఆర్ వి గోపాల రామకృష్ణంరాజు, అద్దా నాగరాజు, నరసాపురం గుబ్బల మద్దిరాజు, అర్థవరం అందే రామకృష్ణ, కృష్ణ రాజు, కూసంపూడి శ్రీనివాస్, భీమవరం తణుకు పెంద్యాల వై ఆర్ రామ రుద్రరాజు పుల్లం రాజు, జక్కంపూడి సతీష్, వీరవాసరం ఆకుల లీలా కృష్ణమూర్తి, ఇరింకి బలరామమూర్తి, ఉండి తోట ఫణి బాబు, మంతెన సాయి లచ్చిరాజు, అత్తిలి నల్లూరి సురేష్ కుమార్, గాదిరాజు వెంకట కృష్ణ సత్యనారాయణ రాజు, అనాకోడేరు కునాధరాజు మురళి కృష్ణంరాజు, శ్రీమతి మల్లాది గాయత్రి, పెంటపాడు బండారు వెంకట్రావు, మల్ల శ్రీరామమూర్తి, పెనుమంట్ర వెలగల బుల్లి రామిరెడ్డి, మల్ల శ్రీరామమూర్తి, పాలకొల్లు పెనుమత్స రామ్ భద్ర రాజు, దేవళ్ళ ఎస్ఎన్ రామకోటి మోహన్, ఆకివీడు గోకరాజు వెంకట శివరామరాజు, మోటుపల్లి సుబ్బారావు, మార్టేరు ఉక్కం శెట్టి సత్యనారాయణ, ఇంటి శ్రీరాముడు, సిద్ధాంతం తమ్మినీడి రామకృష్ణ వరప్రసాద్, బొబ్బిలి శ్రీనివాసరావు లు ఎంపికి అయ్యారు.

# గుండెల్లో వాయుగుండం గుబులు

- నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం
- మిల్లులకు చేరాల్సిన ధాన్యం 85 వేల మెట్రిక్ టన్నులు
- ఇంత వరకు 1300 కోట్ల రూపాయల ధాన్యం కొనుగోలు
- కడలి హెచ్చరికతో కిసాన్నులో కలవరం



రైతులను అప్రమత్తం చేస్తున్న కలెక్టర్ నాగరాణి

ప్రభాతవార్త నరసాపురం : సార్వా ధాన్యం కోతలు మొదలైనప్పటి నుంచి అధికారులు ముఖ్యంగా ఏలూరు పశ్చిమ జిల్లాల జాయింట్ కలెక్టర్లు మాగాణి క్షేత్రాల్లోనే ఉంటున్నారు. రైతులను అప్రమత్తం చేస్తూ సంచుల నుంచి 48 గంటల్లో డబ్బులు పడే వరకు ఎంతో ప్రయాస పడుతున్నారు. ఒక్క పది రోజులు మేఘం కరుణిస్తే కర్షకులు నూరు శాతం గట్టనపడేవారు. దాల్వాపంట ఆరంభంలో ప్రకృతి పగబట్టింది. నవంబర్ 15 నుండి డిసెంబర్ 15 మధ్యలో మూడు తుఫాన్లను దాటుకున్నా అందరూ భయపడినట్టే డిసెంబర్లో మరో వాయుగుండం తెరపైకి వచ్చింది. రెండు మూడు రోజులుగా విపరీతమైన చలిగాలి వీస్తోంది. పశ్చిమ ఏలూరు జిల్లాలో ఇంకా 85000 మెట్రిక్ టన్నుల ధాన్యం గట్టుకు చేరాల్సి ఉంది. ఇంతలో మబ్బులు ఉరిమాయి. మంగళవారం సాయంత్రం నుండి పలుచోట్ల వర్షం మొదలైంది. వాన జోరు కూడా పెరిగింది. దీంతో రైతుల్లో ఆందోళన మరింత పెరిగి గుండెలు గుబ్బేలుమంటున్నాయ్. డిసెంబర్ లో తుఫాను అంటే సునామీ భయం కూడా ఉంటుంది. పలు దేశాల్లో సునామీ హెచ్చరిక కూడా జారీ చేశారు. నవంబర్ డిసెంబర్ నెలలో నాలుగైదు వాయుగుండాలు గజగజ లాడించిన పెద్దగా నష్టం లేదు. ఈ తుఫాను ఏ మేరకు ఎక్కడికి తీసుకెళుతుందోనని భయపడుతున్నారు వర్షం రెండు మూడు రోజులు ఉంటే దాల్వాపంట ఆకుమడులు కొండెక్కినట్లే.

# భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు : జేసీ రెడ్డి .

అత్తిలి - డిసెంబర్ 17 ల( ప్రభాత వార్త ): అత్తిలి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద రెవిన్యూ డివిజనల్ అధికారి ఖతీబ్ కౌసర్ భానో అధ్యక్షతన జరిగిన రెవిన్యూ సదస్సుకు జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సదస్సులో పలువురు రైతుల నుంచి భూ సమస్యలు, పాస్ బుక్కు సమస్యలు, రీ సర్వే, మ్యుటేషన్ కు సంబంధించిన తదితర అంశాలపై పలువురు రైతులు నుండి 45 దరఖాస్తులను జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలు పరిష్కారం కోసం గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రైతులు సందేహాలను సదస్సుల ద్వారా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు, సలహాలను చేసారు. డాక్యుమెంట్లు లేనివారు , పూర్వం తప్పులు పడిన వాటికి సంబంధించినవి సరిచేయాలని అత్తిలి సబ్ రిజిస్టర్ ను ఆదేశించారు. రైతుల నుండి స్వీకరించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి గడువులోపుగా పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఏ విధంగా పరిష్కారం చేయాలని సూచనలు జారీ చేశారు. భూ సమస్యలపై పీజీ ఆర్ఎస్ లో వచ్చిన పిటిషన్లు కూడా మానవతా దృక్పథంతో పరిష్కరించాలని అన్నారు.



ప్రభుత్వం చేపట్టిన రెవెన్యూ సదస్సులు ఉపయోగించుకొని పట్టాదారు, భూ సమస్యలు పరిష్కరించుకోవాలని రైతులకు సూచించారు. అనంతరం రెవెన్యూ సదస్సులో సాగునీరు అందించే బోదే సమస్యపై రైతు ఇచ్చిన పిటిషన్ పై స్పందించిన జేసి క్షేత్రస్థాయిలోకి వెళ్లి బోదేను పరిశీలించారు. కొలతల రికార్డు ప్రకారం బోధెను పునరుద్దించాలని సంబంధించిన శాఖల అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. ఈ సమావేశంలో తహసిల్దార్ దశిక వంశీ, అత్తిలి సర్పంచ్ గంటా విజేత నాగరాజు , టీడీపీ అధ్యక్షుడు పూతి నీ డి శ్రీనివాసరావు , విఆర్ ఓ బేతు బాబులు మండల సర్వే, డీటీలు, సాగునీటి సంఘాల అధ్యక్షులు, సభ్యులు, గ్రామ రెవెన్యూ అధికారులు, వీఆర్ఏ లు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందన పొదుపుతో మంచి భవిష్యత్ - విద్యుత్ ను పొదుపు చేద్దాం.

## - జాతీయ ఇందన పొదుపు వారోత్సవాల్లో పాల్గొన్న శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య, చింతమనేని ప్రభాకర్, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి.



ఏలూరు టౌన్ ,డిసెంబర్ 17, ప్రభాత వార్త : జాతీయ ఇందన పొదుపు వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన ర్యాలీని శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య, చింతమనేని ప్రభాకర్ లతో కలిసి జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి జెండాఊపి ప్రారంభించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నుండి ఫైర్ స్టేషన్ సెంటర్ మీదుగా ఆర్.ఆర్. పేటలోని విద్యుత్ భవనం వరకు విద్యార్థులు, అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందనపొదుపై అవగాహన కలిగించే పోస్టర్లను, కరపత్రాలను ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, బడేటి రాధాకృష్ణయ్య(చంటి), జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి మాట్లాడుతూ ఇందనాన్ని పొదుపుచేయడం ద్వారా భావి తరాలకు మంచి భవిష్యత్ ను ఇవ్వవచ్చని అవసరమైన సమయంలోనే విద్యుత్ ఉపయోగించుకోవడం ద్వారా విద్యుత్ ను ఆదా చేయాలని సూచించారు. ఇంధన వనరుల పరిరక్షణ బాధ్యత ప్రతిఒక్కరిదని ఆమె స్పష్టం చేశారు. ప్రజల్లో ఇంధన పొదుపుపై అవగాహన కలిగించేందుకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 20 వరకు జాతీయ ఇందన పొదపు వారోత్సవాలు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య(చంటి) మాట్లాడుతూ భావితరాల అభివృద్ధికోసం ప్రతిఒక్కరూ విద్యుత్ ను పొదుపుగా వినియోగించాలన్నారు. ఇంధనపొదుపుపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగివుండాలన్నారు. సూర్య ఘర్ లాంటి పథకాల ద్వారా లబ్దిపొందాలని సూచించారు. గృహోపయోగాలకు స్టార్ రేటెడ్ ఉన్న ఎల్.ఇ.డి బల్బులు, నాణ్యమైన విద్యుత్ పరికరాలను కొనుగోలు చేసుకుని వినియోగించుకోవాలన్నారు. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ విద్యుత్ ఆదా చేయాలని, సోలార్ ఇంధనపథకానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సాహం ఇస్తున్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. డబ్బును పొదుపుచేసుకునే విధంగానే విద్యుత్ ను కూడా అవసరాలమేరకు విద్యుత్ ను పొదుపు చేసుకోవాలని సూచించారు. ఎపిఇపిడిసిఎల్ ఎస్ఇ పి. సాల్మన్ రాజు మాట్లాడుతూ జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా విద్యుత్ వినియోగంపై గ్రామాల్లో జానపధ కళాకారులు, జనవిజ్ఞాన వేదిక కార్యకర్తలతో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం పోటీలు నిర్వహిస్తున్నామని, అదే విధంగా స్వయంసహాయ సంఘాల మహిళా బృందాలతో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఇంధన సంరక్షణ పద్ధతులు, స్టార్ రేటెడ్ గృహోపకరణాల ప్రయోజనాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎలక్ట్రికల్ డిఇ కె.ఎం. అంబేద్కర్, డిఇఇ పి. రాజకుమారి, ఎఇ పి. ప్రసన్నవల్లి, డిఇఇ బి.వి. కృష్ణరాజ, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎస్.ఎస్. కృపావరం, సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# భక్తులతో కిటకిటలాడిన మద్ది దేవస్థానం

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : మండలంలోని గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయస్వామి వారి దేవస్థాణం మంగళవారం భక్తులతో కిటకిటలాడింది. స్వామివారికి ప్రీతికరమైన రోజు కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు జరిపారు. నిత్యాన్నదాన సత్రంలో భక్తులకు అన్నప్రసాద వినియోంచేశారు. కాగా, దేవస్థానానికి వివిధ సేవల రూపేణా రూ. 1,18,100లు ఆదాయం లభించింది. స్వామివారిని సినీ దర్శకుడు వంశీ దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించారు. ఆలయ పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ ప్రసాదాలు అందజేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ పర్యవేక్షకులు



కృష్ణ సౌకర్యాలు కల్పించినట్లు ఈవో ఆర్వి. చందన తెలిపారు.

# రైతుల సమస్యలు పరిష్కారం రెవెన్యూ సదస్సులో లభిస్తుంది

చింతలపూడి.. ప్రభాతవార్త : రైతుల భూ సమస్యలు పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సు లను ప్రభుత్వం నిర్వహిస్తుంది అని చింతలపూడి మండల తహసిల్దార్ డి.ప్రమద్వర అన్నారు.మంగళవారం చింతలపూడి మండలం రేచర్ల,తీగల వంచ గ్రామాల్లో రెవెన్యూ సదస్సు లు నిర్వహించారు. ఈ సదస్సు లో పాల్గొన్న తహశీల్దార్ డి. ప్రమద్వర మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న రైతుల భూముల సమస్యలు కు పరిష్కారం రెవెన్యూ సదస్సుల ద్వారా లభిస్తుంది అని,ఏమైనా సమస్యలు ఉంటే లిఖిత పూర్వకంగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సదస్సు లో సర్పంచ్ శివ



రామ కృష్ణ,కూటమి నాయకులు కె.శ్రీనివాస్,వెంకటేశ్వరావు, రాజేష్,రాఘవరావు,సతీష్ తదితరులు పాల్గొన్నారు .

# సుస్థిర అభివృద్ధిపై రెండో విడత శిక్షణ

అత్తిలి - డిసెంబర్ 17 ( ప్రభాత వార్త ) :అత్తిలి మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో అత్తిలి మండలం లోని మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులకు, గ్రామ సచివాలయ కొన్ని శాఖల సిబ్బందికి ఎల్ ఎస్ డి జి సుస్తిర అభివృద్ధి లక్ష్యాల పై 2వ బ్యాచ్ మెదటి రోజు శిక్షణ ఇచ్చారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికి తీసుకొనవలసిన చర్యలు, 9 థేమ్స్ లక్ష్యములు ప్రజారోగ్య లక్ష్యములు మరియు ఎల్ ఎస్ డి జి నకు సంబందించి శిక్షణ ఇచ్చారు. , శిక్షణ ను ఎంపీడీఓ పి.శ్యామ్యూల్ పారరంభించారు. విస్తరణ అధికారి ఎం.శ్రీనివాసరావు ,మండలంలోని మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ కొన్ని శాఖల సిబ్బింది కార్యాలయ సిబ్బంది పంచాయతీ రాజ్ ఏ యి చైతన్య బాబు,.ఎమ్ ఈ ఓ -1 రమేష్, ఎమ్ ఈ ఎమ్ ఈ ఓ -2 యమ్విఎస్కె ప్రసాద్, ఆరోగ్య కేంద్రం



మెడికల్ ఆఫీసర్స్ పి. కిరణ్, కే. నాగరాజు,మండల అగ్రికల్చర్ అధికారి టి. కే.రాజేష్, సి. హెచ్ రమేష్ కుమార్, ఎపిఎం ఎస్ కె . మొహమ్మద్, ఐసిడిఎస్ సూపెర్వైజర్ కే. కుమారి, మంచిలిఆరోగ్య కేంద్రం ఖ్ కే.శాంతి మూర్తి,మండల పరిషత్ కార్యాలయ పరిపాలన అధికారి జి కే.అన్నపూర్ణేశ్వరి సీనియర్ అసిస్టెంట్ పి వి ఎస్ ఎన్ మూర్తి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వాలు కొత్త పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి

ఏలూరు టౌన్ , డిసెంబర్ 17, ప్రభాత వార్త : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వర రావు డిమాండ్ చేశారు. ఏలూరు స్థానిక కోట దిబ్బ సర్వీస్ రిజర్వాయర్ వన్ వద్ద మంగళవారం ఉదయం 43వ జాతీయ పెన్షనర్స్ దినోత్సవం ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగింది. బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పాత పెన్షన్ విధానం సాధించేవరకు అలాగే కార్పొరేషన్ లో ఖాళీగా ఉన్న పోస్టులలో ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగ సిబ్బంది నీ రెగ్యులర్ చేసే వరకు ఏఐటియుసి పోరాడుతాదని తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని బండి వెంకటేశ్వర రావు ఆవిష్కరించగా యూనియన్ పతాకాన్ని మధ్యాహ్నపు దుర్గారావు ఆవిష్కరించారు. అంబేద్కర్ విగ్రహానికి వాటర్ సప్లై ఏ ఈ సాయి పూలమాలవేసి మొక్కలు నాటారు. మహాత్మా గాంధీ విగ్రహానికి దేవి పూలమాలవేసి నివాళులర్పించారు. భారతదేశంలో పెన్షన్ సాధించిన చంద్ర చూడ్ మరియు నకార చిత్రపటాలకు స్థాపానికి నాయకులు కార్యకర్తలు పుష్పమాలలు వేశారు. కార్యక్రమానికి యూనియన్ ప్రధాన కార్యదర్శి ఏ అప్పలరాజు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఏఈ సాయి ఇన్స్పెక్టర్ సిహెచ్ హరినాథ్ బాబు యూనియన్ కోశాధికారి బి నారాయణరావు తదితరులు మాట్లాడారు. ఏలూరు నగరపాలక సంస్థ ఎస్ ఈ రాజేంద్ర కృష్ణ ,డి ఈ ఈ రజాక్




యూనియన్ కార్యకర్తలు ఎస్ఎం వి సుబ్బారావు, లోమి, నారా శ్రీను, కందుల శ్రీనివాస్, షేక్ అలీ, నవాబ్, పిట్టరు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ చైర్మన్ను కలిసిన మాలల పోరాట సమితి నాయకులు

ప్రభాతవార్త నరసాపురం : మాలల న్యాయ పోరాట సమితి అధ్యక్షులు ఆధ్వర్యంలో విజయవాడ లో జాతీయ ఎస్సి కమిషనర్ చైర్మన్ కిషోర్ మక్వానా ను కలసి ఎస్సీ జనాభా ఎస్సీ ఉప కులలు వారీగా అధ్యనము చేయాలనీ షెడ్యూల్ కులాల వర్గీ కరణ రద్దు చేయాలి అని మెమోరాండం ఇచ్చారు. ఈ కార్యక్రమం లో న్యాయవాది సోడ దాసి శ్రీధర్ అధ్యక్షులు మాలల న్యాయ పోరాట సమితి నర్సాపురం నియోజకవర్గం దొండపాటి స్వాములు. పాకెర్ల కిరణ్ వర్ధనపు సుధాకర్ చొప్పల జగదీష్ టి సురేష్ దొండపాటి రవి నల్లి బుల్లిరాజు సోడ దాసి జైపాల్ గోరికల్ల దీన మనసు తదితరులు పాల్గొన్నారు.



# భూ సమస్యల పరిష్కారమే కూటమి ధ్యేయం - రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే కామినేని

కైకలూరు,డిసెంబర్ 17 (ప్రభాతవార్త) :వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో పెట్టిన భూ వివాదాల చిచ్చును పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం నడుం బిగించిందని,'ప్రజల వద్దకే పాలన' తరహాలో ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని కైకలూరు ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం మండలంలోని ఆటపాక గ్రామంలో జరిగిన రెవిన్యూ సదస్సులో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల వద్దకే పాలన అనే విధంగా ఒక మండల మేజిస్ట్రేట్ మరియు అన్ని శాఖల అధికారులు మీ వద్దకు వచ్చారని,కావున ప్రజలందరు మీ యొక్క సమస్యలు వివరించి పరిష్కరించుకోవాలని కోరారు. ఈ సదస్సు లో ముఖ్య అంశం మీ భూమి - మీ హక్కు గ్రామ స్థాయిలో భూములను సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారుల బృందం ప్రతి రెవిన్యూ గ్రామాన్ని సందర్శిస్తుందన్నారు. ఈ సమయంలో తమ భూములకు సంబంధించి సమస్యలను పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు. మీ సమస్యలను పరిష్కార దిశగా తీసుకువెళ్ళటమే కూటమి ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విట్టల్ రావు,కూటమి నాయకులు,




ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పిండ మార్పిడి ద్వారా ఒంగోలు పెయ్య దూడ జననం

పోడూరు, డిసెంబర్-17, ప్రభాతవార్త: మండల కేంద్రం పోడూరుకు చెందిన తాడి వెంకట శ్రీనివాసరెడ్డికి చెందిన క్రాస్ బ్రీడ్ ఒంగోలు ఆవుకు పిండ మార్పిడి ప్రక్రియ ద్వారా ఒంగోలు పెయ్య దూడ జన్మించినట్లు స్థానిక వెటర్నరీ వైద్యులు డా.ఎల్ ఫణి కుమార్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 4వ తేదీన ఒంగోలు పిండాన్ని పిండ మార్పిడి ప్రక్రియ చేయడం జరిగిందన్నారు. గర్భకాలం అనంతరం డిసెంబర్ 17వ తేదీన ఒంగోలు పెయ్య దూడ జన్మించింది అని తెలిపారు. జిల్లాలో ఇదే మొదటిసారి పిండ మార్పిడి ప్రక్రియ ద్వారా పెయ్య దూడ జన్మించడం జరిగిందన్నారు. ఈ ప్రక్రియకు



సహకరించిన జిల్లా పశువైద్యాధికారి డా. మురళీకృష్ణ, డిడి డాక్టర్ ఎల్కే సుధాకర్, ఈ ఓ డి ఎల్ డి ఓ డాక్టర్ జేసురత్నం, పోడూరు ఏడి డా. జయకర్ తదితరులు డాక్టర్ పని కుమార్ కు అభినందనలు తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన తణుకు ఎమ్మెల్యే అరిమిల్లి

తణుకు డిసెంబర్ 17: ( ప్రభాత వార్త ): తణుకు నియోజకవర్గంలోని వివిధ రకాల లబ్దిదారులకు, బాధితులకు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం స్థానిక ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ చేతులమీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా 24 మందికి గాను దాదాపు 22,,49,487 రూపాయల చెక్కులు బాధితులకు అందించామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఆరిమిల్లి రాధాకృష్ణ గారు మాట్లాడుతూ ఎవరైతే వైద్యం కోసం సొంత డబ్బులతో వైద్యం చేయించుకున్నారో వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రియంబర్స్మెంట్ మంజూరు చేసి 24 మందికి ఈరోజు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయడం జరిగిందని అన్నారు.



## నేడే నూజివీడులో మామిడి సదస్సు

చాట్రాయి, డిసెంబర్17, ప్రభాతవార్త : నూజివీడు మామిడి పరిశోధన కేంద్రంలో ఈనెల 18న మామిడి రైతులు మరియు వ్యాపారులతో ఉదయం సదస్సు నిర్వహించనున్నట్లు ఉద్యానవనశాఖ అధికారిణి హేమ చెప్పారు. డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ మార్కెటింగ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, మార్కెటింగ్ డిపార్ట్మెంట్ సంయుక్తంగా ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె వివరించారు. సమావేశంలో ముఖ్యంగా నూజివీడు మార్కెట్ యార్డ్ నందు మామిడి మార్కెట్ ఏర్పాటు చేయడంపై అందరూ అభిప్రాయాలు సేకరించేందుకు నిర్వహించనున్నట్లు ఆమె చెప్పారు. సమావేశంలో మామిడి రైతులు, వ్యాపారులు తగు సూచనలు సలహాలు ఇవ్వాల్సిన అవసరం ఉందని వారు సూచనలు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని అందువల్ల తప్పక హాజరు అవ్వాలని ఆమె కోరారు.

## పోతనపల్లి లో సారా పట్టివేత



చాట్రాయి, డిసెంబర్ 17, ప్రభాతవార్త చాట్రాయి మండలం పోతనపల్లి చిన్న తండాలో జరిపిన దాడులలో దేశావతు రంగమ్మ వద్ద 10 లీటర్ల నాటు సారాయి ని స్వాదిన పరచుకొని నాటు సారాయి తయారికి సిద్ధముగా ఉంచిన 400 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి కేసు నమోదు చేసినట్లు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఏ.మస్తానయ్య గారు తెలిపినారు. చాట్రాయి మండలంలో బెల్ట్ షాపులు నిర్వహించే వారి పైన నాటు సారాయి తయారుచేసిన అమ్మిన కలిగి ఉన్న నేరమని నాటు సారా తయారీకి ఉపయోగించే బెల్లం సప్లై చేసే వ్యాపారుల పైన మరియు నాటు సారా తయారీ ఉపయోగించే బెల్లపు ఊట కలిగి ఉన్న భూ యజమానుల పైన కూడా కేసులు నమోదు చేస్తామని చెప్పారు.

## సుస్థిర అభివృద్ధిపై రెండో విడత శిక్షణ .

అత్తిలి - డిసెంబర్ 17 ( ప్రభాత వార్త ):అత్తిలి మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో అత్తిలి మండలం లోని మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులకు, గ్రామ సచివాలయ కొన్ని శాఖల సిబ్బందికి ఎల్ ఎస్ డి జి సుస్థిర అభివృద్ధి లక్ష్యాల పై 2వ బ్యాచ్ మెదటి రోజు శిక్షణ ఇచ్చారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికి తీసుకొనవలసిన చర్యలు, 9 థేమ్స్ లక్ష్యములు ప్రజారోగ్య లక్ష్యములు మరియు ఎల్ ఎస్ డి జి నకు సంబందించి శిక్షణ ఇచ్చారు. , శిక్షణ ను ఎంపీడీఓ పి.శ్యామ్యూల్ పారరంభించారు.విస్తరణ అధికారి ఎం.శ్రీనివాసరావు ,మండలంలోని మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ కొన్ని శాఖల సిబ్బంది కార్యాలయ సిబ్బంది ,పంచాయతీ రాజ్ ఇంజనీర్లు,ఎంపీపీ కార్యాలయ పరిపాలన అధికారి సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెన్షనర్స్-డే



పెనుమంట్ర, డిసెంబర్-17, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు జాతీయ పెన్సనర్స్-డే సమావేశం మండల పెన్సనర్స్ అధ్యక్షులు తామాడ సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కార్యదర్శి పాలా నాగ వర ప్రసాదరావు ప్రధాన కార్యకలాపల నివేదిక సమర్పించి, ఆమోదించారు. పెన్సనర్స్ ఆరాధ్యులు డి ఎస్ నకార కు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి పి. కేశవరెడ్డి, ఉపాధ్యక్షులు కె. సత్యనారాయణ మూర్తి, కార్యదర్శి ఎస్ నందనకుమార్. వి. సర్వేశ్వరరావు, కె. నర్సిరెడ్డి. కె. లక్ష్మీనారాయణ, పి అమర్నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తాడువాయి ఆంధ్రా సుగర్ తాత్కాలిక నిలిపివేత

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : మండలంలోని తాడువాయి ఆంధ్రా సుగర్ లిమిటెడ్ కర్మాగారాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తున్నామని ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్ విశ్వనాథకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కర్మాగారం సామర్థ్యానికి సరిపడా చెరకు అందుబాటులో లేదని, ఈ నేపథ్యంలో 2025-26 సీజన్‌కు చెరకు గానుగను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

## జంగారెడ్డిగూడెంలో పెన్షనర్స్ దినోత్సవం



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలో మంగళవారం రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ పెన్షనర్స్ దినోత్సవం అధ్యక్షుడు సమయమంత్రి రాధాకృష్ణ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. కార్యదర్శి కే.నాగేశ్వరరావు స్వాగతం పలికి, కార్యదర్శి నివేదికను సమర్పించారు. ముఖ్య అతిథులుగా ఏటీవో కే.చంద్రయ్య, ఎస్టీవో ఎస్.చినబాబు, ఎస్బీఐ చీఫ్ మేనేజర్ ఎ.రాజేష్, , రామచంద్ర మ్యాథ్స్ సొసైటీ చైర్మన్ , రామచంద్ర మ్యాథ్స్ సొసైటీ చైర్మన్ బీవీకృష్ణారావు రిటైర్డ్ ఎంప్లాయిస్‌కు ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు. అనతరం పదవీ విరమణ చేసిన తొమ్మిది మంది రిటైర్డ్ ఎంప్లాయిస్‌ను ఘనంగా సన్మానించారు. అసోసియేట్ ప్రెసిడెంట్ ఎం.అయ్యన్న, కే.రఘురామ్, కే.బాలకృష్ణ, కే.త్రినాథ్ రావు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి చక్కటి వేదిక రెవెన్యూ సదస్సులు

# కలెక్టర్ చదలవాడ నాగరాణి



పెనుమంట్ర, డిసెంబర్-17, ప్రభాతవార్త: భూ సమస్యల పరిష్కారానికి చక్కటి వేదిక రెవెన్యూ సదస్సులు అని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. మంగళవారం ఆచంట మండలం ఆచంట వేమవరం గ్రామంలో పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన రెవిన్యూ సదస్సులో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. ప్రతి ఒక్క రైతు బాధ్యత గల పౌరుడిగా నీటి తీరువా చెల్లించుకోవాలని కోరారు. అలాగే భూ బదలాయింపులు కాకుండా ప్రతి ఒక్కరూ భూములను విక్రయించిన, ఏ ఇతర కారణాలతో బదలాయింపు చేసిన రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు. భూ హక్కుల వివరాలను గ్రామాల్లో ప్రజలకు అధికారులు తెలియజేయాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. ఈనెల 14వ తేదీ నుండి జనవరి 8 వరకు నిర్వహించే రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రీ సర్వే, అడంగల్లు లో చేర్పులు మార్పులు, సర్వే నంబర్లు తప్పుగా వేయడం, ఆర్ఎస్ఆర్ రికార్డులు, భూమి కొనుగోలు, విక్రయాల తదుపరి పేర్ల మార్పిడి, ఆక్రమణలు, నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించిన వాటి వివరాలు తెలుసుకోవడానికి రెవిన్యూ సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ప్రజలు నేరుగా వచ్చి తమ వినతిపత్రాల ద్వారా రికార్డులలో పరిస్థితిని తెలుసుకోవచ్చన్నారు. డిసెంబర్ 14 తొలి రోజున జిల్లాలో 24 గ్రామ రెవెన్యూ సదస్సులను నిర్వహించి ప్రజలు, రైతుల నుంచి 268 అర్జీలను స్వీకరించడం జరిగిందన్నారు. ప్రతి అర్జిని 33 రోజుల్లోగా పరిష్కారం లభిస్తుందని ఆమె తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సాపురం ఆర్డీవో దాశిరాజు, ఆచంట తహసిల్దార్ జి.కనకరాజు, ఎంపీడీవో వి.పూర్ణ బాబ్జి, గ్రామ సర్పంచ్ జక్కంశెట్టి చంటి, సబ్ రిజిస్ట్రార్ కె. వెంకటపతిరావు, సెక్రటరీ పి.చంద్రశేఖర రావు, ఎంఈఓ పి.రాజేంద్రప్రసాద్, డిటిలు కృష్ణారావు, రాజ్యలక్ష్మి, ఎంపీటీసీ లు జి లక్ష్మి, వి పద్మ, ఎంపీపీలు సూర్య కుమారి, నాగరాజు, రెవిన్యూ సిబ్బంది , రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులే జాతిరత్నాలు



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : విద్యార్థులే జాతిరత్నాలు, మాతృభాషలో విద్యను అభ్యసించడం ద్వారా మంచి అవగాహణతో విషయ పరిజ్ఞానం పెంచుకుని జాతి రత్నాలుగా ఎదగాలని బాలుర ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాడు ఎం.విజయప్రకాష్ అన్నారు. ఏలూరులో జరిగిన అమరజీవి పొట్టిశ్రీరాములు ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా స్థాయిలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన వ్యాసరచన, డిబేట్, క్విజ్ పోటీల్లో ఈ పాఠశాల నుంచి పాల్గొన్న విద్యార్థులకు జిల్లా స్థాయిలోనే క్విజ్‌లో ప్రథమ స్థానం సాధించిన 9వ తరగతి విద్యార్థిని మల్లవరపు శ్రీప్రియ, వ్యాసరచనలో తృతీయ స్థానం సాధించిన వల్లూరి సాయిప్రసన్నలు రెండు బహుమతులు గెలుచుకున్నారు.ఏలూరు జిల్లా విద్యాశాఖాధికారిణి వెంకటలక్షమ్మ చేతుల మీదుగా వీరు బహుమతులను స్వీకరించారు. ఈ సందర్భంగా మంగళవారం హైస్కూలులో వారికి అభినందన సభ నిర్వహించారు. ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయుడు విజయప్రకాష్, పాఠశాల పేరెంట్స్ కమిటి చైర్మన్ చిక్కాల సత్యనారాయణ, గణిత ఉపాధ్యాయులు ఐవీఎస్ఆర్‌కే.ప్రసాద్ మాట్లాడారు.

## బధిర క్రీడాకారులకు ఎమ్మెల్యే ఆరిమిల్లి ఆర్థిక చేయూత




తణుకు, డిసెంబర్ 17 (ప్రభాత వార్త): ఈనెల 18, 19 తేదీల్లో కాకినాడలో జరిగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మూడో డెఫ్ టీ%-%20 క్రికెట్ టెర్నమెంట పోటీలకు హాజరయ్యే బధిర క్రీడాకారులకు తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆర్థిక సాయం చేశారు. మంగళవారం తణుకులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రూ. 24 వేలు నగదును అందించి టోర్నమెంటులో విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాధాకృష్ణ మాట్లాడుతూ దివ్యాంగులు మానసిక స్థైర్యంతో అన్ని రంగాల్లో ముందు ఉండాలన్నారు. దివ్యాంగుల ప్రతిభను గుర్తించి, మెరుగు పరచేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు తేతలి గ్రామానికి చెందిన ఫెడరేషన్ వైస్ ప్రెసిడెంట్ టి.రాము, కోశాధికారి ఆర్.ఉమామహేష్, కె.వరప్రసాద్, పీవీఆర్ శంకర్, కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలు స్వశక్తితో ఎదగాలి,- కలెక్టర్ చదలవాడ నాగరాణి



**పెనుమంట్ర, డిసెంబర్-17, ప్రభాతవార్త,:** ఆడపిల్లలు బాగా చదివి, స్వశక్తితో ఎదగాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. మంగళవారం ఆచంట మండలం ఆచంట వేమవరం గ్రామంలోని జె.ఎన్.బి.ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. నేరుగా తరగతి గదిలోని విద్యార్థుల వద్దకు వెళ్లి వారి చదువు వివరాలను అడిగి తెలుసుకున్నారు. చదువుకుంటేనే మంచి భవిష్యత్తు ఉంటుందని, ఆడపిల్లలు స్వసక్తితో ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేయాలన్నారు. హై స్కూల్ స్థాయిలో 9,10 తరగతులు చాలా కీలకమని, లెక్కలు, ఫి జిక్స్, సైన్స్ సబ్జెక్టుల నందు మంచి పట్టు సాధించాలన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణత అనంతరం ఏ ఏ కోర్సుల్లో చేరితే ఏ ఏ ప్రయోజనాలు ఉంటాయో ముందుగానే ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. చదువుతో పాటు క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని, ఇది జీవితంలో ఉన్నతంగా ఎదగడానికి ఎంతో తోడ్పడుతుందన్నారు. పదవ తరగతి తర్వాత పాలిటెక్నిక్, ఐటిఐ వంటి కోర్సులు అభ్యసించడం వలన త్వరితగతిన ఉద్యోగ అవకాశాలను పొందవచ్చునని తెలిపారు. అనంతరం క్రీడా మైదానాన్ని పరిశీలించి, మైదానం అభివృద్ధికి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. హై స్కూల్ ప్రాంగణంలో నిరుపయోగంగా ఉన్న వాటర్ ట్యాంక్ ను వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా ఆర్డబ్ల్యూఎస్ అధికారిని ఆదేశించారు. హై స్కూల్ ముందు భాగంలో ప్రహరీ నిర్మాణానికి ఇబ్బంది లేకుండా ఆక్రమణలు ఏమైనా ఉంటే గుర్తించి వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్డీవోను ఆదేశించారు. అనంతరం మధ్యాహ్న భోజనంలో వడ్డించిన ఆహార పదార్థాలను ఆర్డీవో దాసిరాజుతో కలిసి ఉపాధ్యాయులు, అధికారులు, విలేకరుల సమక్షంలో రుచి చూసి, బాగున్నాయని తెలిపారు. పిల్లలందరూ తప్పనిసరిగా పాఠశాల నందే మధ్యాహ్నం భోజనం చేసేలా చూడాలని హెచ్ఎం కి తెలిపారు.అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి మెడికల్ అధికారిని వైద్య సేవలపై ఆరా తీశారు. పేద వర్గాల ప్రజలకు వైద్యం చేరువుగా ఉండేలా వైద్య సిబ్బంది ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలన్నారు. ఆసుపత్రుల నందు ప్రసవాలు పెంపుకు కృషి చేయాలన్నారు. ఆసుపత్రి నందు అన్ని వార్డులను పరిశీలించి గర్భిణీ స్త్రీలకు అందుతున్న వైద్య సహాయంపై వారితో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ దాసిరాజు, ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ ఏ.పూజ, ఎంఈఓ పి.రాజేంద్రప్రసాద్, ప్రధానోపాధ్యాయురాలు ఎన్.కృష్ణవేణి, సర్పంచ్ జక్కంశెట్టి చంటి, ఎంపీటీసీలు జి.లక్ష్మి, వి.పద్మ, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

## వీఐపీ దర్శనం ఇప్పిస్తానని నగదు కాజేసిన కేటుగాళ్లు అరెస్టు



తణుకు, డిసెంబర్ 17 (ప్రభాత వార్త): తిరుమల తిరుపతి దేవస్థానంలో వీఐపీ దర్శనం ఇప్పిస్తానని నమ్మించి రూ. 31 వేలు నగదు కాజేసిన ఇద్దరు అంతరాష్ట్ర ముఠా సభ్యులను సోమవారం తణుకు పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. తణుకు పట్టణ ఎస్సై కె.చంద్రశేఖర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తణుకు పట్టణానికి చెందిన కలిశెట్టి సూర్యప్రకాష్ అనే వ్యక్తి తిరుపతి దర్శనం కోసం తణుకు ఎమ్మెల్యే కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. అయితే హైదరాబాదు కాటేదాన్‌లో నివాసం ఉంటున్న గునిశెట్టి రాజకుమార్ అలియాస్ విజయకుమార్ గత నెల 13న కలిశెట్టి సూర్యప్రకాష్ అనే వ్యక్తికి ఫోన్ చేసి తిరుమల తిరుపతి దేవస్థానంలో వీఐపీ దర్శనం ఇప్పిస్తానని నమ్మబలికాడు. ఇందుకు రూ. 31 వేలు ఇవ్వాలని అదే ప్రాంతానికి చెందిన తన మిత్రుడు వైట్ల సురేష్ గూగుల్ పే నెంబర్ ఇచ్చాడు. దీంతో సూర్యప్రకాష్ నమ్మి రూ. 31 వేలు చెల్లించాడు. అప్పటి నుంచి ఫోన్ తీయకుండా కాలయాపన చేస్తుండటంతో అనుమానం వచ్చిన సూర్యప్రకాష్ తణుకు ఎమ్మెల్యే కార్యాలయంలో వాకబు చేయగా రాజకుమార్, సురేష్ పేర్లతో ఎవరు లేరని చెప్పడంతో తనను మోసం చేసి డబ్బులు తీసుకున్నట్లు గుర్తించారు. దీనిపై ఎమ్మెల్యే కార్యాలయంలో పీఏగా పని చేస్తున్న బేతిన వేణుగోపాల్ సురేష్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితులు గత కొంతకాలంగా సామాజిక మాధ్యమాల్లో వచ్చే ప్రకటనలు, పత్రికల్లో వచ్చే వార్తల ద్వారా సమాచారం సేకరించి మోసపూరిత మాటలు చెప్పడం, ప్రేమ పేరుతో మోసం చేయడం వంటి నేరాలపై తెలంగాణా రాష్ట్రంలోని కూకట్ పల్లి, ఎల్బీ నగర్, సూర్యాపేట పోలీసు స్టేషన్లతోపాటు ఆంధ్రప్రదేశ్‌లోని పాలకొల్లు, నూజివీడు, విజయవాడల్లో పలు చీటింగ్ కేసుల్లో పలుమార్లు అరెస్సై జైలుకు వెళ్లి తిరిగి మళ్లీ నేరాలకు పాల్పడుతున్నట్లు చెప్పారు. తాడేపల్లిగూడెం డీఎస్పీ డి.విశ్వనాథ్, తణుకు పట్టణ సీఐ కె.కొండయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి నిందితులను అరెస్టు చేశారు. వారి వద్ద రెండు సెల్ ఫోన్లు, రూ. 3220 నగదు సీజ్ చేసినట్లు ఎస్సై చంద్రశేఖర్ వివరించారు. ఈ కేసులో సహకరించిన ఏఎస్సై ఎస్.శ్రీధర్, హెడ్‌కానిస్టేబుల్ ఎంవీవీ సత్యనారాయణ, కానిస్టేబుళ్లు టి.రవి, డి.వెలగేశ్వరరావు, ఎస్కే అక్బర్‌లాల్, జీఎంఎం మురళి, ఎన్.అప్పారావులను అభినందించారు.

# పెన్షనర్ల సమస్యల సాధన కోసం కృషి చేస్తా.

## - టీచర్ ఎమ్మెల్సీ గోపి మూర్తి



భీమవరం డిసెంబర్ 17 ప్రభాతవార్త : పెన్షనర్ల హక్కులు, డిమాండ్ల సాధన కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఉభయ గోదావరి జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి అన్నారు. జాతీయ పెన్షనర్స్ దినోత్సవం సందర్భంగా ఏపీ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ భీమవరం యూనిట్ ఆధ్వర్యంలోఎన్ ఎస్ ఎస్ పాల్ అధ్యక్షతన జరిగిన సభకు గోపీమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పెన్షన్ ఉద్యోగి ప్రాథమిక హక్కు. ఎవరి దయా భిక్ష కాదు. పెన్షన్ గత సేవలకు ప్రతిఫలం మాత్రమే. పెన్షన్ రద్దుచేసే అధికారం ఏ ప్రభుత్వానికి లేదు అని పేర్కొన్నారు. తన గెలుపుకు పెన్షనర్స్ ఎంతో కృషి చేశారని అన్నారు అంతకు ముందు డి.ఎస్ నకార మరియు వైవీ చంద్రచూడ్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఉప ఖజానా అధికారి అల్లూరి రవివర్మ మాట్లాడుతూ పెన్షనర్స్ కు ఏ సమస్య వచ్చినా తనవద్దకు నేరుగా రావచ్చని ఎల్లప్పుడూ తాను అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి. జేమ్స్, డా. ఎస్ ఎస్ ఎన్ రాజు మాట్లాడుతూ 70,75 సంవత్సరాలకు ఇచ్చే అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ గత ప్రభుత్వం తగ్గించిందని దానిని పునరుద్దరించవలసిన అవసరం ఉందని పెండింగ్ డి.ఎ. లు వెంటనే మంజూరు చేయాలని పేర్కొన్నారు. యూనిట్ కార్యదర్శి సీతారామరాజు, కోశాధికారి సూర్యనారాయణ మాట్లాడుతూ వెంటనే పి ఆర్ సి కమిటీని నియమించి ఐ ఆర్ ప్రకటించాలని డిమాండ్ చేసారు. అనంతరం 9 మంది సూపర్ సీనియర్ పెన్షనర్స్ దండు తమ్మిరాజు, పి .సూర్యనారాయణ రాజు, కలిదిండి గోపాలకృష్ణంరాజు, మంతెన సత్యనారాయణ రాజు, విప్పర్తి అన్నపూర్ణమ్మ, కె .మోజెస్, డి .నాగముని, జి .విశ్వనాథం, ఎం .ఎస్ .ఎన్ .రాజు గార్లకు సన్మానం జరిగింది. ఈ కార్యక్రమం లో యు టి ఎఫ్. జిల్లా అధ్యక్షులు విజయరామరాజు, గౌరవ అధ్యక్షులు పట్టాభిరామయ్య, పెన్షనర్స్ జిల్లా కోశాధికారి రవిప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరి ఎ.యు. భాస్కరరావు, అప్పన సత్యనారాయణ, కె.చంద్రరావు, ముత్యాలరావు, జయరాజు, ఆర్ .ఎస్ .సూర్యనారాయణ, భూలక్ష్మి, డి వి ఎస్ ఎన్ రాజు, లక్ష్మీరావు, వీరాస్వామి, జె .వి .సుబ్బారావు, భట్టిప్రోలు శ్రీనివాసరావు, అలుగు ఇజ్రాయెల్ రాజు, శ్రీరంగరాజు, బి.చైతన్యప్రసాద్, రామలింగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న పంట పరిశీలన



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : మండలంలోని పేరంపేట, పంగిడిగూడెం గ్రామాల్లోని మొక్కజొన్న పంటను మంగళవారం ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కే.ఫణికుమార్, మండల వ్యవసాయాధికారి కేవీఎన్.పోశారావు పరిశీలించారు. మొక్కజొన్న పంట విత్తనం నాటి నుంచి 35 రోజుల వ్యవధిలో ఉన్నట్లు గమనించారు. మొక్కజొన్నకు గులాబీ రంగు పురుగు, కత్తెర పురుగు ఆశించడం, జింకు లోపాన్ని గుర్తించారు. డాక్టర్ ఫణికుమార్ మొక్కజొన్న పంట సస్యరక్షణకు రైతాంగం తీసుకోవాలసిన జాగ్రత్తలను వివరించారు. మండల వ్యవసాయాధికారి పోశారావు మాట్లాడుతూ ఈ రబీ సీజన్‌లో ప్రతీ రైతు ఈ పంట నమోదు చేయించుకోవాలని రైతులకు తెలిపారు.

## విశ్రాంతి ఉద్యోగులు యువతకు మార్గదర్శిగులుగా ఉండాలి



ఆగిరిపల్లి డిసెంబర్17 ప్రభాతవార్త: ఆగిరిపల్లి మండలం లో ఉన్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సమీపంలోనీ ఎలిమెంటరీ స్కూలు లో మండల పెన్షన్దారుల సమావేశం మంగళవారంనిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, సంఘ అధ్యక్షుడు పెన్షనర్స్ పితామహుడు డి.కె నక్రా చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు సర్వేశ్వరరావు, ఆనంద్ కుమారులుమాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులు కొత్తగా చేరే ఉపాధ్యాయులకు మార్గదర్శకులుగా ఉండాలని, మీ సలహాలు సూచనలు యువతకు ఉపయోగంగా ఉండాలని, మండలంలోని ఏ పెన్షన్ దారుడికైనా సమస్యలు ఉన్నచో మా దృష్టికి తీసుకొస్తే వెంటనే స్పందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పెన్షన్ దార్ల అధ్యక్షుడుజనార్దన్ మాట్లాడుతూ మండలంలోని పెన్షన్ దారులందరూ లైఫ్ సర్టిఫికెట్ జనవరి 1 నుండి ఫిబ్రవరి నెల ఆఖరి వరకు సమర్పించాలని, ఈ సర్టిఫికెట్ కోసం మండల యూనిట్ అందరికీ సహాయకారిగా ఉంటుందని తెలిపారు. సెక్రెటరీ సిహెచ్ వి రాజు మాట్లాడుతూ పెన్షన్ దారులకు రావలసిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని, గత ప్రభుత్వం తగ్గించిన క్వాంటంపెన్షన్ పథకం వల్ల పెన్షన్ దారులు చాలా నష్టపోతున్నారని అందువల్ల పాత పద్ధతిలాగానే పునరుద్దించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం సీనియర్ పెన్షన్దారులైన కే కృష్ణారావు, హెచ్ నాంచారమ్మ, డి పుల్లయ్య లను దుశ్యాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి జీఎల్ఎన్ మూర్తి, జూలూరు చంద్రమౌళీశ్వరరావు, మడుపల్లి శివరామమూర్తి, ఎన్ బాబురావు, టి పి జెఎస్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## అథ్లెటిక్ పోటీల్లో సత్తా చాటిన ఎస్‌కేఎస్‌డీ మహిళా కళాశాల విద్యార్థినులు



తణుకు, డిసెంబర్ 17(ప్రభాత వార్త): ఆదికవి నన్నయ యూనివర్శిటీ ఆధ్వర్యంలో ఈ నెల 13, 14 తేదీల్లో రాజమండ్రిలో ఇంటర్ కాలేజీయేట్ అథ్లెటిక్ ఉమెన్ ఛాంపియన్ షిప్ పోటీల్లో తణుకు ఎస్‌కేఎస్‌డీ మహిళా కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపించారని ప్రిన్సిపాల్ యు.లక్ష్మీసుందరిబాయ్ తెలిపారు. హైజంప్ విభాగంలో బీఏ తృతీయ సంవత్సరం చదువుతున్న యూఎన్‌డీ భవాని ప్రథమస్థానం, 21కె రన్నింగ్ విభాగంలో బీకాం తృతీయ సంవత్సరం చదువుతున్న బి.నాగలక్ష్మీదుర్గ తృతీయ స్థానం, హైజంప్ విభాగంలో బీఎస్సీ ప్రథమ సంవత్సరం చదువుతున్న కె.వైశాలి తృతీయ స్థానం సాధించినట్లు చెప్పారు. మంగళవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ చిట్టూరి సత్య ఉషారాణి, పీడీ ఎం.రత్నకుమారి, అధ్యాపకులు విజేతలను అభినందించారు.

## జాతీయ స్థాయి పోటీల్లో తణుకు మాంటిస్సోరి విద్యార్థుల ప్రతిభ




తణుకు, డిసెంబర్ 17 (ప్రభాతవార్త): ఇటీవల తమిళనాడు కోయంబత్తూర్ లో జరిగిన జాతీయస్థాయి 62వ నేషనల్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో తణుకు మాంటిస్సోరి స్కూలు విద్యార్థులు పతకాలు సాధించినట్లు డైరెక్టర్ అనపర్తి ప్రకాశరావు తెలిపారు. మోయిత్రి దాస్ ఇన్ లైన్ హాకీలో అండర్-11 విభాగంలో బంగారు పతకం సాధించినట్లు చెప్పారు. నిత్యేష్ గౌడ్ రోలర్ హాకీలో మిక్సిడ్ అండర్-11 విభాగంలో కాంస్య పతకం, రోలర్ హాకీ మిక్సిడ్ అండర్%-%14 విభాగంలో జి.జస్వంత్, ఎం.నాగసాయి కేశవ్ కాంస్య పతకాలు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విజేతలతోపాటు కోచ్ భార్గవ్, ప్రోత్సహించిన తల్లిదండ్రులను ప్రకాశరావు అభినందించారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిళ జన్మదిన వేడుకలు

ఏలూరు టౌన్, డిసెంబర్ 17,ప్రభాత వార్త :మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాజకీయ వారసురాలు, పాదయాత్రలో ప్రజల అభిమానాన్ని మెప్పును పొందిన యువ జననేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిళ 51వ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధికార ప్రతినిధి సతీష్ రాయల ఆధ్వర్యంలో ఈరోజు ఏలూరులోని స్థానిక ఆర్ ఆర్ పేట ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి రహదారి రోడ్డు ప్రక్కల అనాధలు నిరాశ్రయులు మరియు కొందరు రోగుల నడుమ ఘనంగా షర్మిళమ్మ జన్మదిన వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో షర్మిళక్క పేరున కేకును కట్ చేసి అందరికీ పంచిపెట్టి వారిచే షర్మిళక్కకు ఆశీసులు ఇప్పించడం జరిగింది. ఈ సందర్భంగా సతీష్ రాయల మాట్లాడుతూ జననేత స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాజకీయ వారసురాలు వైయస్ షర్మిళ కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పార్టీకి పునర్వైభవం తేవాలనే ఆకాంక్షతో పనిచేస్తున్నారని రాజన్న ఆశలు ఆశయాలు నెరవేర్చే క్రమంలో ప్రతిపక్షాన్ని ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూ ప్రస్తుత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పనితీరును ప్రజలకు తెలిసేలా అవగాహన కలిపిస్తూ కాంగ్రెస్ పార్టీ ద్వారా సమాజంలో ప్రజాస్వామ్య కాపాడే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.

## మండల సమైక్య అధ్యక్షురాలిగా శాంతకుమారి



ఆగిరిపల్లి డిసెంబరు 16 ప్రభాతవార్త : ఆగిరిపల్లి మండల మహిళా సమైక్య 15వ సర్వసభ్య సమావేశం ఏపిఎం దయాల రాజశేఖర్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక వెలుగు కార్యాలయంలో నిర్వహించారు. ఈ ఈ సమావేశానికిమండల సమైక్య అధ్యక్షురాలు కోటా శిరీష గారు అధ్యక్షత వహించగా ఆగిరిపల్లి మండల సమైక్య పాలకవర్గాన్ని ఎంపిక చేయడం జరిగింది. అధ్యక్షురాలిగా గోళ్ళ శాంత కుమారి (ఈదర ) కార్యదర్శిగా సయ్యద్ బషీర్(అగిరిపల్లి ) కోశాధికారిగా పామర్తి శివ రేవతి (తోటపల్లి ) ఉపాధ్యక్షురాలుగా సుంకర కరుణ కుమారి (అగిరిపల్లి ) సహాయ కార్యదర్శిగా బొడ్డు ప్రవళిక (ఈదులగూడెం ) ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. నూతనంగా మండల సమైక్య పాలకవర్గంగా ఎంపిక కాబడిన సభ్యులు ను ఆగిరిపల్లి టిడిపి నాయకులు చిట్నేని శివరామకృష్ణ , ఆరేపల్లి శ్రీనివాసరావు , దొండపాటి ఏసు పాదం , ఏపీఎం దయాల రాజశేఖర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో 43 గ్రామ సంఘం ప్రెసిడెంట్లు, వివో ఏలు,స్త్రీనిధి మేనేజర్ ఎం.గోపి సీసీ లు దివ్య, హుస్సేన్ బి, లక్ష్మి, రజిత, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# 'సంబరాల ఏటిగట్టు'లో సాయి దుర్గతేజ్

మెగా సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్ తన భారీ పాన్ఇండియా ప్రాజెక్ట్ సంబరాల ఏటిగట్టులో నటిస్తున్నారు. ఈ సినిమా కోసం సాయి దుర్గతేజ్ మేకోవర్ అయిన తీరు ప్రతి ఒక్కరిని ఆశ్చర్యపరుస్తోంది. రీసెంట్గా గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ చేతుల మీదుగా రిలీజ్ చేసిన సంబరాల ఏటిగట్టు సినిమా కార్నేజ్కు హ్యూజ్ రెస్పాన్స్ వస్తోంది. ఈ వీడియోలో వారియర్ లాంటి ఫిజిక్తో సాయిదుర్గ తేజ్ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. స్ట్రిక్ట్ డైట్, ఎక్సర్ సైజ్తో ఈ సినిమా క్యారెక్టర్కు తగినట్లు మారిపోయారు సాయిదుర్గ తేజ్. ఈ ఇంటెన్స్ యాక్షన్ సినిమాకు, తన క్యారెక్టర్కువంద శాతం న్యాయం చేసేందుకు సుప్రీమ్ హీరో పెడుతున్న ఎఫర్ట్స్ను ప్రతిఒక్కరూ అభినందిస్తున్నారు. సంబరాల ఏటిగట్టు కార్నేజ్ చూస్తే ఈసినిమాతో సాయి దుర్గతేజ్ ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేయబోతున్నారో తెలుస్తోంది. సంబరాలఏటిగట్టు చిత్రాన్ని సాయిదుర్గతేజ్ 18వ చిత్రంగా నిర్మాతలు కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ప్రైమ్షో ఎంటర్టైన్మెంట్ బ్యానర్పై నిర్మిస్తున్నారు. కొత్త దర్శకుడు రోహిత్ కేపీ రూపొందిస్తున్నారు. వచ్చే ఏడాది సెప్టెంబర్ 25న సంబరాల ఏటి గట్టు సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.



# మంచు విష్ణు కన్నప్ప లుక్ రిలీజ్

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్గా కన్నప్ప చిత్రం రాబోతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే చిత్ర యూనిట్ చేపట్టిన ప్రమోషన్ కార్యక్రమాలతో ప్రేక్షకుల్లో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. టీజర్తో ఒక్కసారిగా కన్నప్ప టీం హైప్ పెంచేసింది. ఆ తర్వాత కన్నప్ప నుంచి ఒక్కో పాత్రను రివీల్ చేస్తూ ఇస్తున్న అప్డేట్లు అందరిని ఆకట్టుకుంటున్నాయి. భారీ తారాగణంతో రూపొందుతున్న ఈ చిత్రంలో ప్రభాస్, అక్షయ్ కుమార్, మోహన్లాల్ లాంటి స్టార్లు భాగమవుతున్నారు. ఇటీవలి కాలంలో చిత్ర ప్రమోషన్స్ వేగవంతం చేసిన యూనిట్.. తాజాగా సూపర్ స్టార్ మోహన్ లాల్ ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ సినిమాలో మోహన్ లాల్, కిరాట అనే పవర్ఫుల్ రోల్లో కనిపించబోతున్నట్లు తెలుపుతూ ఈ పోస్టర్ రిలీజ్ చేశారు. గంభీర మైన మోహన్ లాల్ లుక్ చూస్తుంటే చిత్ర మేజర్ హైలైట్స్లో ఈయన క్యారెక్టర్ కూడా ఒకటని స్పష్టమవుతోంది. విడుదల చేసిన కాసేపట్లోనే ఈ పోస్టర్ వైరల్గా మారింది. విష్ణు మంచు టైటిల్ రోల్లో కనిపించనున్న కన్నప్ప అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్గా రాబోతోంది. ప్రీతి ముకుందన్ కథానాయికగా నటిస్తోంది. అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై మంచు మోహన్ బాబు నిర్మిస్తున్న ఈ చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. ఏప్రిల్ 25, 2025న ఈ సినిమా గ్రాండ్గా విడుదల కానుంది. ఎంతో వ్యయ ప్రయాసతో, భారత దేశంలోని నాలుగు మూలల ఉన్న మహానటుల్ని ఈ చిత్రంలో తీసుకున్నాం. ఇది కేవలం భక్తి చిత్రమే కాదు, అన్నిరకాల అంశాలు ఈ చిత్రంలో ఉంటాయి.






# హైదరాబాద్లో 'డకాయిట్' షూటింగ్

అడివి శేష్ మెగా పాన్ ఇండియా యాక్షన్ డ్రామా డకాయిట్ అడ్రినలిన్ పంపింగ్ ఎక్స్పీరియన్స్తో రూపొందుతోంది. షనైల్ డియో దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ను అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తున్నారు. సునీల్ నారంగ్ సహ నిర్మాత. ఈ చిత్రం హిందీ, తెలుగు భాషలలో ఏకకాలంలో షూట్ చేస్తున్నారు. అడివి శేష్, షానీల్ డియో సంయుక్తంగా కథ, స్క్రీన్ ప్లే రూపొందించారు. ప్రస్తుతం హైదరాబాద్లో షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం మహారాష్ట్రలో లాంగ్ షెడ్యూల్తో కొనసాగుతుంది. తన పుట్టినరోజు సందర్భంగా, అడివి శేష్ తన లీడింగ్ లేడిని ఈ హైఆక్టేన్ ఫేస్ ఆఫ్లోకి స్వాగతిస్తున్నట్లు అనౌన్స్ చేశారు. మృణాల్ ఠాకూర్ ఈ చిత్రంలో ఫీమేల్ లీడ్గా చేరారు. ఇద్దరు ఎక్స్ లవర్స్ మధ్య యాక్షన్, ఎమోషన్, డ్రామాతో నిండిన కథలోకి ఎంటరవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. యాక్టర్ పుట్టినరోజున సినిమా అనౌన్స్ మెంట్ చేసే ట్రెండ్కి బిన్నంగా, అడివి శేష్ తన ఫీమేల్ లీడ్ మృణాల్ ఠాకూర్ని అనౌన్స్ చేసి, అతని పుట్టినరోజును మరింత ప్రత్యేకంగా చేశారు. అడివి శేష్, మృణాల్ ఠాకూర్ పాత్రల మధ్య కెమిస్ట్రీని ప్రజెంట్ చేస్తూ డకాయిట్ టీం ఇంటెన్స్ పోస్టర్ను రిలీజ్ చేసింది. తనకు ద్రోహం చేసిన తన ఎక్స్ లవర్పై ప్రతీకారం తీర్చుకునే కోపంతో ఉన్న దోషి కథగా డకోయిట్ వుండబోతుంది. ప్రేమ, ద్రోహం, ప్రతీకారం పవర్ ద్వారా నడిచే తీవ్రమైన యాక్షన్ డ్రామాకు వేదికగా ఆమెను ట్రాప్ చేయడానికి అతను ప్రమాదకరమైన ప్లాన్ని రూపొందించాడు. అడివిశేష్, మృణాల్ ఠాకూర్లతో కూడిన రెండు కొత్త పోస్టర్లు విడుదల చేశారు. వారి పాత్రల ఇంటెన్స్ డైనమిక్స్ని ప్రజెంట్ చేస్తున్నాయి. ఒక పోస్టర్లో, శేష్ ఫెరోషియస్గా కనిపించారు. మృణాల్ అతని వైపు విచారంగా చూస్తోంది. శేష్ కారులో స్టైలిష్గా కూర్చుని, సిగరెట్ వెలిగించగా, మృణాల్ కారు నడుపుతూ, చేతిలో తుపాకీతో కనిపించింది. రెండు పోస్టర్లు క్యారెక్టర్స్ కాంప్లెక్స్ సిటీని హైలైట్ చేస్తున్నాయి. మృణాల్ ఠాకూర్ను డకాయిట్ ప్రపంచానికి స్వాగతిస్తూ, అతని పుట్టినరోజు సందర్భంగా ఈ గ్రేట్ అనౌన్స్మెంట్ చేసిన అడివిశేష్ మాట్లాడుతూ డకోయిట్ టచ్చింగ్ లవ్స్టొరీతో కూడిన ఇంటెన్స్ యాక్షన్ మూవీ. మృణాల్ బిగ్ స్క్రీన్పై కొన్ని అత్యుత్తమ పాత్రలకు జీవంపోషింది. ప్రతి పాత్రకు ఒక ప్రత్యేకతను తీసుకురావడం, ప్రతి పాత్రను ఎలివేట్ చేయడంలో ఆమె అసాధారణమైన సామర్థ్యాన్ని కలిగి ఉంది. మృనాల్ను డకాయిట్ టీమ్కి స్వాగతిస్తున్నాను బిగ్స్క్రీన్స్ పై తలపడేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. డాకాయిట్ టీమ్లో చేరినందుకు సంతో షించిన మృనాల్ ఠాకూర్ మాట్లాడుతూ, డకాయిట్ టీమ్లో చేరినందుకు సంతోషిస్తున్నాను, అడివి శేష్, షానీల్ డియో స్టైలిష్ విజన్తో ఇంటెన్స్ కథలను బ్లెండ్ చేస్తూ డకాయిట్ కథని అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారు.



హీరో అల్లరి నరేష్రస్టిక్ యాక్షన్ ఎంటర్టైనర్ బచ్చల మల్లి. సోలో బ్రతుకే సో బెటర్ ఫేమ్ సుబ్బు మంగాదేవి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. అమృత అయ్యర్ హీరోయిన్గా నటిస్తున్నారు. సామజవరగమన, ఊరు పేరు భైరవకోన బ్లాక్ బస్టర్స్ తర్వాత హాస్య మూవీస్ బ్యానర్పై రాజేష్ దండా, బాలాజీ గుత్తా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇప్పటికే విడుదలై టీజర్, పాటలకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. బచ్చల మల్లి డిసెంబర్ 20న క్రిస్మస్ సందర్భంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో అల్లరి నరేష్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**బచ్చల మల్లి కథలో మిమ్మల్ని ఎట్రాక్ట్ చేసిన ఎలిమెంట్స్ ఏమిటి?**

# అందరికీ గుర్తుండిపోయే మూవీ 'బచ్చల మల్లి'

డైరెక్టర్ సుబ్బు ఈ కథ చెప్పినప్పుడు సింగల్ సిట్టింగ్లోనే ఓకే అయింది. కథ అంత అద్భుతంగా ఉంది. ఇప్పటివరకు నేనుచేసిన సినిమాల్లో చాలా వేరియేషన్స్ ఉన్న క్యారెక్టర్ఇది. ఇందులో హాస్య రసం తప్పా అన్ని వేరియేషన్స్ వున్నాయి. నాంది తర్వాత డిఫరెంట్ సినిమాలని చేద్దామనుకున్నాను. అలా మంచి కంటెంట్ సినిమాల కోసం చూస్తున్న టైంలో ఈసినిమా వచ్చింది. నిర్మాత రాజేష్కి కూడా చాలా నచ్చింది. ఆయన చాలా ఎమోషనల్గా కనెక్ట్ అయ్యారు. అలా ఈ ప్రాజెక్టు మొదలైంది.



**బచ్చలమల్లి క్యారెక్టర్ ఇంపాక్ట్ ఎలా వుంటుంది?**

గమ్యంలో గాలి శీను ఎలా గుర్తుండిపోయాడో బచ్చల మల్లీ కూడా ఓ పదేళ్ళ పాటు గుర్తుండిపోతాడు. క్యారెక్టర్ ఇంపాక్ట్ అలా ఉంటుంది. నా కంఫర్ట్ జోన్ నుంచి బయటకు వచ్చి కొత్తగా ట్రై చేశాను. ఇది ఆటో బయోగ్రఫీ కాదు. డైరెక్టర్ సుబ్బు ఊర్లో బచ్చల మల్లి అనే ఒక క్యారెక్టర్ ఉంది. ఆయన ఊర్లో గొడవలను కూడా తన గొడవలుగా ఫీల్ అయ్యే మనిషి. ఆయన జీవితంలోని మూడు ఇన్సిడెంట్ తీసుకొని కంప్లీట్ గా ఒక డిఫరెంట్ సబ్జెక్టు చెప్పడం జరిగింది. బచ్చల మల్లి చాలా ఇంపాక్ట్ ఫుల్ క్యారెక్టర్. ప్రతి మనిషిలోనూ బచ్చలమల్లి లాంటి క్యారెక్టర్ ఉంటుంది. మనకు తెలియకుండానే జీవితంలో కొన్ని నిర్ణయాలు మూర్ఖత్వంతో తీసుకుంటాం.

**ఈ సినిమాలో మీకు మోస్ట్ చాలెంజింగ్ పార్ట్ ఏంటి?** మా డైరెక్టర్ నడకలో కూడా ఒక మూర్ఖత్వం చూపించాలి అని అడిగారు. కాస్త కొత్తగా ఏడవండి అని చెప్పేవారు( నవ్వుతూ). ప్రతిదీ కొత్తగా చేయాలనే ఉద్దేశంతో చాలా జాగ్రత్తలు తీసుకున్నారు. నా గత సినిమాల బాడీ లాంగ్వేజ్ ఎక్కడ కూడా కనిపించకూడదని చాలా జాగ్రత్తగా పడ్డారు.

**లుక్ విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకున్నారు?** ఈ కథ 90లో జరుగుతుంది. బచ్చల మల్లీ చాలా రెస్టిక్ క్యారెక్టర్. తను ట్రాక్టర్ నడుపుతుంటాడు. తన బాడీ గురించి ఎక్కువ కేర్ తీసుకునే పర్సన్ కాదు. అలాంటి లుక్ ని తీసుకురావడం కోసం హెయిర్కి కాస్త రెడ్డిష్ కలర్ ట్రై చేశాం.

# 'లీలా వినోదం' ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్

ట్యాలెంటెడ్ యాక్టర్ షణ్ముఖ్ జస్వంత్ లీడ్ రోల్ లో నటించిన ఫీల్ గుడ్ ఎంటర్ టైనర్ లీలా వినోదం. పవన్ సుంకర దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాలో అనగ అజిత్, గోప రాజు రమణ, ఆమని, రూపాలక్ష్మి తదితరులు కీలక పాత్రలు పోషించారు. శ్రీ అక్కియన్ ఆర్ట్స్ బ్యానర్పై శ్రీధర్ మారిసా నిర్మించారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్ మంచి బజ్ క్రియేట్ చేశాయి. లీలా వినోదం ఈటీవీ విన్లో డిసెంబర్ 19 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ప్రెస్ మీట్ని నిర్వహించారు. ప్రీరిలీజ్ ప్రెస్ మీట్లో హీరో షణ్ముఖ్ జస్వంత్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. నేను కంటెంట్ చేసి వన్ అండ్ హాఫ్ ఇయర్ అవుతుంది. అయినప్పటికీ ఎంతగానో సపోర్ట్ చేస్తున్నారు. మీకు ఎప్పటికీ రుణపడి ఉంటాను. నాకు కరెక్ట్ టైంలో లీలా వినోదం వచ్చింది. భరత్, సాయికి థాంక్యూ సో మచ్. నన్ను నమ్మి అవకాశం ఇచ్చారు. వారిపట్ల ఎప్పుడు కృతజ్ఞతతో ఉంటాను. లీలా వినోదం మీ అందరికీ చాలా చాలా నచ్చుతుంది. అందరూ కష్టపడ్డారు. కొత్త కాన్సెప్ట్తో వస్తున్నాం. నన్ను సపోర్ట్ చేయమని అందరినీ కోరుతున్నాను. లీలా వినోదం టీమ్ అందరికీ థాంక్యూ సో మచ్. డిసెంబర్ 19 నుంచి ఈటీవీ విన్లో లీలా వినోదం స్ట్రీం అవుతుంది. తప్పకుండా చూసి మమ్మల్ని సపోర్ట్ చేయమని కోరుతున్నాను. థాంక్యూ అన్నారు. ఈటీవీ విన్ బిజినెస్ హెడ్ సాయి కృష్ణ మాట్లాడుతూ, లీలా వినోదం క్యూట్ లవ్ స్టోరీ. మేము ఇంట్రడ్యూస్ చేసిన 5వ డైరెక్టర్ పవన్, తప్పకుండా సక్సెస్ఫుల్ డైరెక్టర్ అవుతాడు. అందరికీ థాంక్యూ సో మచ్. లీలా వినోదం మీ అందరికీ నచ్చుతుంది అన్నారు. ఈవిన్ కంటెంట్ హెడ్ నితిన్ చక్రవర్తి మాట్లాడుతూ, పవన్ ఈ కథ చెప్పిన వెంటనే సింగల్ సిట్టింగ్లో ఓకే అయింది. అలా సింగల్ సిట్టింగ్లో ఓకే అయిన కథలు చాలా అరుదు. తను చాలా ఫెంటాస్టిక్ రైటర్, డైరెక్టర్. ఇండస్ట్రీలో తనకంటూ ఒక మార్క్ క్రియేట్ చేసుకుంటాడు. ఈ సినిమాలో నటించిన చాలామంది నా ఫ్రెండ్స్. షణ్ముఖ్ జస్వంత్ జెన్యూన్ పర్సన్. చాలా హార్డ్ వర్క్ చేస్తాడు. తను లేకుండా లీలా వినోదం అయ్యేది కాదు. డిసెంబర్ 19న ఈవిన్లో తప్పకుండా సినిమా చూడండి. మీ అందరికీ నచ్చుతుంది అన్నారు.



డైరెక్టర్ పవన్ సుంకర మాట్లాడుతూ, అందరికి నమస్కారం. ఈ జర్నీలో మా పేరెంట్స్ ఫ్రెండ్స్ చాలా సపోర్ట్ చేశారు, నా ఎక్స్పీరియన్స్ ఏవైతే ఉన్నాయో అవన్నీ కూడా లీలావినోదంలో చూస్తారు. శ్రీధర్ అన్నకి భరత్ అన్నకి థాంక్యూ సో మచ్. నన్ను నమ్మి ఈ ప్రాజెక్ట్ని ఇంత అద్భుతంగా చేశారు. ఉషా కిరణ్ మూవీస్లో డైరెక్టర్గా పరిచయం కావడం ఒక గొప్ప అదృష్టం. లీలా వినోదంలో ఓవర్ థింకింగ్ అనే కాన్సెప్ట్ని చూపిస్తున్నాం. కచ్చితంగా ఆడి యన్స్ సర్ ప్రైజ్ ఫీల్ అవుతారు.

# ఫిబ్రవరి 14న 'లైలా'

బోల్డ్, యూనిక్ సబ్జెక్ట్స్ ఎంచుకునే మాస్ కా దాస్ విశ్వక్సేన్ తన అప్ కమింగ్ మూవీ లైలాలో అందరినీ ఆశ్చర్యపరుస్తున్నారు. ఈ యూనిక్ క్యారెక్టర్లో అబ్బాయి, అమ్మాయిగా రెండింటినీ పోషించి వెర్సటాలిటీ చూపించబోతున్నారు. రామ్ నారాయణ్ దర్శకత్వంలో షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి నిర్మించిన లైలా రొమాంటిక్ యాక్షన్ ఎంటర్టైనర్గా రూపొందుతోంది. మేకర్స్ గతంలో లైలా ఐ లుక్ ని రిలీజ్ చేయగా విశ్వక్సేన్ క్యారెక్టర్ అందరినీ మెస్మరైజ్ చేసింది. తాజాగా మేకర్స్ సినిమా రిలీజ్ డేట్ని అనౌన్స్ చేశారు. ఫిబ్రవరి 14న ప్రేమికుల రోజున లైలా ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. రొమాంటిక్ జానర్లో వస్తున్న సినిమాకి లవ్ సీజన్ రిలీజ్కి పర్ఫెక్ట్ టైం. రిలీజ్ డేట్ పోస్టర్లో విశ్వక్సేన్ స్టైలిష్ అవతార్, స్పోర్టింగ్ ట్రెండీ ఎటైర్, సన్ గ్లాసెస్తో కనిపించారు. చొక్కాతో తన ముఖాన్ని దాచుకున్నట్లు ఇంట్రస్టింగ్గా ప్రజెంట్ చేశారు. 2025 న్యూ ఇయర్ రోజున లైలా ఫస్ట్ రోజ్ (ఫస్ట్ లుక్)ని రిలీజ్ చేస్తామని మేకర్స్ అనౌన్స్ చేశారు. విశ్వక్సేన్ ఈ చిత్రంలో అమ్మాయి పాత్రను పోషించడానికి బ్యూటీఫుల్గా మేక్ ఓవర్ అయ్యారు. ఆకాంక్ష శర్మ కథానాయికగా అరంగేట్రం చేస్తోంది. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్లో జరుగుతోంది. లైలా విజువల్గా అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్పీరియన్స్గా వుంటుంది. ట్యాలెంటెడ్ టెక్నిషియన్స్ ఈ చిత్రానికి పని చేస్తున్నారు. వాసుదేవ మూర్తి స్క్రీన్ ప్లే అందించగా, రిచర్డ్ ప్రసాద్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. లియోన్ జేమ్స్ సంగీతం సమకూర్చగా, బ్రహ్మ కడలి ఆర్ట్ డైరెక్టర్. త్వరలోనే ప్రమోషనల్ యాక్టివిటీస్ని మేకర్స్ ప్రారంభించనున్నారు. నటీనటులు: విశ్వక్సేన్, ఆకాంక్ష శర్మ, సాంకేతిక సిబ్బంది:బ్యానర్: షైన్ స్క్రీన్స్, నిర్మాత: సాహు గారపాటి దర్శకత్వం: రామ్ నారాయణ్ రైటర్: వాసుదేవ మూర్తి సంగీతం: లియోన్ జేమ్స్ సినిమాటోగ్రాఫర్: రిచర్డ్ ప్రసాద్ ఆర్ట్ డైరెక్టర్: బ్రహ్మ కడలి పీఆర్వో: వంశీ శేఖర్.



# 'హరికథ'కు భారీ స్పందన

వెర్సటైల్ యాక్టర్ రాజేంద్ర ప్రసాద్, శ్రీరామ్, దివి, పూజిత పొన్నాడ ప్రధాన పాత్రల్లో హరికథ వెబ్ సిరీస్ గత వారం విడుదలైన సంగతి తెలిసిందే. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్పై ఖిటీజీ విశ్వ ప్రసాద్ఖి నిర్మించారు. ఈ వెబ్ సిరీస్కు మ్యాగీ దర్శకత్వం వహించారు. ఈ సిరీస్ డిసెంబర్ 13న డిస్నీప్లస్ హాట్స్టార్లో విడుదలై ఇప్పటికీ ట్రెండ్ అవుతూనే ఉంది. హరికథ సిరీస్లోని స్క్రీన్ ప్లే, గ్రిప్పింగ్ కథనం, మాటలు, విజువల్స్ ఇలా క్రాఫ్ట్స్ గురించి ఆడియెన్స్ సోషల్ మీడియాలో తమ అభిప్రాయాన్ని పంచుకుం టున్నారు. ప్రేక్షకులు, విమర్శకుల నుండి అద్భుతమైన స్పందన రావడంతో పాటు, ఈ సిరీస్ ఓటిటిలో ట్రెండ్ అవుతూ ప్రేక్షకుల అందరినీ ఆకట్టుకుంటోంది. ఇంత అద్భుతమైన విజయం సాధించిన క్రమంలో నిర్మాత టీజీ విశ్వ ప్రసాద్ హరికథ టీంతో కలిసి గ్రాండ్ సక్సెస్ పార్టీని నిర్వహించారు. ఈ వెబ్ సిరీస్కు తమ నటనతో ప్రాణం పోసిన దివి, రుచిర సాదినేని, శ్రీమతి విక్రమ్, తేజ కాకమాను, భాను ప్రకాష్, నవీన్ రాజ్, ఉషా శ్రీ మరియు క్రూ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ శశి కిరణ్ నారాయణ తదితరులు మొత్తం ఈ పార్టీలో పాల్గొన్నారు. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్రాండ్ వ్యాల్యూ పెంచేలా ఈ హరికథ సిరీస్ ప్రస్తుతం ఓటీటీలో దూసుకుపోతోంది. నిర్మాత: టిజి విశ్వప్రసాద్ సహ నిర్మాత: వివేక్ కూచిబొట్ల, కృతి ప్రసాద్, దర్శకుడు: మ్యాగీ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: శశికిరణ్ నారాయణ డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ: విజయ్ ఉలగనాథ్, ఆర్ట్ డైరెక్టర్: కిరణ్ మామిడి, ఎడిటర్: జునైద్ సిద్ధిక్, సంగీత దర్శకుడు: సురేష్ బొబ్బిలి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: సుజిత్ కుమార్ కొల్లి చౌదరి, రచయిత: సురేష్ జై, సహ దర్శకుడు: రమేష్ మూర్తి బోనం కాస్ట్యూమ్ డిజైనర్: గాయత్రీదేవి జోస్యుల దర్శకత్వ శాఖ శివ కుమార్.



# 'శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్' గ్రిప్పింగ్ ట్రైలర్

వెన్నెల కిషోర్ టైటిల్ రోల్ పోషిస్తున్న క్రైమ్ థ్రిల్లర్ శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్ రైటర్ మోహన్ రచన, దర్శకత్వం వహించారు. లాస్యారెడ్డి సమర్పణలో శ్రీ గణపతి సినిమాస్ బ్యానర్పై వెన్నపూస రమణారెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. టీజర్ విడుదలైన తర్వాత సినిమాపై పాజిటివ్ బజ్ క్రియేట్ అయ్యింది. థియేట్రికల్ ట్రైలర్ను విడుదల చేశారు. మేరీ అనే యువతి హత్య సంచలనంగా మారడంతో బీచ్లో జరిగే వరుస హత్యల చుట్టూ కథ తిరుగుతుంది. కేసును ఛేదించలేక, పోలీసులు క్రియేటివ్, కాలిక్యులేటివ్ ఎప్రోచ్తో పాపులరైన ఒక ప్రైవేట్ డిటెక్టివ్ను నియమిస్తారు. డిటెక్టివ్ గ్రామంలోని ప్రేమ జంటతో సహా అనుమానితులను ఏడుగురిని గుర్తిస్తాడు. రైటర్ మోహన్ కథను ఎంగేజింగ్, సస్పెన్స్గా ప్రజెంట్ చేశారు. వెన్నెల కిషోర్ శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్ టైటిల్ క్యారెక్టర్కు జీవం పోశాడు. అతని హ్యూమర్ బిహేవియర్ ఉన్నప్పటికీ, కేసును పరిష్కరించడంలో అతని పద్ధతి, తెలివితేటలు ఆకట్టుకునేలా ఉనాయి. రవితేజ మహద్యం, అనన్య నాగళ్ల ప్రేమజంటగా నటించగా, సీయా గౌతమ్ పోలీస్ కానిస్టేబుల్గా ముఖ్యమైన పాత్రను పోషిస్తుంది. బాహుబలి ప్రభాకర్, మురళీధర్ గౌడ్ ఇతర ముఖ్య తారాగణం. మల్లికార్జున్ ఎన్ సినిమాటోగ్రఫీ థ్రిల్లర్ టెన్షన్ యు క్యాప్చర్ చేస్తూ ప్రత్యేకంగా నిలిచింది. సునీల్ కశ్యప్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అద్భుతంగా ఉంది, ప్రొడక్షన్ డిజైన్ జానర్కి పెర్ఫెక్ట్గా వున్నాయి. అవినాష్ గుర్లింక్ ఎడిటింగ్ నిర్వహిస్తుండగా, రామజోగయ్య శాస్త్రి, కాసర్ల శ్యామ్ లిరిక్స్ రాశారు. ఆర్ట్ డైరెక్షన్ బేబీ సురేష్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ రాజేష్ రామ్ బాల్. ట్రైలర్తో మరింత ఉత్కంఠను రేకెత్తించిన ఈ చిత్రం డిసెంబరు 25న థియేటర్లలో విడుదల కానుంది. క, పొలిమేర 2, కమిటీ కుర్రోళ్ల చిత్రాలతో విజయాలు అందుకున్న వంశీ నందిపాటి ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నారు. నటీనటులు: వెన్నెల కిషోర్, అనన్య నాగళ్ల, సీయాగౌతమ్, స్నేహగుప్తా, రవితేజ మహద్యం, బాహుబలి ప్రభాకర్, మురళీధర్ గౌడ్, బద్రం, అనీష్ కురివెళ్ల, నాగ్ మహేష్, మచ్చ రవి, ప్రభావతి, సంగీత, శుభోదయం సుబ్బారావు, శివమ్ మల్హోత్రా, వాజ్పేయి ఇద్రీమా నాగరాజు, ఎంవిఎన్ కశ్యప్.





# ఓటమితో పాఠాలు నేర్చుకుంటే విజయం మీదే..

త్రిపాఠి ప్రస్తుత వల్గొండ జిల్లా కలెక్టర్, సివిల్స్ మొదటి ప్రయత్నంలో 711 మార్కులతో ప్రిలిమ్స్ చాటలేకపోయారు. పీనట్ చేస్తే... రెండోసారి 1054 మార్కులతో దేశంలోనే 51వర్యాంకు కొట్టారు. మరి మొదటిసారి చేసిన తప్పులేంటి? రెండో ప్రయత్నంలోనే వాటిని ఎలా అధిగమించగలిగారు? ఇదంతా తెలుసుకోవాలంటే... ఆవిడ రాసిన 71 టు 51 ప జర్నీ ఫ్రమ్ ఫెయిల్యూర్ టు ఐఏఎస్ పుస్తకం చదవాల్సిందే. ప్రస్తుతం అమెజాన్ ట్రెండింగ్ పుస్తకాల్లో ఇది ఒకటి.

ఆ విశేషాలను తెలుసుకుందాం..

చిన్నప్పుడు నాన్నను ఓ ప్రశ్న అడిగేదాన్ని. ఎప్పుడూ ప్రజలతో మమేకమవుతూ సేవ చేయగలిగే పని ఏంటో చెప్పమని. దానికి నాన్న సమాధానం ఇచ్చిన కలెక్టర్ అని అది అలా మనసులో నాటుకుపోయింది. సివిల్స్‌కు తొలిబీజు అక్కడే పడింది. మా స్వస్థలం లబ్నిపూలోని అలీగంజ్ వాన్న పీఎన్ త్రిపాఠీ ఇండియన్ ఫారెస్టు సర్వీస్ (ఐఎఫ్ఎస్) అధికారి. అమ్మ గిరిజ త్రిపాఠీ ప్రైవేట్ టీచర్. అక్క వినీత. 2013లో ఢిల్లీలో ఇంజినీరింగ్ పూర్తిచేశా ఆ తరువాత లండన్‌లో ఏకనామిక్స్ చేసి అక్కడే రెండున్నర సంవత్సరాలు ఫైనాన్స్ కన్సల్టెంట్‌గానూ పనిచేశా, కానీ, నాలో ఏదో అసంతృప్తి అనుకున్నది చేయలేకపోతున్నానే అన్న ఆలోచన అందుకే 2015లో మనసుమాట విన్న ఉద్యోగం వదిలేసి 2015లో సివిల్స్ సన్నద్ధత మొదలుపెట్టా, స్ఫూర్తినింపిన నాన్న.. గుండెపోటు కారణంగా 2011లో మాకు దూరమయ్యారు. ఇక అమ్మ నాకోసం తన ఉద్యోగాన్ని వదిలేసి, నా ప్రిపరేషన్‌కు సాయపడడం మొదలు పెట్టింది. అలా 2016లో సివిల్స్ తొలిసారి కానీ, ప్రిలిమ్స్ సాధించలేక పోయింది. తిరిగి 2017లో రెండోసారి ప్రయత్నించా. ఈసారి మాత్రం ఆల్ ఇండియా 51వ ర్యాంకు వచ్చింది. ఉత్తరాఖండ్లోని ముస్సోరీలో ఉన్న లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్‌లో బ్యూరోక్రసీ పాఠాలు నేర్చుకున్నా. మొదట శిక్షణ ఐఎఎస్‌గా భద్రాద్రి కొత్తగూడెంలో విధులు నిర్వర్తించా. ఆ తరవాత మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్, ములుగు జిల్లా కలెక్టర్‌గా, హైదరాబాద్‌లో పర్యటకశాఖ సంచాలకురాలిగానూ పనిచేశాను.

**పోషణ్ పోటీతో...** నా భర్త భవేశ్ మిశ్రా. ప్రస్తుత రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ బాధ్యత ఉప కార్యదర్శిగా విధులు నిర్వహిస్తు న్నారు. నా కంటే రెండేళ్ల సీనియర్, బిహార్‌లోని బాగల్ పూర్‌లో పనిచేస్తున్నప్పుడు ఆయనతో పరిచయం ఏర్పడింది. సివిల్స్‌కి సిద్ధమయ్యేలా ఆయన సలహాలు నాకు ఎంతగానో ఉప యోగపడ్డాయి. నేను అదనపు కలెక్టర్‌గా ఉన్న సమయంలో... ప్రభుత్వాసుపత్రిలోనే మా బాబుకి జన్మనిచ్చా. ఇక ములుగు లాంటి ఏజెన్సీలు మహిళలు తీవ్ర పోషకా హార లోపంతో ఉండటం చూసి చాలా బాధేసింది. అందుకే, నా బిడ్డకు ఎలాంటి పోషకాహారం అందించానో అక్కడి పిల్లలకు అదే అందించాలనుకున్నా, బాలింతలు, గర్భిణులకోసం 13 రకాల చిరుధాన్యాలతో 'పోషణ పోటీ'ని తీసుకొచ్చా..



**ఆ బందాతనం చూసి...**నా చిన్నప్పుడు ఉత్తరప్రదేశ్ క్యాలో అభిషేక్ ప్రకాశ్ అనే సీనియర్ ఐఏఎస్ అధికారి ఒకరు ఉండేవారు. ఆయన ఎక్కువగా అంబాసిడర్ కారులో ప్రయాణించేవారు. ఆయన వస్త్రధారణ, హుందాతనం, వెనకాల వచ్చే కార్ల వరస... ఇవన్నీ చూసి అక్కడి గ్రామస్థులు ఆయన్ని ఆరాధించేవారు. అతని హోదా ఏంటో తెలియక అందరూ 'అంబాసిడర్ వాలీ నౌకరీ' అని పిలిచేవారు. తమ పిల్లలు కూడా అలాంటి పనే చేయాలని కలలు కనేవారు. ఆయన్ని చూసి నాకు కూడా ఐఎస్ అవ్వాలనే ఆశ మరింత బలపడింది. కష్ట పడి దాన్ని నెరవేర్చుకున్నా. ఫలితాలు వచ్చాక ' లభ్నవూ కా టాపర్' అని స్థానిక పత్రికలో నా కథ ప్రచురితమ వడం అమితా నందాన్ని ఇచ్చింది. నాలా కలలు కనేవాళ్ల ఎందరో ఉంటారు కదా? అలాంటి వాళ్లతో నా అనుభవాలు పంచుకోవాలను కున్నా. అందుకే, నా ఈ సివిల్స్ ప్రయాణాన్ని 71టుట్ల్ మై జర్నీ ఫ్రేమ్ ఫెయిల్యూర్ టు ఐఏఎస్ పేరుతో పుస్తకరూపంలోకి తీసుకొచ్చారు. అందులో జనరల్ స్టడీస్, కమ్యూనికేషన్ స్కిల్స్, మేనేజ్‌మెంట్ స్కిల్స్, మాక్ టెస్ట్, సమకాలీన డిస్నీస్ సాధన విశ్లేషణలను పొందుపరిచా, ఇప్పుడు ఈ పుస్తకానికి మంచి ఆదరణ దక్కుతోంది. ఒక్క పుస్తకమనే కాదు... సామాజిక మాధ్యమాల ద్వారా అడిగిన వారికి నా సూచనలు అందిస్తా. నా అనుభవాలు కొందరికైనా ఉపయోగపడాలన్నదే నా తాపత్రయం. నా వల్లకాదు అనుకుంటే ఏమీ సాధించలేం. అ పరిస్థితి ప్రయత్నించాలి. ఓటమి నుంచి పాఠాలు నేర్చుకునేవాళ్ల ఎప్పటికైనా విజయం సాధిస్తారు. □

## తిరుప్పావై
## 3వ పాశురము



ఓంగి యులకళన్ద ఉత్తమన్
పేర్ పాడి
నాంగళ్ నమ్బావైక్కుచ్చాత్తి
నీరాడినాల్,
తీంగిన్ది నాడెల్లామ్ తింగళ్
ముమ్మారి పెయ్దు
ఓంగు పెరుం శెన్నెలూడు
కయలుగళ,
పూంగువళై ప్పోదిల్ ప్పాఱివణ్ణు
కణ్పడుప్ప,
తేం గాదే పుక్కిరున్ద శీర్తములై
పత్తి వాంగ,
క్కుడమ్ నిఱైక్కుమ్ వళ్ళల్
పెరుమ్బశుక్కళ్
నీంగాద శెల్వమ్ నిఱైన్దేలో
రెమ్బావాయ్.

బలిచక్రవర్తి వామనుడికి మూడడుగుల దానము ఇచ్చాడు. మూడు అడుగులతో మూడులోకాలు తన పాదముతో కొలిచాడు వామనుడు. అతనిని మనము కీర్తించు దాము. నెలకు మూడువానలు పడాలి. వరిచేలు బాగా పండాలి. చేపలు పుష్కలంగా ఉంటాయి. కలువపూలు వికసిస్తాయి. తుమ్మెదలు వాటి మకరందాన్ని సేవించి మత్తుతో నిదురిస్తాయి. పొదుగు తాకగానే పుష్కలంగా కడవలకొద్ది పాలిచ్చే గోవులు ఉండాలి. దేశము తరగని సిరులతో నిండి ఉండాలి. ప్రజలు సుఖంగా. ఉండాలి. వ్రతమను వంకతో మనమంతా స్నానము చేయుదము రండని గోపికలను ఆహ్వానిస్తుంది.

ఫలం: 'ఇహలోక, పరలోక సంపద పొందుటకు'

# పిల్లలకు అతి పొగడ్త వద్దు..

ఇంటికెవరైనా వస్తే చాలు. తన పిల్లలిద్దరినీ పొగడటం మొదలుపెట్టి ఆ వచ్చినవాళ్లకు బోర్కొట్టిస్తుంది రమ్య. ఇలా అతిగా పొగడటం మంచిది కాదంటున్నారు నిపుణులు. మన పొగడ్త పిల్లల భవిష్యత్తుకు ప్రయోజనకరంగా ఉంటే చాలంటున్నారు.



పిల్లల ఆత్మగౌరవాన్ని పెంచి, వారిలో మంచి ప్రవర్తన రావడానికి ప్రోత్సహించేలా ప్రశంసించాలి. వాళ్లలో ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి ఉపయోగపడేలా పొగడ్త ఉండాలి. ఇది పరిమితంగా ఉంటేనే మంచిది. మంచి ప్రవర్తన, సమయాన్ని వృథా చేయకుండా వినియోగించుకోవడమెలాగో తెలుసుకున్నప్పుడు, స్వీయ క్రమశిక్షణ కనిపించినప్పుడు పిల్లలకు ప్రశంస అందించే తీరాలి. అలాగే సహాయగుణం, ఇతరులను చూసి జాలిపడటం వంటివి కూడా ప్రశంసాత్మకమైనవి. అంతేకాదు, తన పనిమాత్రమే కాకుండా ఇతరుల పని పూర్తికావడానికి కూడా కృషి చేయడం వంటివి పిల్లల్లో కనిపించే మంచి లక్షణాలు, ఇటువంటి సందర్భాల్లో వాళ్లను పొగడ్తతో మరింత ప్రోత్సహించాలి. ఇవన్నీ వారిలో మరిన్ని మంచి లక్షణాలు నేర్చుకోవడానికి పురిగొల్పుతాయి. పిల్లలను పొగిడేటప్పుడు అందులో నిజాయతీ ఉండాలి. ప్రశంసించేటప్పుడు అది నిజమా కాదా అని పెద్దవాళ్ల బాడీ లాంగ్వేజ్ పిల్లలు గుర్తించగలరు. ఆ సమయంలో వాళ్లకు అపనమ్మకాన్ని కలిగించకూడదు. పిల్లల్లో ఆత్మగౌరవాన్ని నింపడం మాట అటుంచి, పూర్తిగా మంచి పనులు పాచేయడానికి అయిష్టతను పెంచినవాళ్లం అవుతాం. అలాగే వ్యంగ్యంగానూ పిల్లలను ప్రశంసించకూడదు. పిల్లలు సాధించే చిన్నచిన్న విజయాలను పొగుడుతూనే, భవిష్యత్తులో మరిన్ని లక్ష్యాలను చేరాలనే అభిలాషను తెలియ జేయాలి. అలాగే పొగుడుతూనే వారు సాదించగలిగే స్థాయిలో మాత్రమే ప్రోత్సహించాలి. లేదంటే భవిష్యత్తులో, తల్లిదండ్రుల ఆశయా లను అందుకోలేనప్పుడు పిల్లలు కుంగుబాటుకు లోనయ్యే ప్రమాదం ఉంది.

**మితంగా..** చిన్నారులు చేసే చిన్నచిన్న పనులను ప్రశంసించాలి. అలాగని అతిగానూ చేయకూడదు. దేనికైనా మితంగా పొగుడుతూనే వారిలో ఉత్సాహాన్ని నింపాలి. అలాగే తమ పనులను తాము పూర్తిచేసుకోవడమెలాగో నేర్చుకుంటున్న స్థాయిలోనే నిన్ను మించినవాడు లేడంటూ పొగిడితే అక్కడితోనే ఆగిపోతాడు. అలాగే మంచి మార్కులు తెచ్చుకున్నప్పుడు పక్కవారికన్నా ఎక్కువ తెచ్చుకున్నందుకు అద్భుతం అంటూ ప్రశంసించకూడదు. మంచి ర్యాంకు తెచ్చుకున్నప్పుడు, బాగా చదివావు, అందుకే వచ్చాయి. ఈసారి మరింత పర్సంటేజ్ వచ్చేలా కష్టపడు నువ్వు చదవగలవు.. అని ప్రోత్సహిస్తే చాలు. పిల్లలు ధైర్యంగా ముందడుగు వేస్తారు. □

# ముఖానికి ఇవి వాడకూడదట !



అందమంటే ముఖ్యంగా ముఖ సౌందర్యం పైనే శ్రద్ధ పెడుతుంటారు అమ్మాయిలు. ఈ క్రమంలో ఇటు ఇంటి చిట్కాలను, అటు బయట దొరికే వివిధ రకాల సౌందర్య ఉత్పత్తులను వాడుతుంటారు. అయితే వీటిలో ముఖానికి వాడకూడని పదార్థాలు కూడా కొన్నాయంటున్నారు నిపుణులు. ఆ విషయం తెలియక చాలామంది తమ ముఖ సౌందర్యాన్ని చేజేతులా పాడుచేసుకుంటున్నారని చెబుతున్నారు. మరి, ఇంతకీ అందాన్ని సంరక్షి ంచుకునే ముఖానికి వాడకూడదని ఆ పదార్థాలేంటో తెలుసుకుందాంరండి...

ఇందు చర్మానికి తేమనందించడానికి బాడీ లోషన్ ఉపయోగించడం మనకు అలవాటే అయితే కొంతమంది దీన్నే ముఖానికి కూడా వాడుతుం టారు. ఫలితంగా జిడ్డుదనం ముఖ చర్మ చర్మాల్లోకి చేరి.. క్రమంగా మొటిమలు రావడానికి ఇందులో ఉన్నాయి. ఇక నిర్మాణంలో ఉండే కృత్రిమ పరిమళాలు మృదువుగా ఉంటే ముఖం చర్మంపై అలర్జీలు రావడానికి కారణం. కాబట్టి ముఖం కోసం. ప్రత్యేకంగా తయారుచేసిన బ్యూటీ ఉత్పత్తులు.. అది కూడా పారాబెన్.. రసాయనం లేనివి ఉత్తమం అంటున్నారు నిపుణులు. అందుకే వీటిని కొనేముందు ఓసారి లేబుల్ పరిశీలించడం మర్చిపోవద్దు.



**నిమ్మకు బదులు..!..** ముఖానికి ఉపయోగించే స్క్రబ్స్‌లు, ఫేస్‌ప్యాక్‌లు. వంటి వాటిలో నిమ్మను ఉపయోగించడం సహజమే. కొంతమందైతే నిమ్మచెక్కను నేరుగా ముఖంపై రుద్దుకుంటుం టారు. అయితే ఇందులోని కొన్ని సమ్మేళనాలు కొంతమంది ముఖ చర్మాన్ని మరింత సున్నితంగా మార్చుతాయి. ఎండలోకి వెళ్లినప్పుడు చర్మం ఇరిటేషన్‌కి గురై దురద, మంట.. సమస్యలొస్తాయి. కాబట్టి బదులుగా బంగాళా దుంప, టొమాటో.. వంటి ప్రత్యామ్నాయ మార్గాలైతే మంచివి. నిపుణులు



**టూత్ పేస్ట్ వద్దు!** మొటిమలున్న చోట టూత్‌పేస్ట్ రాయమని సలహా ఇస్తుంటారు చాలా మంది. కానీ వద్దంటున్నారు. ". నిపుణులు. ఎందు కంటే ఇది అప్లై చేసిన చోట చర్మంలో మెలనిన్ ఉత్పత్తి పెరుగుతుంది. తద్వారా కొంతమందిలో ఆ ప్రదేశంలో నల్ల మచ్చలు, రంగు మారడం.. వంటి సమస్య లొచ్చే అవకాశం ఉంటుందట. అలాగే ఇందులోని గాఢమైన పదార్థాల వల్ల కొంతమందిలో ఇన్ఫెక్షన్లు, అలర్జీలు కూడా రావచ్చు!

**వ్యాక్స్ చేస్తున్నారా?** ముఖంపై అవాంఛిత రోమాల్ని తొలగించుకోవడానికి చాలామంది అనుసరించే పద్ధతి వ్యాక్స్ చేసుకోవడం. ఇందుకు అనుగుణంగానే వ్యాక్స్ స్ట్రిప్స్ మార్కెట్లో లభిస్తున్నాయి. అయితే చర్మతత్వాన్ని బట్టి వీటిని ఎంచు కోవాల్సి ఉంటుంది. ఈ విషయాన్ని నిర్లక్ష్యం చేస్తే మాత్రం చర్మం ఎరుపెక్కడం, దద్దుర్లు రావడం, ముడతలు పడడంతో పాటు చర్మం మరింత సున్నితంగా మారుతుంది. తద్వారా ఎండలోకి వెళ్లినప్పుడు కందిపోవడం, ర్యాషెస్., వంటి సమస్య లొస్తాయి. కాబట్టి ఫేషియల్ వ్యాక్స్ ఎంచు కునే ముందు చర్మతత్వాన్ని పరిగణనలోకి తీసుకోవడం, ఇంట్లో తయారు చేసుకున్న వ్యాక్స్ అయినా.. బయటి నుంచి తెచ్చిన స్ట్రిప్ అయినా.. అప్లై చేసుకునే ముందు ఓసారి ప్యాచ్ టెస్ట్ చేసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు. □

# చికెన్ కీమా సాండ్‌విచ్



**కావలసిన పదార్థాలు:** చికెన్ కీమా: ఒక కప్పు, బ్రెడ్ ముక్కలు: ఆరు, నూనె: ఒక టేబుల్ స్పూన్, ధనియాల పొడి: ఒక టీస్పూన్, కారం: ఒక టీస్పూన్, ఉప్పు: తగినంత, గరం మసాలా: ఒక టీస్పూన్, ఉల్లిగడ్డ తరుగు: ఒక కప్పు, చీజ్ స్లైస్‌లు: మూడు, చిల్లీ సాస్: ఒక టీస్పూన్.

**తయారీ విధానం:** ముందుగా ఒక గిన్నెలో నూనె వేడి చేయాలి. అందులో ఉల్లిగడ్డ తరుగు వేయించాక, చికెన్ కీమా వేసి ఐదు నిమిషాలు మగ్గనివ్వాలి. తర్వాత కారం, ధనియాల పొడి, గరం మసాలా, ఉప్పు కలపాలి. రెండు నిమిషాల తర్వాత చిల్లీ సాస్‌తోపాటు కొన్ని నీళ్ల పోసి మంట ఎక్కువ చేయాలి. మిశ్రమంలో నీరంతా ఆవిరయ్యాక దింపేయాలి. ఆపైన టోస్ట్ చేసుకున్న బ్రెడ్ ముక్కపై చీజ్ స్లైస్ పెట్టాలి, దానిపై చికెన్ కీమా వేయాలి. మరో బ్రెడ్ ముక్కను కప్పి పెట్టి సర్వ్ చేసుకోవాలి. □



## తెలుసుకుందాం..

వ్యాయామం చేసేటప్పుడు కెలోరీలు కరుగుతాయని తెలుసు కదా. అయితే, ఈ సమయంలో మహిళల్లో ఎక్కువగా ఫ్యాట్(కొవ్వు) కరగడం ప్రారంభమవుతుందట. ఆడవారిలో పోల్చితే మగవాళ్లలో కొవ్వు కరిగే శాతం తక్కువట. కార్బొహైడ్రేట్లు మాత్రం అధికంగా ఖర్చు అవుతా యట. □

# ఈ కాలంలో ఆకు

ఈ చల్లని వాతావరణంలో అన్నీ వేడివేడిగా తినాలని పిస్తుంది. అలాగని పోషకవిలువలకు పెద్దపీట వేయకుండా ఉండకూడదు. నెలసరి, మెనోపాజ్, ప్రసవించిన తల్లులు ఈ సీజన్‌లో ప్రత్యేకంగా కొన్నిరకాల ఆకుకూరలను ఆహారంలో తప్పక చేర్చుకోవాలి. అవేంటో చూద్దాం.



**మెంతికూర ....** ఇందులో ప్రొటీన్లు, ఖనిజ లవణాలుసహా ఎంబిబిసి, ఈ విటమిన్లు మెండుగా ఉంటాయి. ప్రసవించిన తర్వాత కొందరికి పాలు ఉత్పత్తి కాక ఇబ్బంది ఎదురైనప్పుడు ఆహారంలో మెంతికూర ఉంటే చాలు. సమస్యకు పరిష్కారం ఉంటుంది. నెలసరి నొప్పికి ఉపశమనం కలిగించడంలో, అలాగే హార్మోన్ల అసమతౌల్యతను సరిదిద్దడంలో ఈ ఆకుకూర ముందుంటుంది. అంతేకాదు, ఈ చలిగాలులకు చర్మం పొడారి బిగుసుకున్నట్లుగా మారుతుంది. మెంతికూరను సూప్స్, ఆవిరిపై ఉడికించి కొబ్బరి చల్లి తీసుకున్నా మంచిదే..



**ఆవకూర:** ఆకుల్లో కెరేలు తక్కువ, పోషకాలెక్కువ, బి1, బి2, బి6, సి, ఐ, కె విటమిన్లు, ఫోలిక్ యాసిడ్, ల్షియం, మాంగనీస్, మెగ్నీషియం, పొటాషియం, ఐరన్ తదితర ఖనిజ లవణాలు వీటిలో ఉంటాయి. మెనోపాజ్ లో ఉన్నవారికి ఈ పోషకాలవల్ల ఎముకలు బలహీనపడకుండా ఎండి ఆర్థరైటిస్ సమస్యను నివారిస్తాయి. గర్భం దాల్చినవారిలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయి. రక్తహీనతను తగ్గిస్తాయి.



**పాలకూర :** కెలోరీలు తక్కువగా ఉండి అధికబరువు తగ్గుతుంది. చలి వాతావరణంలో సోకే వ్యాధులను అరికడుతుంది. మెనోపాజ్‌లో ఉన్నవారి ఎముకలు బలహీనపడకుండా కాపాడుతుంది. రక్తపోటు సమస్యను నియంత్రి స్తుంది. రక్తహీనతను తగ్గిస్తుంది. శ్వాస కోస సమస్యలను దూరం చేస్తుంది. గర్భిణులను ఈ సీజన్‌లో వచ్చే అనారోగ్యాల నుంచి దూరంగా ఉంచుతుంది. □

# పనికి '3' మంత్రం !

ఆఫీసు కానీ... ఇంటి పని కానీ... ఒక్కో సారి చేయాల్సిందేమో బోలెడు కనిపిస్తుంటుంది. దాన్ని చూడగానే పూర్తవుతుందో లేదోనని మరికొందరేమో కంగారు. ఏది చేయాలి, ఎలా చేయాలి అని ఆలోచించుకోవడం లోనే బోలెడు సమయం వృథా అవు తుంది. తీరా పని అవ్వలేదని దిగులు పడుతూ కూర్చుంటాం.



ఇలాంటప్పుడు '333' మంత్రం వేయండి... తేలిగ్గా పూర్తవుతుంది అంటున్నారు నిపుణులు. ఏవి ముందు పూర్తవ్వాలి అన్నదానిపై స్పష్టత ఉంటుంది కదా... వాటిని తొలి మూడు గంటల్లో పూర్తిచేయాలని నిర్ణయించుకోండి. దీనితో దృష్టి అంతా చేసే పనిమీదే ఉంటుంది. సమయం మించిపోతుందేమోనని వేగంగా చేస్తాం కాబట్టి, త్వరగా పూర్తి అయినట్లూ అనిపిస్తుంది. ఇక రెండో 3.... కొన్ని పూర్తిచేయక తప్పదు. కానీ ఆసక్తే రాదు. అలాంటప్పుడు 'మూడు నిమిషాల' నియమం పెట్టుకోండి. కదలకుండా ఆ సమయంలో అనుకున్న పని చేయాలి. అప్పటికీ పూర్తిచేయాలన్న ఆసక్తి రాకపోతే వేరే దానిలోకి వెళ్లాలి. కొనసాగించాలి అనిపిస్తే వెళ్లిపోవడమే! దేనిమీదైనా ఆసక్తి కలగాలంటే కనీసం 3 నిమిషాలు పడుతుందట. అప్పటికి ఆ పని. మీద మనసు లగ్నమై పూర్తిచేస్తామట. అందుకే ఈ నియమం. ఇక చివరి మూడు.... ఇది విరామానికి సంబంధించింది. పని పెద్దదైనా, చిన్నదైనా తదేకంగా చేసుకుంటూ వెళ్లొద్దు. అదే పనిగా కట్టెలు కొడుతూ వెళితే ఏమవుతుంది? గొడ్డలి మొద్దుబారుతుంది. అవునా? మెదడూ అంతే! అందుకే ప్రతి పని పూర్తయ్యే లోపు మూడు చిన్న విరామాలు తీసుకోండి. ఇవి మనసు, శరీరం రెంటినీ ఉత్తేజితం చేస్తుంది. 333... చూడటానికి తేలిగ్గా ఉన్నా ఇది చూపే ప్రభావమెంతో.. సమయాన్ని అర్థవంతంగా తీర్చిదిద్దుకోవడం, సమయపాలన, పనుల ప్రాధాన్యతను గుర్తించుకోవడం వంటివెన్నో నేర్పుతుంది సూత్రం. అంతేకాదు... ఫోకస్ నీ పెంచుతుంది. ముఖ్యంగా పనితోపాటు వ్యాపకాలకి ప్రాధాన్యత ఇస్తాం కాబట్టి, ఆసక్తులు, పనికి మధ్య సమన్వయం వస్తుంది. ఇన్ని ప్రయోజనాలు న్నాయి. కాబట్టే, ఈ విధానానికి ప్రాధాన్యత పెరుగుతోంది. మరీ మీరూ పాటిస్తారా '3' సూత్రం? □

## రంగవల్లీ



16 చుక్కలు
4 వరుసలు
ఇటు అటు వదిలి
4 వరకు



- శాంతి నర్వా
సరూర్‌నగర్



## ముగ్గులకు ఆహ్వానం

మా చిరునామా
ఎడిటర్, 'చెలి' వార్త, నం.396,
లోయర్‌ట్యాంక్ బండ్, డిబిర్ మిల్స్
పక్కన, హైదరాబాద్-80.
Gmail: cheli@vaartha.com

## గబ్బా ఫలితం కంటే ముందే..

# టీమిండియాకు బిగ్ షాక్

### డబ్ల్యూటిసి ఫైనల్స్‌కు డౌట్?

### మిగిలిన జట్ల ఫలితాలపైనే ఆశలు



**ఢిల్లీ:** గబ్బా టెస్టులో టీమిండియా పేలవ ప్రదర్శన చూస్తే, వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్ ఆడాలన్న ఆశలపై నీళ్లు చల్లినట్లేనని అవుతోంది. అయితే, ఫైనల్ ఆడేందుకు భారత జట్టుకు మరికొన్ని అవకాశాలు ఉన్నాయి. అవి నెరవేరాలంటే మాత్రం బోర్డర్ గావస్కర్ ట్రోఫీ (బీజీటీ) ఫలితం కూడా అనుకూలంగా మారాల్సిందే. అడిలైడ్ తర్వాత గబ్బా లోనూ టీమిండియాపై ఓటమి నీలిమేఘాలు కమ్ముకుంటున్నాయి. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా భారత్, ఆస్ట్రేలియా మధ్య గబ్బా వేదికగా మూడో మ్యాచ్ జరుగుతోంది. అయితే ఇందులో టీమిండియా బ్యాటర్లు పేలవ ప్రదర్శనతో వైఫల్యం చెందుతున్నారు. ఇదే సమయంలో ఆస్ట్రేలియా పరుగుల స్కోరు పరుగెత్తిస్తోంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా జట్టు 445 పరుగులకు ఆలౌటైంది. దీనికి ప్రతిగా భారత్ టాప్ ఆర్డర్ ఘోరంగా విఫలమైంది. గబ్బాలో టీమ్ ఇండియా ఓడిపోతే, వరల్డ్ ఛాపియన్‌షిఫ్ ఫైనల్-2025 ఆడాలనే ఆశలకు కూడా భారీ దెబ్బ తగులుతుంది. గబ్బాలో భారత్ ఓడిపోతే, 2023-25 ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో టీమిండియా స్థానం ఎలా ఉంటుంది, డబ్ల్యూటిసి ఫైనల్‌కు సమీకరణాలు ఎలా ఉంటాయనేది ఆసక్తికరంగా మారింది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్-2025 ఫైనల్ రేసులో దక్షిణాఫ్రికా, శ్రీలంక, భారత్, ఆస్ట్రేలియా మాత్రమే మిగిలి ఉన్నాయి. ప్రస్తుతం దక్షిణాఫ్రికా 63.33 శాతం పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది. ఆస్ట్రేలియా 60.71 శాతం మార్కులతో రెండో స్థానంలో, టీమ్ ఇండియా 57.29 శాతం మార్కులతో మూడో స్థానంలో నిలిచాయి. గబ్బా టెస్టులో టీమిండియా ఓడిపోతే మూడో స్థానంలో నిలిచినా పాయింట్లు తగ్గుతాయి. ఆ తర్వాత, సిరీస్‌లోని మిగిలిన రెండు మ్యాచ్‌లను టీమిండియా గెలిస్తే, దాని పాయింట్లు 58.8, ఆస్ట్రేలియా పాయింట్లు 57 గా ఉంటాయి. ఆ తర్వాత భారత్ 2వ స్థానంలో, ఆస్ట్రేలియా మూడో స్థానంలో నిలుస్తాయి. భారత జట్టు మరే ఇతర జట్టుపై ఆధారపడకుండా నేరుగా వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ 2025లోకి ప్రవేశించాలనుకుంటే, గబ్బా టెస్ట్‌లో విజయం సాధించాల్సి ఉంటుంది. ఆ తర్వాత సిరీస్‌లోని మిగిలిన రెండు మ్యాచ్‌లను కూడా గెలవాల్సి ఉంటుంది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో టీమిండియా 13 లేదా 14 తేడాతో ఓడిపోతే, డబ్ల్యూటిసి ఫైనల్ రేసు నుంచి నిష్క్రమిస్తుంది. ఆస్ట్రేలియా ఫైనల్‌కు చేరుకుంటుంది. బోర్డర్ గావస్కర్ ట్రోఫీ 2-2తో డ్రా అయితే, వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ చేరుకోవడానికి టీమ్ ఇండియా కోసం శ్రీలంక అద్భుతాలు చేయాల్సి ఉంటుంది. స్వదేశంలో జరిగే రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో ఆస్ట్రేలియాను శ్రీలంక వైట్‌వాష్ చేయాల్సి ఉంటుంది. ఇది కాకుండా, మరొక సమీకరణం ఏమిటంటే, గావస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియాను 3-2తో గెలిస్తే, స్వదేశంలో పాకిస్తాన్‌తో జరిగే రెండు టెస్ట్ మ్యాచ్‌లలో దక్షిణాఫ్రికా ఓడిపోవాల్సి ఉంటుంది. అప్పుడు టీమిండియాకు అవకాశం ఉంటుంది. ఆస్ట్రేలియా, శ్రీలంక జట్ల మధ్య కనీసం ఒక్క మ్యాచ్ అయినా డ్రా కావాల్సి ఉంటుంది. ఇన్ని అద్భుతాలు జరిగితేనే టీమిండియా డబ్ల్యూటిసి ఫైనల్‌కు చేరే అకాశం ఉంటుంది.

## ఇంగ్లండ్‌పై న్యూజిలాండ్ సూపర్ విజయం



**ఢిల్లీ:** ఇంగ్లండ్‌తో జరిగిన మూడో టెస్టులో 423 పరుగుల తేడాతో న్యూజిలాండ్ ఘన విజయం సాధించింది. దీంతో మూడు టెస్టుల సిరీస్ వైట్ వాష్ నుంచి కివీస్ తప్పించుకుంది. తొలి రెండు టెస్టుల్లో విజయం సాధించిన ఇంగ్లండ్ 21 తేడాతో సిరీస్‌ను సొంతం చేసుకుంది. కాగా హామిల్టన్ వేదికగా 658 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్ 234 పరుగులకే కుప్ప కూలింది. కివీస్ బౌలర్లలో స్పిన్నర్ మిచెల్ శాంట్నర్ 4 వికెట్లు పడగొట్టగా, మాట్ హెన్రీ 2 వికెట్లు, టిమ్ సౌథీ 2 వికెట్లు సాధించారు. ఇంగ్లండ్ బ్యాటర్లలో జాకబ్ బెతల్ 76 పరుగులతో అర్ధ సెంచరీ చేసి టాప్ స్కోరర్‌గా నిలవగా, జో రూట్ 54 పరుగులతో హాఫ్ సెంచరీ చేయగా, అట్కినిసన్ 43 పరుగులతో రాణించారు. అంతకముందు రెండో ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ జట్టు 453 పరుగుల భా రీస్కోర్ చేసింది. తొలి ఇన్నింగ్స్లో లభించిన అధిక్యాన్ని జోడించి 657 పరుగుల భారీ లక్ష్యాన్ని పర్యాటక జట్టు ముందు కివీస్ ఉంచింది. కివీ స్టార్ బ్యాటర్ కేన్ విలియమ్సన్ 204 బంతుల్లో 156 పరుగులు, 20 ఫోర్లు, 1 సిక్స్)తో అద్భుతమైన సెంచరీ చేసి చెలరేగాడు. విలియమ్సన్స్‌తో పాటు, రచిన్ రవీంద్ర 90 బంతుల్లో 44 పరుగులు, 4 ఫోర్లు, 1 సిక్స్, డరైల్ మిచెల్ 84 బంతుల్లో 60 పరుగులు, 7 ఫోర్లు, 2 సిక్సులు, టామ్ బ్లండెల్ 55 బంతుల్లో 44 పరుగులు, 2 ఫోర్లు, 3 సిక్సులు, సాంట్నెర్ 38 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్సుల సాయంతో 49 పరుగులు చేసి రాణించారు. ఇంగ్లండ్ బౌలర్లలో బెథెల్ 3 వికెట్లు తీయగా, బెన్ స్టోక్స్ 2 వికెట్లు, షోయబ్ బషీర్ 2 వికెట్లు పడగొట్టారు. పాట్స్, అట్కిన్సన్, రూట్లకు ఒక్కో వికెట్ దక్కింది. కాగా ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో 347 పరుగులు చేయగా, ఇంగ్లండ్ తమ మొదటి ఇన్నింగ్స్‌లో కేవలం 143 పరుగుకే కుప్పకూలింది. కాగా ఈ మ్యాచ్ అనంతరం న్యూజిలాండ్ స్టార్ ప్లేయర్ టిమ్ సాదీ టెస్టు క్రికెట్‌కు విడ్కోలు పలికినట్లు ప్రకటించాడు.

## వెస్టిండీస్‌పై బంగ్లా గెలుపు

**ఢిల్లీ:** వెస్టిండీస్‌తో జరిగిన వన్డేలో వైట్‌వాష్ అయిన బంగ్లాదేశ్, టీ20 సిరీస్‌లో శుభారంభం చేసింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా సెయింట్ లూసియాలోని కింగ్స్ టౌన్‌లో రాత్రి జరిగిన తొలి టీ20లో బంగ్లాదేశ్ 7 పరుగుల తేడాతో ఆతిథ్య వెస్టిండీస్‌పై ఉత్కంఠ విజయం సాధించింది. తొలుత బంగ్లా నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు నష్టానికి 147 పరుగుల స్కోరు చేసింది. ఓపెనర్ సౌమ్య సర్కార్ 43 పరుగులు, జాకెర్ అలీ 27 పరుగులు, మెహిదీ హసన్ 26 పరుగులతో నాటౌట్‌గా, షమీమ్ హుస్సేన్ 27 పరుగులతో ఆకట్టుకున్నారు. ఆతిథ్య బౌలర్లలో అకీల్ హుసేన్ 2 వికెట్లు, ఒబెడ్ మెకాయ్ 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం ఛేజింగ్‌కు వచ్చిన విండీస్ 19.5 ఓవర్లలో 140 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ రోవ్మన్ పావెల్ 60 పరుగులతో అర్ధ సెంచరీ చేసి ఒంటరి పోరాటం చేయగా, చివర్లో రొమారియో షెఫర్డ్ 22 పరుగుల చేసినా ఆ మెరుపులు కరేబియన్ జట్టును గెలిపించలేకపోయాయి. బంగ్లా స్పిన్నర్ మెహిదీ హసన్ నాలుగు వికెట్లతో ఆతిథ్య జట్టును దెబ్బకొట్టాడు. అతనికే ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది. ఇరు జట్ల మధ్య రెండో టీ20 బుధవారం జరుగుతుంది.





## టీమిండియాకు తప్పిన ఫాలోఆన్ గండం

### నాల్గవ రోజు ఆట ముగిసే సరికి 252/9

### 445 పరుగులతో ఆస్ట్రేలియా భారీ స్కోరు

**ఢిల్లీ:** ఆస్ట్రేలియాతో జరుగుతున్న మూడో టెస్టు మ్యాచ్ నాల్గవ రోజు ఫాలో ఆన్ గండం నుంచి టీమిండియా గట్టెక్కింది. బ్రిస్బేన్‌లోని గబ్బా మైదానంలో జరుగుతున్న టెస్టులో నాలుగవ రోజు మంగళవారం పలుమార్లు వర్షం వల్ల ఆటకు అంతరాయం కలిగినా, ఆట ముగిసే సమయానికి ఇండియా 9 వికెట్ల నష్టానికి 252 రన్స్ చేసింది. పదో వికెట్‌కు బుమ్రా, ఆకాశ్‌లు కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఆ ఇద్దరూ అజేయంగా 39 పరుగులు జోడించారు. బుమ్రా 10 పరుగులు, ఆకాశ్ దీప్ 27 పరుగులతో క్రీజ్‌లో ఉన్నారు. ఆస్ట్రేలియాపై భారత్ ఇంకా 193 రన్స్ వెనుకబడి ఉంది. అయిదో రోజు బుధవారం ఇరు జట్లు విజయం కోసం తీవ్రంగా శ్రమించే అవకాశాలు ఉన్నాయి. కాగా గబ్బా మైదానంలో జరుగు తున్న ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత్ తొలుత బౌలింగ్ చేసింది. దీంతో బ్యాటింగ్‌కు దిగిన ఆసీస్ ఆరంభంలో కాస్త తడబడినా అనూహ్య రీతిలో పుంజుకుంది. టీమిండియా పేసర్ల ధాటికి 75 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి చిక్కుల్లో పడ్డవేళ ట్రవిస్ హెడ్, స్టీవ్ స్మిత్ ఆసిస్‌ను ఆదుకున్నారు. హెడ్ 152 పరుగులతో భారీ శతకం బాదగా, స్టీవ్ స్మిత్ 101 పరుగులతో సెంచరీ చేసి చెలరేగాడు. ఫలితంగా ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 445 పరుగుల భారీస్కోరు సాధించింది. ఇక బ్యాటింగ్ మొదలుపెట్టిన టీమిండియాకు ఆరంభంలోనే షాకులు తగిలాయి. టాపార్డర్లో ఓపెనర్ యశస్వి జైస్వాల్ (4), వన్డౌన్ బ్యాటర్ శుబ్మన్ గిల్ (1) ఘోరంగా విఫలమయ్యారు. మిడిలార్డర్లో వచ్చిన విరాట్ కోహ్లి(3), రిషభ్ పంత్(9), కెప్టెన్ రోహిత్ శర్మ(10) సైతం పూర్తిగా నిరాశపరిచారు. ఈ క్రమంలో ఓపెనర్ కేఎల్ రాహుల్ (84) అద్భుత అర్ధ శతకంతో రాణించి భారత ఇన్నింగ్స్‌ను గాడిన పెట్టగా, స్పిన్ బౌలింగ్ ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా సూపర్ ఇన్నింగ్స్‌తో అలరించాడు. అతడికి తోడుగా నితీశ్ రెడ్డి (61 బంతుల్లో 16) పట్టుదలగా నిలబడ్డాడు. ఇక సిరాజ్ (11 బంతుల్లో 1) కూడా కాసేపు క్రీజులో నిలబడేందుకు ప్రయత్నించాడు. కాగా ఏడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన జడ్డూ మొత్తంగా 123 బంతులు ఎదుర్కొని 77 పరుగులు సాధించాడు. అయితే జడేజా అవుటయ్యే సమయానికి టీమిండియా ఇంకా ఫాలో ఆన్ గండం నుంచి గట్టెక్కలేదు. అలాంటి సమయంలో జడ్డూ తొమ్మిదో వికెట్‌గా వెనుదిరగడంతో టీమిండియా పని అయిపోయిందని కంగారూలు సంబరాలు చేసుకున్నారు. ఇక ఫాలో ఆన్ ఆడించడమే తరువాయి అని భావించారు. అయితే, పది, పదకొండోస్థానాల్లో బ్యాటింగ్ చేసిన బుమ్రా, ఆకాశ్ దీప్ ఊహించని రీతిలో బ్యాట్ ఝులిపించారు. ఆచితూచి ఆడుతూనే వికెట్ పడకుండా బుమ్రా జాగ్రత్త పడగా, మరో ఎండ్ నుంచి సహకారం అందించిన ఆకాశ్ ధనాధన్ ఇన్నింగ్స్‌తో అలరించాడు. వీరిద్దరి చక్కటి సమన్వయం, బ్యాటింగ్ కారణంగా 246 పరుగులు పూర్తిచేసుకున్న టీమిండియా ఎట్టకేలకు ఫాలో ఆన్ గండం నుంచి బయటపడింది.



## ప్రొ కబడ్డీ ప్లే ఆఫ్స్‌లో ఢిల్లీ

### 47-25 పాయింట్ల తేడాతో బెంగళూరు ఓటమి

**ఢిల్లీ:** అద్భుత ప్రదప్రర్శన కొనసాగిస్తున్న దబంగ్ ఢిల్లీ ప్రొ కబడ్డీ లీగ్‌లో ప్లే ఆఫ్స్ దశకు చేరింది. ఈ సీజన్‌లో టాప్-6కు అర్హత సాధించిన రెండో జట్టుగా నిలిచింది. పుణెవేదికగా బెంగాల్ వారియర్స్తో జరిగిన మ్యాచ్‌లో 47-25 పాయింట్ల తేడాతో ఢిల్లీ ఘనవిజయం సాధించింది. ఈ గెలుపుతో ప్లే ఆఫ్స్ బెర్తును అధికారికంగా ఖరారు చేసుకుంది. ఇక ప్రొ కబడ్డి లీగ్ తాజా ఎడిషన్లో ఇప్పటికే హరియాణా స్టీలర్స్ జట్టు ప్లే ఆఫ్స్‌కు అర్హత పొందింది. కాగా ఈ సీజన్లో 20 మ్యాచ్‌లు పూర్తి చేసుకున్న ఢిల్లీ జట్టు 11 మ్యాచ్‌ల్లో గెలిచింది.మరో 5 మ్యాచ్‌ల్లో ఓడిపోయి, ఇంకో 4 మ్యాచ్‌లను టై చేసుకొని 71 పాయింట్లతో రెండో స్థానానికి ఎగబాకింది. మొత్తం 12 జట్ల మధ్య జరుగుతున్న ఈ టోర్నీలో లీగ్ దశ ముగిశాక టాప్-6లో నిలిచిన జట్లు ప్లే ఆఫ్స్‌కు చేరుకుంటాయి. హరియాణా, ఢిల్లీ ఇప్పటికే ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించగా, మరో నాలుగు జట్లకు బెర్తు ఖరారు కావాల్సి ఉంది. ఇక బెంగాల్‌తో జరిగిన పోరులో ఢిల్లీ తరఫున అశు మలిక్ ఏకంగా 17 పాయింట్లతో అద్భుత ప్రదర్శన కనబరిచాడు. అతడు 18 సార్లు రెయిడింగ్ వెళ్లి తొమ్మిదిసార్లు పాయింట్లతో తిరిగి వచ్చాడు. ఆరుసార్లు పాయింట్ నెగ్గకుండానే తిరిగివచ్చాడు. మరో మూడుసార్లు విఫలమయ్యాడు. ఈ క్రమంలో 4 బోనస్ పాయింట్లతో పాటు, 12 టచ్ పాయింట్లు సాధించిన అశు ఒక ట్యాకిల్ పాయింట్ కూడా నెగ్గాడు. ఢిల్లీకే చెందిన యోగేశ్ 9 పాయింట్లు, ఆశిష్ 5 పాయింట్లు స్కోరు చేశారు. బెంగాల్ తరఫున విశ్వాస్ అత్యధికంగా 8 పాయింట్లు సాధించాడు. నితేశ్ కుమార్ 5 పాయింట్లు, కెప్టెన్ ఫజల్ అత్రాచలి 4 పాయింట్లు స్కోరు చేశారు. కాగా మరో మ్యాచ్లో పట్నా పైరేట్స్ 37-32 పాయింట్ల తేడాతో డిఫెండింగ్ చాంపియన్ పుణేరి పల్టన్ జట్టును ఓడించింది. ఈ గెలుపుతో పట్నా పైరేట్స్ 68 పాయింట్లతో మూడో స్థానానికి చేరుకొని ప్లే ఆఫ్స్‌కు చేరువైంది. ఇక ఇరవై మ్యాచ్‌లో పదకొండు గెలిచిన తెలుగు టైటాన్స్ 60 పాయింట్లతో పట్టికలో ప్రస్తుతం ఆరో స్థానంలో ఉంది.

## ఆర్‌బిఐ కొత్త గవర్నర్ ముందున్న సవాళ్లు!

**న్యూఢిల్లీ, డిసెంబరు 17:** భారతీయ రిజర్వ్ బ్యాంక్ దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి చాలా ఏళ్లుగా కీలకపాత్ర పోషిస్తోంది. ఏ దేశ సెంట్రల్ బ్యాంకు గవర్నరకైనా ఆర్థిక సవాళ్లు తప్పవు. ఇటీవల ఆర్‌బిఐ నూతన గవర్నర్ సంజయ్ మల్హోత్రా బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, అధికమవుతున్న ఆహార ద్రవ్యోల్బణం, తగ్గుతున్న పారిశ్రామిక ఉత్పత్తి వంటి చాలా సమస్యలు ఆయనకు స్వాగతం పలుకుతున్నాయి. సంజయ్ మల్హోత్రా ముందు కొన్నిసవాళ్లను నిపుణులు విశ్లేషిస్తున్నారు. వార్షిక ద్రవ్యోల్బణం ఈ ఏడాది అక్టోబరులో గరిష్ఠంగా 6.21శాతం చేరింది. సెప్టెంబరులో ఇది 5.49 శాతంగా నమోదైంది. మార్కెట్ అంచనాల ప్రకారం ద్రవ్యోల్బణం 24 ఉండాలి. కానీ దాన్ని మించిపోతుంది. ఈ ఏడాది సెప్టెంబరులో 9.2 శాతంగా ఉన్న ఆహార ద్రవ్యోల్బణం అక్టోబరులో 10.8శాతం ఎగబాకింది. కూరగాయలు, వంట నూనెలు, ఉల్లి, ఇతర ఆహార పదార్థాల ధరలు పెరగడానికి కారణం. చాలాచోట్ల వివిధ వాతావరణ మార్పుల వల్ల ఆశించిన వ్యవసాయ దిగుబడి రావడం లేదు. దాంతో ఆహార పదార్థాల సప్లై చెయిన్లో సమస్యలు ఎదురవుతున్నాయి. దానికితోడు ఉల్లి ఎగుమతులపై కేంద్రం ఇటీవల ఆంక్షలు ఎత్తివేసింది. దాంతో దళారులు కృత్రిమ కొరతను సృష్టించి ధరల పెరుగుదలకు కారణం అవుతున్నారు. వర్షాభావం కారణంగా మహారాష్ట్ర వంటి అధికంగా ఉల్లి పండించే రాష్ట్రాల్లో పంటసాగు వెనక్కు వస్తుంది. వంట నూనెలకు సంబంధించి ముడిఆయిల్ దిగుమతుల పై ప్రభుత్వం ఇటీవల సుంకాన్ని పెంచింది. దాంతో నూనె ధరలు అమాంతం పెరిగాయి. ఇటీవలకాలంలో మార్కెట్లు భారీగా పడిపోయాయి. క్రమంగా రెండు నెలల కాలంలో దాదాపు లక్ష కోట్ల రూపాయలకు పైగా ఎఫ్పీఐలు పెట్టుబడులు ఉపసంహరించారు. ఈరోజు (డిసెంబర్ 17) మధ్యాహ్నం 2 గంటల వరకు మార్కెట్ల నుంచి దాదాపు రూ.3 లక్షల కోట్ల సంపద ఆవిరైంది. ఇలా మార్కెట్లు పడిపోతున్నప్పుడు ఎఫ్పీఐలు గణనీయంగానే తమ పెట్టుబడులు ఉపసంహరి స్తున్నారు. వారికి మరింత దీమా కలిగేలా ఆర్బీఐ వ్యవహరించాల్సి ఉంటుంది.



అగ్రరాజ్య విధానాల ప్రభావం ఈ పెట్టుబడుల పై అధికంగా ఉంటుందని గుర్తుంచుకోవాలి. పెరుగుతున్న సాంకేతి కతకు తోడుగా ఆర్థికవ్యవస్థను పటిష్ట భద్రత కల్పించాలి. లేదంటే సైబరాడ్ల రూపంలో ఆర్థిక మోసాలు అధికమవుతాయి. ప్రస్తుతం కాలంలో డిజిటల్‌చెల్లింపుల సంఖ్యఎక్కువగా ఉంటుంది. వినియోగదారుల సమాచారానికి భంగం వాటిల్లకుండా, లావాదేవీలు సజావుగాసాగేలా ఆర్‌బిఐ చర్యలు తీసుకోవాలి. బ్యాంకింగ్ వ్యవస్థపై వినియోగదారులకు నమ్మకం సన్నగిల్లకుండా చూడాల్సిన బాధ్యత ఆర్‌బిఐపై ఉంది.

## ఈ యేడాది ఇన్వెస్టర్లను నిరాశపరచిన అంబానీ!

**ముంబై, డిసెంబరు 17:** ముఖేష్ అంబానీ ఈ సంవత్సరం వార్తల్లో ఎక్కువగా నిలిచిన వ్యాపారవేత్తల పేర్ల లో ఒకటి. దేశంలోనే కాకుండా ఆసియా లో అత్యంత సంపన్నుల జాబితాలో ఒకరిగా ఉన్న రిలయన్స్ అధినేత ఈ ఏడాది తన ఇన్వెస్టర్లకు మాత్రం చేదు అనుభవాన్నే మిగిల్చారని తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే, అంబానీ నేతృత్వంలో ఆయిల్ నుంచి టెలికాం వరకు అనేక వ్యాపారాలను నిర్వహిస్తున్న సంస్థ రిలయన్స్ ఇండస్ట్రీస్. స్టాక్ మార్కెట్లలో అత్యంత విలువైన కంపెనీల జాబితాలో ఉన్న రిలయన్స్ ఇండస్ట్రీస్ ఈ ఏడాది మాత్రం తన ఇన్వెస్టర్లకు నిరాశాజనకమైన రాబడులనుఅందించింది. అవును ఇటీవలి నెలల్లో కంపెనీ షేర్లు ప్రతికూల రాబడులను అందించటంతో 2024ను స్టాక్ నెగటివ్ నోట్ లో ముగించనుంది. వాస్తవానికి గడచిన 10 ఏళ్ల కాలంలో కంపెనీ తొలిసారిగా ఒక సంవత్సరంలో తన ఇన్వెస్టర్లకు నెగటివ్ రిటర్న్స్ అందించటం ఇదే తొలిసారి కావటం గమనార్హం. వాస్తవానికి దేశీయ స్టాక్ మార్కెట్లు 2024లో అత్యద్భుతమైన రాబడిని అందించాయి. నిరంతరాయంగా కొనసాగిన బుల్ జోరు చాలా మంది ఇన్వెస్టర్లకు మల్టీబ్యాగర్ రాబడులను అందించిన సంగతి తెలిసిందే. గడచిన 3 నెలల్లో నిఫ్టీ 50లో 8 శాతం వెయిటేజ్ కలిగి ఉన్న రిలయన్స్ ఇండస్ట్రీస్ స్టాక్‌విలువ దాదాపు 15 శాతం పతనాన్ని చూసింది. అలాగే గడచిన 5 ట్రేడింగ్ రోజుల్లో స్టాక్ ధర 1.39 శాతం మేర పతనాన్ని చూసింది. అలాగే గత 6 నెలల రిటర్న్ పరిశీలి స్తే 14.20 శాతం పతనాన్ని నమోదు చేసింది. ఈఏడాది తొలినాళ్లలో లాభాలను అందించిన రిలయన్స్ ఇండస్ట్రీస్ స్టాక్ ప్రస్తుతం కొన్ని నెలలుగా నిరాశాజనకమైన రాబడులను అందిస్తూవస్తోంది. సెప్టెంబరులో 2.2శాతం, అక్టోబరులో 9.8 శాతం, నవంబరులో 3 శాతం, డిసెంబరులో 3.9శాతం పడిపోయింది. 2014 తర్వాత తొలిసారిగా రిలయన్స్ ఇండస్ట్రీస్ కంపెనీ షేర్లు మెదటిసారిగా ఒక సంవత్సరం ఇన్వెస్టర్లకు నెగటివ్ రిటర్న్స్ అందించాయి. దీంతో ప్రస్తుతం కంపెనీ మార్కెట్ క్యాప్ దాదాపు రూ.17 లక్షల కోట్ల కంటే అధికంగా కొనసాగుతోంది. ఇంట్రాడేలో రిలయన్స్ స్టాక్ ధర ఎన్ఎస్ఈలో 1.7 శాతం పడిపోయి రూ.1,246.75 వద్ద ట్రేడింగ్ కొనసాగింది.



## భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబరు 17:** దేశీయ స్టాక్ మార్కెట్‌సూచీలు మంగళవారం భారీ నష్టాల్లో ముగిసాయి. ముఖ్యంగా షేర్లలో అమ్మకాలు సూచీలపై ఒత్తిడి పెంచాయి. బలహీన అంతర్జాతీయ సంకేతాలకు తోడు, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్ల నిర్ణయాలు వెలువడనుండడంతో సూచీలు తీవ్ర ఒడుదుడుకులకు లోనయ్యాయి. చివరికి సెన్సెక్స్ 1064 పాయింట్లు నష్టపోయి 80,684 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 322 పాయింట్లు క్షీణించి 24,336 పాయింట్ల వద్ద నిలిచింది. ఐటిసి మాత్రమే లాభాల్లో ముగిసింది. మిగిలిన అన్నీ షేర్లు నష్టపోయాయి. జెఎస్‌డబ్ల్యూ స్టీల్, భారతీఎయిర్‌టెల్, ఇండస్‌ఇండ్ బ్యాంకు, టిసిఎస్, ఏసియన్ పెయింట్స్, ఎల్అండ్‌టి, రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, మారుతి సుజుకి వంటి షేర్లు ముఖ్యంగా నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 73.56 డాలర్ల వద్ద, బంగారం ఔన్సు 2,655.80 డాలర్ల వద్ద కొనసాగింది.



## జంగిల్ క్యాంప్స్ ఇండియా లిస్టింగ్ షురూ

**ముంబై, డిసెంబరు 17:** జంగిల్ క్యాంప్స్ ఇండియా కంపెనీ ఐపిఒ మంగళవారం మార్కెట్లో ఎంట్రీ ఇచ్చింది. బలమైన లిస్టింగ్ తర్వాత కూడా కంపెనీ షేర్లను అమ్మేందుకు ఇన్వెస్టర్లు ఎగడడంతో 5శాతం లోయర్ సర్క్యూట్‌కు చేరాయి. ప్రధానంగా ఇన్వెస్టర్లులాభాల స్వీకరణకు మొదటి రోజు మొగ్గుచూపడంతో స్టాక్ క్రాష్‌అయ్యింది. ఇష్యూ సమయంలో జంగిల్ క్యాంప్స్ ఐపిఒ మొత్తం 494.58 సార్లు సభ్యత్వం చూసింది. రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 551.2 రెట్లు, నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్స్ కేటగిరీ 760.48 రెట్లు, క్వాలిఫైడ్ ఇన్స్టిట్యూషనల్ కొనుగోలుదారుల విభాగం 196.52రెట్లు సబ్‌స్క్రిప్షన్ను పొందింది. కంపెనీ తాజా ఐపిఒద్వారా దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.29.42 కోట్లను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం కంపెనీ ఇన్వెస్టర్లకు 40.86 తాజా ఈక్విటీ షేర్లను విక్రయించాలని నిర్ణయించింది. ఎస్ఎంఇ కేటగిరీలో వస్తున్న ఐపిఒ బిఎస్ఇలో లిస్టింగ్ కోసం సిద్ధం అవుతోంది. సాధారణ ఇన్వెస్టర్ల కోసం కంపెనీ ఐపిఒ డిసెంబరు 10 నుంచి డిసెంబరు 12వరకు అందుబాటులో ఉంది. మంగళవారం కంపెనీ షేర్లు గ్రే మార్కెట్లో చూపిన బలమైన పనితీరును లిస్టింగ్ లాభాల్లో ప్రతిబింబించడంతో ఇన్వెస్టర్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కంపెనీ తన ఐపిఒ ప్రైస్ బ్యాండ్ ధరను రూ.68-72గా నిర్ణయించడంతో పాటు లాట్ పరిమాణాన్ని 1600 షేర్లుగా ఫిక్స్ చేసింది. దీంతో ఇన్వెస్టర్లు ఐపిఒలో పాల్గొనడం కోసం కనీసం రూ.1,15,200 పెట్టుబడిగా పెట్టాల్సి వస్తోంది.




# వాణిజ్యం

## స్మార్ట్ ఫోన్స్ ఎగుమతుల్లో ఇండియా టాప్

**న్యూఢిల్లీ, డిసెంబరు 17:** భారతదేశం నుంచి నవంబర్‌లో రికార్డుస్థాయిలో స్మార్ట్‌ఫోన్ ఎగుమతి అయ్యాయి. ముఖ్యంగా రూ.20 వేల కోట్ల విలువైన ఆపిల్ కంపెనీకు సంబంధించిన ఫోన్లు ఎగుమతి అయ్యాయంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఇటీవల విడుదలైన డేటా ప్రకారం స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు రూ.20,300 కోట్లను దాటాయి. గతేడాది ఇదేకాలంతో పోలిస్తే ఇది 90శాతం ఎక్కువ. గత నెలలో ఆపిల్ ఎగుమతుల్లో ముందుండగా శాంసంగ్ తర్వాతి స్థానంలో నిలిచింది. గతేడాది నవంబర్‌లో భారతదేశం నుంచి స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు రూ.10,600 కోట్లకు పైగా ఉన్నాయి. దేశంలోని స్మార్ట్‌ఫోన్‌మార్కెట్ సింగిల్ డిజిట్ వార్షిక వృద్ధి ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రొడెక్ట్ లింక్డ్ ఇన్సెంటివ్ (పీఎల్ఐ) పథకం చాలా బాగా సక్సెస్ అయ్యిందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఆపిల్ఐ ఫోన్ ఉత్పత్తులు ఈ ఆర్థిక సంవత్సరం అంటే ఈ ఏడు నెలలకాలంలో 10 బిలియన్ల డాలర్లకు చేరుకుంది. భారతదేశంలో గత ఆర్థిక సంవత్సరం 14బిలియన్ల డాలర్ల విలువైనఐఫోన్‌లను తయారుచేసింది. ఇందులో 10 బిలియన్ల డాలర్ల విలువైన ఐఫోన్‌లను ఎగుమతి చేసింది. ప్రీమియం 5జీ, ఏఐ స్మార్ట్‌ఫోన్‌లకు ఇటీవల డిమాండ్ పెరిగిన కారణంగా ఈ సంవత్సరం భారతదేశ స్మార్ట్‌ఫోన్ మార్కెట్ 7 నుంచి 8శాతం వృద్ధి చెందుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. భారతదేశంలో మొబైల్ హ్యాండ్‌సెట్ మార్కెట్ స్థిరమైన వృద్ధిని కొనసాగి స్తుందని నిపుణులు స్పష్టంచేస్తున్నారు. 2030 ఆర్థికసంవత్సరం నాటికి 500 బిలియన్ డాలర్ల ఎలక్ట్రానిక్స్ తయారీ లక్ష్యాన్ని సాధిస్తుందని పేర్కొంటున్నారు. కేంద్ర ప్రభుత్వ చర్యల కారణంగా 2030 నాటికి టాప్ ఎగుమతిదారుల్లో భారతదేశం ఒకటిగా ఉంటుందని చెబుతున్నారు. ఇండియా సెల్యులార్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ డేటా ప్రకారం మొబైల్ ఫోన్ ఉత్పత్తి 2014-15లో 18,900 కోట్ల రూపాయల నుంచి 2024 ఆర్థిక సంవత్సరంలో రూ.4.10 లక్షల కోట్లకు పెరిగింది.



## గూగుల్‌కు పోటీగా చాట్‌జిపిటి సెర్చ్ ఇంజిన్

**ముంబై, డిసెంబరు 17:** సెర్చ్ ఇంజిన్ విషయంలో గూగుల్ గుత్తాధిపత్యానికి చెక్ పెట్టేందుకు చాట్‌జిపిటి మాతృ సంస్థ ఓపెన్ ఏఐ సెర్చ్ ఇంజిన్ను తీసుకొచ్చింది. ఇప్పటికే పెయిడ్ వినియోగదారులకు మాత్రమే అందుబాటులో ఉండే ఈ సదుపాయాన్ని అందరికీ ఉచితంగా అందజేస్తున్నట్లు తాజాగా నిర్వహించిన ఈవెంట్‌లో స్పష్టం చేసింది. అంటే ఇకపై సబ్‌స్క్రిప్షన్ లేకుండా ఎవరైనా చాట్‌జిపిటి సెర్చ్ ఇంజిన్‌ను వినియోగించుకోవచ్చు.మరిన్ని సౌకర్యాలు, సరికొత్త హంగుల్ని దీనికి జోడించినట్లు చూపించారు. చాట్‌జిపిటి ఆప్టిమైజ్ వెర్షన్‌ను ఆవిష్కరించింది. స్మార్ట్‌ఫోన్, టాబ్లెట్‌లతో ఈ సెర్చ్ ఇంజిన్‌లను వినియోగించేవారికి మెరుగైన అనుభవాన్ని అందిస్తుంది. ఇక ఇందులో తాజాగా అడ్వాన్స్‌డ్ వాయిస్ సెర్చ్ మోడ్ ఫీచర్‌ను తీసుకొచ్చింది. వాయిస్ కమాండ్ల ద్వారా ప్రశ్నలు అడిగో సమాధానాలు పొందొచ్చు. చాట్‌జిపిటి లాగిన్ అయిన యూజర్లందరూ సెర్చ్ ఇంజిన్ యాప్, వెబ్‌సైట్‌ను ఉచితంగా వినియోగించుకోవచ్చు. తాజాగా ఓపెన్‌ఏఐ నిర్వహించిన ఈవెంట్‌లో సెర్చ్ వాయిస్ మోడ్‌కు రియల్ టైమ్ వీడియో, స్క్రీన్ షేరింగ్ సదుపాయం సామర్థ్యాలు జోడించినట్లు. క్లిష్టమైన గణిత సమస్యలను పరిష్కరించడం, దాని నుంచి ఫీడ్ బ్యాక్ కూడా పొందొచ్చు. చాట్‌జిపిటి చాట్ విండో దిగువన ఎడమవైపున ఉంటే వీడియో ఐకాన్ సాయంతో వీడియోను ప్రారంభించవచ్చు. ఇక త్రీడాట్స్ మెనూ సాయంతో స్క్రీన్ షేరింగ్ ఉపయోగించొచ్చు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.